ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శనివారం 08, ఆగస్టు 2026 16 పేజీలు




9వ పేజీలో...

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

-ఆగస్టు 15 నుంచే కొత్త ఆసరా పింఛన్లు
-కులం,మతం,రాజకీయాలకు అతీతంగా సంక్షేమం
-రూ.7 కోట్లకు పైగా అభివృద్ధి పనులకు మంత్రి పొంగులేటి శంకుస్థాపన

# ఆగస్టు 15నే.. డబుల్ ధమాకా

## స్మార్ట్ కార్డులు, కొత్త పింఛన్లకు శ్రీకారం!




- కేవైసీ పూర్తైతేనే స్మార్ట్ రేషన్ కార్డు..
- ఇంటి ఇల్లాలికే తొలి ప్రాధాన్యం!
- ఏళ్ల నిరీక్షణకు తెర.. కొత్త పింఛన్లపై సర్కారు గ్రీన్ సిగ్నల్!
- ఉమ్మడి ఖమ్మంలో అధికారుల హడావిడి..
- అర్హుల జాబితాల ఖరారులో వేగం!
- సంక్షేమానికి కొత్త గుర్తింపు.. ఆహార భద్రతకు స్మార్ట్ కార్డు కవచం!
- వితంతువులు, ఒంటరి మహిళలు, గీత నేత కార్మికులకు చేయూత!
- ఆధార్ ఫొటోతోనే రేషన్‌తో పాటు పింఛన్..
- ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 8 లక్షల పైనే స్మార్ట్ కార్డులు సిద్ధం
- ఉమ్మడి ఖమ్మంలో అర్హుల గుర్తింపులో అధికారుల ముమ్మర కసరత్తు

2వ పేజీలో...

ఖమ్మం ప్రతినిధి, ప్రభాతవార్త

**రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాల అమలులో మరో కీలక అడుగు వేస్తోంది. ప్రజా పంపిణీ వ్యవస్థను ఆధునికీకరించడంతో పాటు సంక్షేమ పథకాల అమలును మరింత పారదర్శకంగా మార్చేందుకు ఆగస్టు 15 నుంచి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి శ్రీకారం చుట్టనుంది. ఇదే రోజున చేయూత పథకం కింద కొత్త పింఛన్ల పంపిణీని కూడా ప్రారంభించనున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. దీంతో ఏళ్లుగా కొత్త రేషన్ కార్డులు, కొత్త పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న వేలాది కుటుంబాల్లో ఆశలు చిగురించాయి.**

సన్నబియ్యం పంపిణీ పథకం అమలులోకి వచ్చిన తర్వాత కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు భారీగా పెరిగాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుతం అమలులో ఉన్న ఫుడ్ సెక్యూరిటీ కార్డుల స్థానంలో స్మార్ట్ రేషన్ కార్డులు అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆగస్టు 15న సంగారెడ్డిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనుండగా, రాష్ట్రవ్యాప్తంగా 119 నియోజకవర్గాల్లో ఒకేసారి పంపిణీ చేపట్టనున్నారు.

**కేవైసీ తప్పనిసరి.. ఇంటి ఇల్లాలి పేరుతోనే కార్డు**



స్మార్ట్ రేషన్ కార్డుల జారీ పూర్తిగా కేవైసీ ప్రక్రియ ఆధారంగా జరుగుతోంది. ఆధార్‌లో నమోదైన ఫొటోనే స్మార్ట్ కార్డుపై ముద్రించనుండగా, ఇంటి ఇల్లాలి పేరుతోనే కార్డు జారీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. కేవైసీ పూర్తి చేసిన కుటుంబాలకే తొలి విడతలో కార్డులు అందనున్నాయి.

**జిల్లా యంత్రాంగానికి స్పష్టమైన ఆదేశాలు**

లబ్ధిదారుల జాబితాల ఖరారు,



# సింగరేణి తొలి అడుగు

**కర్ణాటక దేవదుర్గ బ్లాక్‌లో బంగారం-రాగి అన్వేషణ**

**కర్ణాటక మైన్స్ అండ్ జియాలజీ శాఖతో ఒప్పందం**

కొత్తగూడెం, ఆగస్టు 7 ప్రభాతవార్త

సింగరేణి సంస్థ కర్ణాటక రాష్ట్రంలోని రాయచూర్, యాదగిరి జిల్లాల్లో విస్తరించి ఉన్న దేవదుర్గ బ్లాక్ లో బంగారం, రాగి ఖనిజాల అన్వేషణలో మరో కీలక ముందడుగు వేసింది. గతంలో ఈ అన్వేషణకు కేంద్ర ప్రభుత్వ వేలంలో లైసెన్స్ పొందిన నేపథ్యంలో, ఇప్పుడు అన్వేషణ పనులు ప్రారంభించేందుకు కర్ణాటక రాష్ట్ర మైన్స్ అండ్ జియాలజీ శాఖతో సింగరేణి సంస్థ ఒప్పందం


2వ పేజీలో...



## జిల్లా జనగణన హ్యాండ్ బుక్ అత్యంత ప్రామాణికంగా రూపొందించాలి

**జనగణన సంచాలకులు భారతి హోళీ కేరి**

కొత్తగూడెం, ఆగస్టు 7 ప్రభాతవార్త

జిల్లా జనగణన హ్యాండ్‌బుక్ (డీసీహెచ్‌బీ)ను అత్యంత ప్రామాణికంగా, ఖచ్చితత్వంతో రూపొందించాలని జనగణన సంచాలకులు భారతి హోళీ కేరి జిల్లా కలెక్టర్లను 9లో...


16వ పేజీలో...

# 'చేతిలో గొడుగు.. జనంతో అడుగు..!

**'రూ.100 కోట్ల నిధులతో.. మోడల్ మున్సిపాలిటీగా ఏదులాపురం రూపకల్పన**

**ప్రజా అవసరాలే ప్రాధాన్యం.. అధికారులకు ఆదేశాలు**

ప్రభాతవార్త, ఖమ్మం రూరల్

ఆకాశం వర్షిస్తోంది.. వాన తుంపరలు కాలనీ బాటలను తడుపుతున్నాయి.. అయినా ఆ ప్రజా సంకల్పం ఆగలేదు! వర్షం పడుతున్నా ఏమాత్రం వెనకడుగు వేయకుండా, ఒక చేతిలో గొడుగు పట్టుకుని ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యే యంగా ముందుకు సాగారు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి. శుక్రవారం ఉదయం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 22, 23వ వార్డులైన సాయిగణేష్ నగర్, ఇందిరమ్మ కాలనీల్లో జిల్లా కలెక్టర్ టి.ఎస్. దివాకర్‌తో కలిసి మంత్రి సాగించిన క్షేత్రస్థాయి పర్యటన పాలనకు ఒక కొత్త నిర్వచనాన్ని ఇచ్చింది.

**రూ.100 కోట్ల నిధులతో.. మోడల్ మున్సిపాలిటీగా ఏదులాపురం రూపకల్పన:**

ఏదులాపురం మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధికి

## ఆగస్టు 15నే డబుల్ ధమాకా..

### మొదటి పేజీ తరువాయి..

కార్డుల ముద్రణ, రవాణా, పంపిణీ కేంద్రాల ఏర్పాటు, ప్రజలకు అవసరమైన సౌకర్యాలు, ప్రచారం, ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీ తదితర ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రతి నియోజకవర్గంలో ఆర్డీవో సమన్వయంతో జిల్లా యంత్రాంగం కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఏర్పాట్లు చేస్తోంది.

**ఉమ్మడి ఖమ్మంలో భారీ లబ్ధిదారుల సంఖ్య**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో లక్షలాది కుటుంబాలకు స్మార్ట్ కార్డులు అందనున్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో443 చౌక ధరల దుకాణాలుమొత్తం 3,27,694 రేషన్ కార్డులుఏఎఫ్ఎస్‌సీ కార్డులు - 21,090ఎఫ్ఎస్‌సీ కార్డులు - 3,06,601 ఖమ్మం జిల్లాలో748 చౌక ధరల దుకాణాలుమొత్తం 4,73,271 రేషన్ కార్డులుఏఎఫ్ఎస్‌సీ కార్డులు - 27,155ఎఫ్ఎస్‌సీ కార్డులు - 4,46,113ఈ రెండు జిల్లాల్లో కలిపి సుమారు 8 లక్షలకుపైగా కుటుంబాలు స్మార్ట్ రేషన్ కార్డుల పరిధిలోకి రానుండటంతో అధికారులు ప్రత్యేక కార్యాచరణ రూపొందించారు.

**పింఛన్ల కోసం ఏళ్ల నిరీక్షణకు ముగింపు**

రేషన్ కార్డులతో పాటు కొత్త పింఛన్ల పంపిణీ కూడా అదే రోజు ప్రారంభం కానుంది. వాస్తవానికి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జూన్ 2న కొత్త పింఛన్లు మంజూరు చేస్తామని ప్రభుత్వం ప్రకటించినా, పలు కారణాలతో వాయిదా పడింది. దీంతో నెలలుగా మండల పరిషత్ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న దరఖాస్తు దారులు తీవ్ర నిరాశకు గురయ్యారు. ప్రజాప్రతినిధులు, దరఖాస్తుదారుల నుంచి పెరిగిన ఒత్తిడితో ప్రభుత్వం ఆగస్టు 15న కొత్త పింఛన్ల పంపిణీ ప్రారంభించాలని నిర్ణయించింది.

**అర్హుల గుర్తింపులో అధికారులు బిజీ**

ముఖ్యమంత్రి ఆదేశాలతో జిల్లా యంత్రాంగం అర్హుల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేసింది. వితంతువులు, ఒంటరి మహిళలు, నేత కార్మికులు, గీత కార్మికులు, తలసీమియా, సికిల్ సెల్ అనీమియా బాధితులకు కొత్త పింఛన్లు మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అలాగే దివ్యాంగుడు మరణిస్తే అతని భార్యకు ఆలస్యం లేకుండా పింఛన్ మంజూరు చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం.

**గ్రామాల్లో ఆశల సందడి**

గ్రామీణ ప్రాంతాల్లో దివ్యాంగులు, వితంతువులు, కల్లుగీత కార్మికులు, నిరుపేద కుటుంబాలు కొత్త పింఛన్ల కోసం ఎంతోకాలంగా ఎదురుచూస్తున్నారు. పింఛన్లు అందితే మందులు కొనుగోలు చేసుకోవడంతో పాటు కుటుంబ పోషణకు ఎంతో ఆసరాగా ఉంటుందని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

**పంద్రాగస్టున సంక్షేమ పండుగ**

ఒకేరోజు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీతో పాటు కొత్త పింఛన్ల ప్రారంభం జరగనుండటంతో రాష్ట్రవ్యాప్తంగా, ముఖ్యంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సంక్షేమ పథకాల లబ్ధిదారుల్లో ఉత్సాహం నెలకొంది. అర్హుల గుర్తింపు, కార్డుల సిద్ధీకరణ, పంపిణీ ఏర్పాట్లను అధికారులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తుండటంతో పంద్రాగస్టు నిజమైన సంక్షేమ పండుగగా మారనుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## సింగరేణి తొలి అడుగు..

### మొదటి పేజీ తరువాయి..

కుదుర్చుకుంది. బెంగళూరులోని కర్ణాటక మైన్స్ అండ్ జియాలజీ శాఖ కార్యాలయంలో గురువారం సాయంత్రం జరిగిన కార్యక్రమంలో కర్ణాటక డీఎంజీ డైరెక్టర్ రంగప్ప, సింగరేణి డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ !! ప్లానింగ్) కె.వెంకటేశ్వర్లు ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ప్రకారం, సింగరేణి సంస్థకు లైసెన్స్ లభించిన దేవదుర్గ ప్రాంతంలోని 199.13 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో అన్వేషణను ఐదేళ్లలో పూర్తి చేయడానికి అంగీకారం కుదిరింది. ఈ సందర్భంగా డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ కె.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. దేవదుర్గ ప్రాంతంలోని బంగారం, రాగి ఖనిజాల అన్వేషణకు సింగరేణి గతంలోనే లైసెన్స్ సాధించిందని, ఇప్పుడు వాస్తవ అన్వేషణ కార్యక్రమం ప్రారంభించేందుకు అవసరమైన ఒప్పందం కుదిరిందన్నారు. ఇప్పటికే అధికారులను నియమించామని, త్వరలో మిగిలిన అధికారులు, సిబ్బందిని కూడా నియమించి రెండేళ్లలోపు జి4 అన్వేషణను విజయవంతంగా పూర్తి చేస్తామని తెలిపారు. ఇతర రాష్ట్రంలో ఈ స్థాయిలో ఖనిజ అన్వేషణ చేపట్టడం సింగరేణి చరిత్రలో ఇదే తొలిసారి అని పేర్కొన్న ఆయన, 13 దశాబ్దాల అన్వేషణ అనుభవం కలిగిన సంస్థగా ఈ కొత్త ప్రాజెక్టును కూడా విజయవంతంగా పూర్తి చేస్తామనే పూర్తి విశ్వాసం తమకు ఉందని తెలిపారు. ఈ సందర్భంగా సహకారం అందించిన కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి, మైన్స్ అండ్ జియాలజీ శాఖకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్స్‌ప్లోరేషన్ జీఎం పంకజ్ కుల శ్రేష్ఠ, డీజీఎం (జియాలజీ) వి.రాజేశ్వర్, డీవైఎఫ్ఎం లక్ష్మీప్రియ, సీనియర్ లా ఆఫీసర్ ప్రభుదిత తదితరులు పాల్గొన్నారు.

# నా భర్తను చంపేయ్.. ఇంట్లో మాత్రం వద్దు

### ప్రియుడికి వాట్సాప్‌లో మెసేజ్ పెట్టిన భార్య

### రూరల్‌లో కలకలం రేపిన ఘటన

**ప్రభాతవార్త, ఖమ్మం రూరల్**

నా భర్తను చంపేయ్ ఇంట్లో మాత్రం వద్దు, ఎవరితోనైనా యాక్సిడెంట్ చేయించి చంపాలి.. ఇలా ఓ ఇల్లాలు తన ప్రియుడికి వాట్సాప్ లో మెసేజ్ పెట్టిన సంఘటనకు సంబంధించిన ఘటన ఆలస్యంగా వెలుగులో వచ్చింది. పూర్తి వివరాల ప్రకారం.. మహబూబాబాద్ జిల్లా దోర్నకల్ మండలం చిలుకోడు గ్రామానికి చెందిన వ్యక్తికి సూర్యాపేట జిల్లా మోతె మండలం రాఘవపురం గ్రామానికి చెందిన మహిళతో 2016 సంవత్సరంలో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు కూతుళ్లు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో నివాసం ఉంటూ సదరు వ్యక్తి ఖమ్మం నగరంలోని ఓ ప్రైవేటు వైద్యశాలలో ఉద్యోగం చేస్తున్నాడు. ఈ క్రమంలో అతడి భార్య కొరియర్ బాయ్‌తో పరిచయం పెంచుకుంది. భర్త గత నెల 27వ తేదీన మధ్యాహ్నం భోజనం చేసేందుకు ఇంటికి వచ్చిన సమయంలో భార్య వేరే వ్యక్తితో సన్నిహితంగా ఉండడాన్ని చూసి కోపోద్రిక్తుడయ్యాడు. భార్య వ్యవహార శైలిపై మరుసరి రోజే తన స్వగ్రామంలో పెద్దల సమక్షంలో పంచాయతీ పెట్టాడు. ఇందుకుగాను పక్క గ్రామంలో ఉన్న తన అన్నను తీసుకురావడానికి అదే రోజు వెళ్తున్న సమయంలో సదరు మహిళ ప్రియుడు వెంబడించిన దృశ్యాన్ని పసిగట్టిన భర్త చాకచక్యంగా తప్పించుకుని గ్రామానికి చేరుకున్నాడు. భార్యపై మరింత అనుమానం రావడంతో ఆమె సెల్ ఫోన్ను చెక్ చేయగా ఫోన్‌లో నివ్వెరపోయే సమాచారం బయట పడింది. తన ప్రియుడికి చేసిన చాటింగ్‌లో ఎలాగైనా సరే అతడిని చంపేయాలి.. కానీ ఇంట్లో కాకుండా బయటి వారితో యాక్సిడెంట్ చేసి చంపాలి.. లేదా నేను చనిపోతా అంటూ వాట్సాప్‌లో పెట్టిన మెసేజ్‌ని చూసిన భర్త స్క్రీన్ షాట్ వెంటనే తీసుకోవడం జరిగింది. అనంతరం అతడు ఈ నెల 1వ తేదీన దోర్నకల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. జీరో ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసిన దోర్నకల్ పోలీసులు కేసును ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేశారు. పోలీసులు కేసు నమోదు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారనే ఉద్దేశంతో గురువారం మరోమారు రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఫిర్యాదును స్వీకరించిన రూరల్ పోలీసులు కేసు నమోదు చేయడం జరిగిందని, విచారణ చేపడుతున్నట్లు తెలిపారు.

## పీఆర్సీని వెంటనే ప్రకటించాలి

### పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏలను విడుదల చేయాలి

**పాల్వంచ, ఆగస్టు 07,ప్రభాత వార్త:**

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ,ఉపాధ్యాయులకు మూడు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న పీఆర్సీని వెంటనే ప్రకటించాలని, పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ కిన్నెరసాని మోడల్ స్పోర్ట్స్ స్కూల్‌లో ఉపాధ్యాయులు, సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ సీపీఎస్‌ను వెంటనే రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, పెండింగ్ బిల్లులన్నింటినీ ఏకమొత్తంగా విడుదల చేయాలని కోరారు. హెల్త్ కార్డులపై సమగ్ర ఉత్తర్వులు జారీ చేసి అన్ని రిఫరల్ ఆసుపత్రుల్లో అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని, 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెలలోనే ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని, గిరిజన సంక్షేమ శాఖలోని పండిట్, పీఈటీ పోస్టులను అప్‌గ్రేడ్ చేసి వెంటనే పదోన్నతులు కల్పించాలని కోరారు. జీవో 317 బాధిత ఉపాధ్యాయులకు జీవో 190 ప్రకారం తక్షణమే డిప్యూటేషన్లు ఇవ్వాలని, రేషనలైజేషన్ జీవో 25ను సవరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ప్రాథమిక పాఠశాలలో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండేలా, 50 మంది విద్యార్థులు ఉంటే ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండేలా నిబంధనలను సవరించాలని ప్రభుత్వాన్ని కోరారు. డిమాండ్ల సాధన కోసం ఈ నెల 12, 13 తేదీల్లో మండల తహసీల్దార్ కార్యాలయాల ఎదుట నిరసనలు, 19న జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా, 29న హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో కిన్నెరసాని మోడల్ స్పోర్ట్స్ స్కూల్ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ అస్తిత్వాన్ని కాపాడుదాం

### ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షులు కె.అభి

**చర్ల, ఆగస్టు 7,( ప్రభాతవార్త )**

ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని ఏఎస్పీ మండల అధ్యక్షుడు అభి అన్నారు. ఆదివాసీ గిరిజన యువతి, యువకులకు, చిన్నారులు గ్రామపెద్దలకు పంచాయతీ సర్పంచ్ ప్రజాప్రతినిధులకు ఉపాధ్యాయులు ఆదివాసీ సంఘాలు ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పల్లెలలో గ్రామాలలో ఆకుపచ్చని జెండా ఎగరవేయాలన్నారు. జల్ జంగిల్ జమీన్ నినాదంతో మన హక్కులు సాధనకై 1/70, పీసా, 03 జీవో, 5వ షెడ్యూల్ భూభాగం, మన కట్టు, బొట్టు వాటిపై అవగాహన మన సంస్కృతి సంప్రదాయం, కొమ్ము నృత్యం, దింసా, ఇలావెల్పు, గట్టు గోత్రాలు, వంటి మెదలగు ఆచారంతో మన అస్తిత్వంనీ ప్రపంచ అంత చాటి చెప్పాలని అన్నారు.

## పాల్వంచలో శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం

**పాల్వంచ, ఆగస్టు 7,ప్రభాత వార్త:** పాల్వంచ పట్టణంలోని పలు ప్రాంతాల్లో శనివారం (ఆగస్టు 8) విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. 11 కేవీ విద్యుత్ లైన్లలో మరమ్మతు పనుల నేపథ్యంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ అంతరాయం కొత్తగూడెం రోడ్డు, గాంధీనగర్, శ్రీనగర్, ఒడ్డుగూడెం, గొల్లగూడెం, శ్రీనివాస కాలనీ, పేటచెరువు, కుంటి నాగులగూడెం తదితర ప్రాంతాల్లో ఉండనుంది. అదేవిధంగా ఇందిరానగర్ కాలనీ సబ్‌స్టేషన్ పరిధిలోని లక్ష్మీ దేవిపల్లి, ఇందిరానగర్ కాలనీ, రాహుల్ గాంధీనగర్, హమాలీ కాలనీ, కాంట్రాక్టర్ కాలనీ, బాపూజీనగర్, వనమా కాలనీ, జయమ్మ కాలనీ, వికలాంగుల కాలనీ, తెలంగాణ నగర్ ప్రాంతాల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోనుంది. విద్యుత్ అంతరాయాన్ని ఆయా ప్రాంతాల వినియోగదారులు గమనించి, మరమ్మతు పనులకు విద్యుత్ శాఖకు సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

# గంజాయితో ఐదుగురు పట్టివేత

### 68 గ్రాముల గంజాయి, సెల్ ఫోన్, బాంగ్ బాటిల్ స్వాధీనం

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త**

ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మాదకద్రవ్యాల నిర్మూలనకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ఖమ్మం 3 టౌన్ పోలీసులు నిరంతరం ప్రత్యేక నిఘా, వాహన తనిఖీలు మరియు పెట్రోలింగ్ నిర్వహిస్తున్నట్లు ఇన్స్పెక్టర్ మోహన్ బాబు తెలిపారు. ఈ క్రమంలో శుక్రవారం ఖమ్మం 3 టౌన్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీ బి. కొండలరావు సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ప్రకాశ్ నగర్ మున్నేరు బ్రిడ్జి క్రింద అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఐదుగురు వ్యక్తులు పోలీసులను గమనించి పారిపోవడానికి ప్రయత్నించారు. వెంటనే వారిని వెంబడించి అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా వారి వద్ద గంజాయి ఉన్నట్లు గుర్తించారు. నిందితుల వద్ద నుండి 68 గ్రాముల గంజాయి, ఒక జ్యూ జు50 మొబైల్ ఫోన్ మరియు గంజాయి సేవించడానికి ఉపయోగించే ఒక ప్లాస్టిక్ బాంగ్ బాటిల్ స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు ..రూ.3,400/..గా అంచనా వేయబడింది. పట్టుబడిన నిందితులుషేక్ ఆసిఫ్ (22), ఈవెంట్స్ వర్కర్, మేదర బజార్, ఖమ్మం. గాజుల సతీష్ కుమార్ (35), గుమస్తా, శ్రీనివాస్ నగర్, ఖమ్మం. పాకాలపాటి రాకేష్ (30), కూలి, శ్రీనివాస్ నగర్, ఖమ్మం. డోన్వాన్ శ్రీపతి (26), ఎలక్ట్రిషియన్, జహీరాపుర కాలనీ, ఖమ్మం. మైనర్(రిదిలి)ఈ వ్యవహారంలో గంజాయి సరఫరా చేసిన వ్యక్తిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటూ కేసు దర్యాప్తు కొనసాగుతోంది. ఈ ఘటనపై ఖమ్మం 3 టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఎన్‌డీపీఎస్ (విదీశిలీ) చట్టం ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ప్రతి గ్రామపంచాయతీలో 20 పంట కాలువలు నిర్మించండి

### భూగర్భ జలాలు పెంపొందించడంపై ప్రత్యేక దృష్టి సారించండి

### వర్షపు నీరు వృధా కాకుండా గృహాల్లో ఇంకుడు గుంటలు ఏర్పాటు చేసుకోండి

### పంచాయతీరాజ్ డిప్యూటీ కమిషనర్ విద్యాలత

తల్లాడ ఆగస్టు 7 ప్రభాత వార్త



భవిష్యత్తు తరాలను దృష్టిలో ఉంచుకొని భూగర్భ జలాలు పెంపొందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని పంచాయతీరాజ్ డిప్యూటీ కమిషనర్ ఎం విద్యాలత కోరారు శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులను ఉద్దేశించి మాట్లాడుతూ భవిష్యత్తులో గ్రామాల్లో తాగునీటి కొరతను అధిగమించడం కోసం ఇప్పటినుండి ప్రణాళికలు రూపొందించుకోవాలని ప్రతి గ్రామపంచాయతీలో



ఈ నెల 12 తేదీ లోపు 20 పంట కుంటలు ఏర్పాటు చేసుకోవాలని తద్వారా భూగర్భ జలాలు పెరిగి పంటలకు ఇబ్బంది లేకుండా నీరు నిల్వ చేసుకోవచ్చు అని అన్నారు గృహాల్లో కూడా ఇంకుడు గుంటల నిర్మాణం చేపట్టాలని వర్షపు నీరు వృధాగా పోకుండా ఉండడం కోసం ఇంకుడు గుంటల ఆవశ్యకత ఉందని గుర్తు చేశారు ఇప్పటినుండి భవిష్యత్తులో సాగు తాగునీటికి కొత్త లేకుండా భూగర్భ జలాల పెంపుపై దృష్టి సాధించాల్సిన అవసరాన్ని ఆమె గుర్తు చేశారు

ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు గతంలో ఆమె తల్లాడ ఎంపిడిఓ గ కూడా పని చేసినట్లు తెలిసింది ఎంపీడీవో ఎస్ శ్రీధర్ రాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కల్లూరు డిఎల్ పి ఓ కె విజయలక్ష్మి అదనపు పీడీ శిరీష ఎస్ బి ఎం అను తల్లాడ ఏన్కూరు ఎంపీ ఓలు జీవీఎస్ నారాయణ ఆర్ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా కమిషనర్ను మండల పరిషత్ సిబ్బంది కమిషనర్ను ఘనంగా సన్మానించి జ్ఞాపిక అందజేశారు అనంతరం తల్లాడ పంచాయతి కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ కు విందు ఏర్పాటు చేశారు

## పోగొట్టుకున్న 17 మొబైల్ ఫోన్లను బాధితులకు అప్పగించిన ఇన్స్పెక్టర్ కరుణాకర్

ఖమ్మం క్రైమ్,ఆగస్టు 7 ప్రభాతవార్త.

ఖమ్మం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ సందర్భాల్లో పోగొట్టుకున్న, దొంగతనానికి గురైన సుమారు 17 మొబైల్ ఫోన్లను సాంకేతిక పరిజ్ఞానం (సిఇఐఆర్ పోర్టల్ అలాగే ఐఎంఈఐ ట్రాకింగ్) సహాయంతో పోలీసులు విజయవంతంగా రికవరీ చేసి బాధితులకు అప్పగించినట్లు ఇన్స్పెక్టర్ కరుణాకర్ తెలిపారు.

వన్ టౌన్ సిబ్బంది, ఐటి కోర్ టీం సమన్వయంతో దేశంలోని వివిధ ప్రాంతాల నుండి ఈ ఫోన్లను ట్రేస్ చేసి స్వాధీనం చేసుకున్నారని,రికవరీ చేసిన ఫోన్లను బాధితులకు స్వయంగా అందజేశామని తెలిపారు. ఇప్పటివరకు 613 ఫోన్లు అప్పగించినట్లు తెలిపారు.తమ ఫోన్లను తిరిగి పొందిన బాధితులు పోలీసు యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలిపారు. నేటి ఆధునిక కాలంలో మొబైల్ ఫోన్ అనేది కేవలం సమాచార సాధనం మాత్రమే కాదని, అది ఒక వ్యక్తి వ్యక్తిగత సమాచారం, ఆర్థిక లావాదేవీలకు కీలకమైన వనరు అని ఇన్స్పెక్టర్ అన్నారు.

## భద్రాచలం గోదావరిలో గుర్తు తెలియని మృతదేహం -గుర్తిస్తే భద్రాచలం టౌన్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి

భద్రాచలం క్రైమ్,ఆగస్టు 7 (ప్రభాతవార్త):

భద్రాచలం వద్ద గోదావరి నదిలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. గోదావరి ప్రవాహంలో కొట్టుకొచ్చిన మృతదేహం వైకుంఠధామం సమీపంలోని ఒడ్డుకు చేరినట్లు భద్రాచలం టౌన్ పోలీసులు తెలిపారు.మృతుడి వయస్సు సుమారు 50-60 సంవత్సరాలు.ఎరుపు రంగు చర్మం,చిన్న బట్టతల,తెల్లని జుట్టు కలిగి ఉన్నాడు. సుమారు ఐదు అడుగుల ఎత్తు ఉండగా, సిమెంట్ రంగు షర్టు, ఆకుపచ్చ రంగు షార్ట్ ధరించి ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. గోదావరి ఎగువ ప్రాంతాలైన ఎటపాక, చెన్నంపేట, చింతలగూడెం, కన్నాయిగూడెం, తూరుపాక, నరసాపురం,గంగోలు,దుమ్ముగూడెం, పర్ణశాల తదితర గ్రామాల ప్రజలు మృతుడిని గుర్తించే అవకాశం ఉందని పోలీసులు భావిస్తున్నారు. మృతుడి వివరాలు తెలిసిన వారు భద్రాచలం టౌన్ పోలీస్ స్టేషన్ను సంప్రదించడంతో పాటు 8712682105, 8712682160 నంబర్లకు సమాచారం అందించాలని ఎస్హెచ్ఓ కోరారు. మృతుడి ఫోటోను సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా పంచి గుర్తింపునకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

టేకులపల్లి, ప్రభాతవార్త:

టేకులపల్లి మండలం కోయగూడెం గ్రామ పంచాయతీ దంతెల తండా గ్రామానికి చెందిన భూక్య కిషన్ 40 సంవత్సరాల వ్యక్తి మద్యానికి బానిసై తరచు భార్యతో గొడవపడి రాత్రి సుమారు 9 గంటల సమయంలో భార్యతో డబ్బులు ఇవ్వమని అడగగా డబ్బులు ఇవ్వలేదని గొడవపడి ఇంట్లో వారు పడుకున్న సమయంలో రాత్రి సుమారు తొమ్మిది గంటలకు ఉరి వేసుకోగా తెల్లవారుజామున 3 గంటలకు ఇంట్లో వారు చూసి కిందికి దింపగా కిషన్ మరణించాడని కొడుకు భూక్య చందు భార్య స్థానిక పోలీస్ స్టేషన్లో కంప్లీట్ అవ్వగా వారు కేసు నమోదు చేశారు కిషన్ మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి

## ఏఎస్సై ఉద్యోగన్నతి పొందిన పోలీస్ అధికారులను అభినందించిన సీపీ



ఖమ్మం క్రైమ్,ఆగస్టు 7 (ప్రభాతవార్త):

వివిధ పోలీస్ స్టేషన్లలో హెడ్ కానిస్టేబుల్గా నిరంతరంగా సేవలందించి ఏఎస్సై (అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్)గా ఉద్యోగన్నతి పొందిన 28 మంది పోలీస్ అధికారులను పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సునీల్దత్ పదోన్నతి చిహ్నాన్ని అలంకరించి,అభినందనలు తెలియజేశారు.పదోన్నతి పొందిన వారు భద్రాద్రి కొత్తగూడెం, వరంగల్, మహబూబాబాద్ జిల్లాకు బదిలీపై వెళ్ళనున్నారు.

## డ్రైవింగ్ చేస్తూ పట్టుబడిన నలుగురు మైనర్ బాలురు. -జువెనైల్ జస్టిస్ బోర్డు ముందు హాజరు పరిచిన ట్రాఫిక్ పోలీసులు

ఖమ్మం క్రైమ్,ఆగస్టు 7 ప్రభాతవార్త.

ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించి, మైనర్ డ్రైవింగ్ చేస్తూ పట్టుబడిన నలుగురు పిల్లలను ట్రాఫిక్ పోలీసులు జువెనైల్ జస్టిస్ బోర్డు ముందు హాజరుపరిచారు. మైనర్ డ్రవింగ్ చేస్తున్న వారి ప్రవర్తనా మార్పు కోసం,సామాజిక బాధ్యతను పెంపొందించేలా జువెనైల్ జస్టిస్ బోర్డు న్యాయమూర్తి బి.రజని నెల రోజుల పాటు వారంలో ఒక రోజు అబ్జర్వేషన్ హోమ్లకు (పరిశీలన కేంద్రాలకు) హాజరు కావాలని న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ తెలిపారు. రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్న, నిబంధనలు ఉల్లంఘిస్తున్న మైనర్ డ్రైవర్ల విషయంలో జువెనైల్ జస్టిస్ బోర్డు కఠినంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. మైనర్లు వాహనాలు నడిపితే ఇకపై చట్టపరంగా తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు.

# నేరాలు-దారుణాలు



## ట్రాక్టర్ బోల్తా ఒకరు మృతి

బోనకల్, ప్రభాతవార్త :



మండల పరిధిలో ముష్టికుంట్ల గ్రామం దగ్గర విద్యుత్ స్తంభాల లోడుతో వెళుతున్న ట్రాక్టర్ ప్రమాదవశాత్తు కింద పడి స్తంభాల మోసే కూలి తేజావత్ రాము (40) తీవ్రంగా తీవ్రంగా గాయపడాడ్డు. స్థానికులు 108 అంబులెన్స్ సమాచారం ఇవ్వగా సంఘటన స్థలానికి చేరుకొని ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్య సేవలు నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందాడు.

## సారపాకలో ఘోర రోడ్డు ప్రమాదం లారీ ఢీకొని ఐటీసీ కార్మికుడు మృతి

సారపాక,ప్రభాత వార్త:



బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక ఈస్ట్ గేట్ సమీపంలో శుక్రవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఐటీసీ కర్మాగారంలో అంబిక ఫ్యాబ్రిక్కు చెందిన మురళి కాంట్రాక్టర్ వద్ద పనిచేస్తున్న శ్రీరామ్ (సారపాక మేడే కాలనీ) అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనకు సంబంధించి పోలీసుల కథనం ప్రకారం, శ్రీరామ్ బుల్లెట్ మోటార్సైకిల్పై వెళ్తుండగా వేగంగా వచ్చిన లారీ ఢీకొట్టింది. ప్రమాదం తీవ్రతకు ఆయన అక్కడికక్కడే మృతిచెందాడు.సమాచారం అందుకున్న బూర్గంపహాడ్ పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడు సారపాక మేడే కాలనీకి చెందినవాడని, ఆయనకు భార్య, పిల్లలు ఉన్నట్లు తెలిసింది.ఈ ఘటనపై ఎస్సై మెడ్ ప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. శ్రీరామ్ ఆకస్మిక మృతితో కుటుంబ సభ్యులు, బంధువులు, సహోద్యోగులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు.

## 14 క్వింటాల రేషన్ బియ్యం పట్టివేత

నేలకొండపల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త :

ఆరెగూడెం గ్రామం నందు అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యంను పోలీసులు పట్టుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని ఆరెగూడెం గ్రామం నందు సి.హెచ్.నాగేశ్వరరావు అనే వ్యక్తి నివాసంలో 14 క్వింటాల ప్రభుత్వ రేషన్ బియ్యం నిల్వలు ఉన్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలం కు చేరుకుని వివరాలు సేకరించారు. ఇంటి యజమాని చెబుతున్న వివరాలకు పొంతన లేకపోవటంతో అక్రమంగా రేషన్ బియ్యంను నివాసంలో నిల్వ చేసినందుకు ఇంటి యజమాని నాగేశ్వరరావు పై పోలీసులు కేసు నమోదు చేశారు. బియ్యంను స్వాధీనం చేసుకున్నారు. రేషన్ బియ్యంను స్టాక్ పెట్టింది ఎవరు, ఇంటి యజమానికి రేషన్ బియ్యంకు సంబంధం ఉందా లేదా ఇతర వ్యాపారులు ఎవరైనా అక్కడ నిల్వ ఉంచారా, ఇంకా ఎక్కడెక్కడ రేషన్ బియ్యం నిల్వలు ఉన్నాయి

## చికిత్స పొందుతూ మృతి

దుమ్ముగూడెం ప్రభాతవార్త :

మండల పరిధిలోని పైడిగూడెం గ్రామానికి చెందిన కురసం బాలరాజు (32) అనే వ్యక్తి చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు మృతుడు బాలరాజు అనారోగ్య కారణాలతో గురువారం పురుగుమందు సేవించగా అపస్మారక స్థితిలో ఉన్న అతన్ని కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం భద్రాచలం తరలించారు అక్కడ నుండి కొత్తగూడెం ఆస్పత్రికి మెరుగైన వైద్య చికిత్సల కోసం తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు

## తండ్రి మందలించాడని కొడుకు మృతి

టేకులపల్లి, ప్రభాతవార్త

కొప్పురాయి గ్రామ పంచాయతీ చెందిన కి గోగ్గిల హనుమంతు తండ్రి రాములు వయస్సు 24 సంవత్సరాల వ్యక్తి డిగ్రీ లో ఫెయిల్ అయి ఇంటికాడ ఖాళీగా ఉండడంతో అతని తండ్రి ఏదైనా పని కి వెళ్ళమని మందలించడంతో మనస్థాపానికి గురైన హనుమంతు ఈనెల మూడో తారీఖున గుర్తుతెలియని గడ్డి మందు త్రాగగా ఖమ్మంలోని ప్రవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మధ్యాహ్నాం రెండు గంటల సమయానికి మరణించా డని బోడు పోలీసులు కేసు నమోదు చేసి ఏర్పాటు చేసినట్టు తెలిపారు




# ప్రభుత్వానికి ఉపాధ్యాయుల హెచ్చరిక

**-ఆరు డీఏలు,పీఆర్సీ,సీపీఎస్‌పై**

**టీఎస్‌యూటీఎఫ్ ఆందోళన**

**-డిమాండ్లు నెరవేరే వరకు**

**నిరసనలు కొనసాగిస్తామని స్పష్టం**




**భద్రాచలం, ఆగస్టు 7( ప్రభాతవార్త):** ఉపాధ్యాయులు,ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపిస్తూ టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో భద్రాచలం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో శుక్రవారం నల్లబ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. యూపీఎస్సీ పిలుపు, టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న ఆరు డీఏలను వెంటనే విడుదల చేయాలని, కొత్త పీఆర్సీ ని ప్రకటించాలని, కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్)ను రద్దుచేసి పాతపెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని టీఎస్‌యూటీఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఉద్యోగుల వేతనాలను సవరించాల్సి న అవసరం ఉన్నప్పటికీ ప్రభుత్వం కాలయాపన చేస్తోందని విమర్శించారు.భద్రాచలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల, ఎంపీయూపీఎస్ జగదీష్ కాలనీ, ఎస్ఆర్ నగర్ ప్రాథమిక పాఠశాల,ఎంపీపీఎస్ తాతపూడి సెంటర్, ఎంపీపీఎస్ కుర్రాజులగుట్ట, ఆశ్రమ బాలికల పాఠశాల తదితర విద్యాసంస్థల్లో ఈ నిరసన కార్యక్రమాలు జరిగాయి.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఉద్యోగులు, ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. ఉద్యోగుల భవిష్యత్తుకు సంబంధించిన సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న డీఏలను విడుదల చేసి కొత్త పీఆర్సీ ని ప్రకటించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించే వరకు ఆందోళనలు కొనసాగిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి విజయ్‌కుమార్, మండల అధ్యక్షుడు శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి పి.ఎస్.వి. ప్రసాద్‌బాబు, ఉపాధ్యక్షులు కరుణ్‌కుమార్, పుష్పలత, కోశాధికారిణి ఆశాలత, ఎఫ్‌డబ్ల్యూఎఫ్ కన్వీనర్ సైదులు, మైనార్టీ కళాశాల కన్వీనర్ బి. బాలాజీ, టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు రఘునందన్, జగదీష్ కాలనీ పాఠశాల హెచ్ఎం రాజాతో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. “డీఏలు విడుదల చేయాలి.. పీఆర్సీ ప్రకటించాలి.. సీపీఎస్‌ను రద్దు చేయాలి“ అంటూ నినాదాలు చేస్తూ ప్రభుత్వంపై తమ నిరసనను వ్యక్తం చేశారు.

## హెల్మెట్ ప్రాణ రక్షకమే.. ట్రాఫిక్ రూల్స్ పాటించండి

**-డ్రంక్ అండ్ డ్రైవ్‌కు నో చెప్పాలి**

**-వెహికల్ ఇన్‌స్పెక్టర్ వెంకట పుల్లయ్య**



**భద్రాచలం,ఆగస్టు 7 (ప్రభాతవార్త):** రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని వెహికల్ ఇన్‌స్పెక్టర్ వెంకట పుల్లయ్య పిలుపునిచ్చారు. భద్రాచలంలో నిర్వహించిన రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ,“అమ్మ జన్మనిస్తుంది..హెల్మెట్ పునర్జన్మనిస్తుంది“ అనే నినాదాన్ని ప్రతి ద్విచక్ర వాహనదారుడు గుర్తుంచుకోవాలని సూచించారు.మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల అమాయకుల ప్రాణాలు సైతం ప్రమాదంలో పడతాయని, డ్రంక్ అండ్ డ్రైవ్‌కు ఎట్టి పరిస్థితుల్లోనూ పాల్పడవద్దని హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ద్విచక్ర వాహనదారులు ఐఎస్ఐ మార్కు కలిగిన నాణ్యమైన హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీట్‌బెల్ట్ వినియోగించాలని సూచించారు. అతివేగం, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, ట్రిపుల్ రైడింగ్, మైనర్లతో వాహనాలు నడిపించడం వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని కోరారు.డ్రైవింగ్ లైసెన్స్, ఆర్‌సీ, బీమా, పీయూసీ వంటి వాహన పత్రాలు ఎల్లప్పుడూ చెల్లుబాటులో ఉండేలా చూసుకోవాలని తెలిపారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారికి తక్షణ సహాయం అందించడం ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని చెప్పారు. కార్యాలయ సిబ్బంది, వాహనదారులు పాల్గొని రోడ్డు భద్రతపై సూచనలు తెలుసుకున్నారు.

## జూనియర్ కళాశాలలో పుస్తకాల పంపిణీ

**దుమ్ముగూడెం,ఆగస్టు 7 (ప్రభాతవార్త):** దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యామండల అందించిన ఉచిత నోట్‌బుక్స్ పంపిణీ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ సి.హెచ్.కృష్ణవేణి అధ్యక్షతన శుక్రవారం జరిగింది. దుమ్ముగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ చిన్నక్క చేతుల మీదుగా విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థుల సంక్షేమం కోసం రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాల గురించి విద్యార్థులకు వివరించారు. కళాశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థికి ఉచిత నోట్‌బుక్స్ పంపిణీ చేయడం జరిగిందని, త్వరలోనే కళాశాల ప్రాంగణంలో విద్యార్థులకు ఉచిత అల్పాహారం,మధ్యాహ్న భోజనం అందించే కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించనున్నట్లు అదేవిధంగా విద్యార్థులకు ఉచిత యూనిఫామ్‌లు కూడా త్వరలో పంపిణీ చేయనున్నట్లు ప్రిన్సిపల్ తెలిపారు. దుమ్ముగూడెం గ్రామ సర్పంచ్ చిన్నక్క, గ్రామ కార్యదర్శి నరేష్, కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యులు కొత్తూరి సీతారామారావు, మహమ్మద్ హుస్సేన్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## పోడు భూములకు పట్టాలు, కరకట్ట నిర్మాణం, ప్రభుత్వ ఆస్పత్రి, కళాశాలలు ఏర్పాటు చేయాలి

**ఎస్.కే. షాబీర్ బాషా**

**సారపాక,ఆగస్టు 7 (ప్రభాతవార్త):**




సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 6వ తేదీ నుంచి 12వ తేదీ వరకు నిర్వహిస్తున్న ప్రజా చైతన్య ప్రచార జాతరకు శుక్రవారం బూర్గంపహాడ్ మండల సీపీఐ నాయకులు, కార్యకర్తలు జాతర బృందానికి సారపాక లో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కే. షాబీర్ బాషా మాట్లాడుతూ మండలంలోని ఆదివాసీ, గిరిజనులకు పోడు భూములపై వెంటనే పట్టాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అటవీశాఖ అధికారులు గిరిజనులపై దాడులకు పాల్పడుతున్నప్పటికీ ప్రభుత్వం స్పందించడం లేదని విమర్శించారు.గోదావరి వరదలు వచ్చిన ప్రతిసారీ బూర్గంపహాడ్ మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఎన్నో ప్రభుత్వాలు మారినా వారి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వరదల నివారణకు గోదావరి నదికి కరకట్ట నిర్మాణాన్ని తక్షణమే చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.సుమారు 50 వేల జనాభా ఉన్న సారపాక ప్రాంతానికి ప్రభుత్వ ఆస్పత్రి లేకపోవడం దురదృష్టకరమని, కనీసం ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాల కూడా లేకపోవడం విచారకరమన్నారు. సారపాకలో ప్రభుత్వ ఇంటర్, డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేసి విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు కల్పించాలని కోరారు. పారిశ్రామిక ప్రాంతంగా పేరొందిన సారపాకలో అభివృద్ధి ఆశించిన స్థాయిలో జరగడం లేదని విమర్శించారు.ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావడం, ప్రజలను చైతన్యవంతులను చేయడం, వారి హక్కుల సాధన కోసం ఉద్యమించడం లక్ష్యంగా ఈ ప్రజా చైతన్య ప్రచార జాతరను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, కల్లూరు వెంకటేశ్వర్లు, కొత్తగూడెం మేయర్ మూడ్ గణేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు పుల్లారెడ్డి, మువ్వ వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు నారాటి ప్రసాద్, మండల కార్యదర్శి సబ్కం నాగేశ్వరరావు, పేరాల శ్రీనివాసరావు, సీపీఐ,ఏఐటీయూసీ జిల్లా నాయకులు మల్లికార్జున్, జిల్లా, రాష్ట్ర నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## లక్ష్మీపురంలో ట్రాఫిక్ నియంత్రణకు పోలీసుల చర్యలు

**-ప్రధాన రహదారిపై 10 నో పార్కింగ్ బోర్డుల ఏర్పాటు**

**-నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు**

**-ఎస్ఐ మేడా ప్రసాద**




**బూర్గంపహాడ్,ఆగస్టు 7 (ప్రభాత వార్త):** ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై మేడాప్రసాద్ హెచ్చరిం చారు. బూర్గంపహాడ్ మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకొని బుర్గంపహాడ్ పోలీస్‌స్టేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. గ్రామ ప్రధాన రహదారికి ఇరువైపులా వాహనాలు నిలిపివేయడం వల్ల తరచూ ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడుతున్న నేపథ్యంలో సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా ప్రధాన రహదారిపై 10 నో పార్కింగ్ బోర్డులను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎస్ఐ మేడా ప్రసాద్ మాట్లాడుతూ.. ట్రాఫిక్ వ్యవస్థను క్రమబద్ధీకరించేందుకు ప్రజలు పోలీసు శాఖకు పూర్తి సహకారం అందించాలని కోరారు. నో పార్కింగ్ ప్రాంతాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలను నిలపవద్దని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించి వాహనాలు నిలిపే వారిపై మోటారు వాహనాల చట్టం ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.గ్రామంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించి, వాహనదారులు, పాదచారులకు సురక్షితమైన రాకపోకలు కల్పించడమే ఈ చర్యల ప్రధాన ఉద్దేశమని తెలిపారు.అదనపు ఎస్సై నాగ బిక్షం సిబ్బంది పాల్గొన్నారు.

## పిఆర్‌సిని వెంటనే అమలు చేయాలి

**దుమ్ముగూడెం,ఆగస్టు 7 (ప్రభాతవార్త):** ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ పిలుపుమేరకు దుమ్ముగూడెం మండలంలోని టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో భోజన విరామ సమయంలో పలు ఆశ్రమ పాఠశాలలు వద్ద ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూపెండింగ్ 6 డీఏలను వెంటనే మంజూరు చేయాలని సిపిఎస్ విధానం రద్దు చేసి సిఆర్‌టిలను రెగ్యులర్ చేయాలని తదితర డిమాండ్ల పరిష్కారం కోసం ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ పిలుపు మేరకు నాలుగు దశల పోరాటాలల్లో భాగంగా నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై భోజన విరామ సమయంలో నిరసన తెలిపారు. ఏహెచ్ఎస్ ఆర్లగుడెం ప్రధానోపాధ్యాయుడు సోమశేఖర్, టిపిటిఎఫ్ దుమ్ముగూడెం మండల అధ్యక్షుడు కొత్త వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శి బి రవి, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ రాంచంద్, కౌన్సిలర్ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలంలో పాము కాటు పట్ల అప్రమత్తత అవసరం

**-జిల్లా వైద్య**

**ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ డి రామారావు**

**ఖమ్మం వైద్యవిభాగం, ఆగస్టు 7 (ప్రభాతవార్త):**

జిల్లాలో అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పాము కాటు ఇంజెక్షన్ అందుబాటులో ఉన్నాయి, వర్షాకాలంలో కురుస్తున్న వర్షాల కారణంగా పాములు,ఇతర విషకీటకాలు తమ బొరియలు, నివాసాల నుండి బయటకు వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలు, ముఖ్యంగా రైతులు, పొలం పనులు చేసే కూలీలు పాము కాటు పట్ల అప్రమత్తంగా ఉండాలని ఖమ్మం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి సూచించారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, ప్రభుత్వ సర్వజన వైద్యశాలల్లో పాము కాటుకు ఇచ్చే నిరోధక ఇంజక్షన్, తగినంత అందుబాటులో ఉన్నాయని, ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు,రైతులు, పొలం పనులు చేసే కూలీలు తీసుకోవాల్సిన ముఖ్యమైన జాగ్రత్తలు ఏమనగా కాళ్లకు చెప్పులు ధరించడం,పొలాల్లో పనులు చేసేటప్పుడు, గడ్డి కోసేటప్పుడు తప్పనిసరిగా కాళ్లకు ఎత్తైన బూట్లు మరియు చేతులకు తొడుగులు ధరించాలి,చీకటి వేళల్లో లేదా రాత్రి పూట పొలాలకు, బావుల వద్దకు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా టార్చ్ లైట్ ఉంచుకోవాలి, కర్రతో శబ్దం చేయడం,దట్టమైన గడ్డి, చెత్తాచెదారం లేదా పొదలు ఉన్న ప్రాంతాల్లో నడిచేటప్పుడు కర్రతో నేలపై తడుతు శబ్దం చేస్తూ ముందుకు సాగాలి,శబ్దానికి పాములు దూరంగా వెళ్లిపోతాయి, చేతులు నేరుగా పెట్టకపోవడం: రాతి గుట్టలు, చెట్ల తొర్రలు, బొరియలు లేదా పాత సామగ్రి ఉన్న ప్రదేశాల్లో ఆలోచించకుండా నేరుగా చేతులు పెట్టకూడదు, ఇంటి పరిసరాల పరిశుభ్రత,నివాస ప్రాంతాల చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలు, పొదలు మరియు చెత్తను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలి,ధాన్యం నిల్వలు ఉన్న చోట ఎలుకలు చేరకుండా చూసుకోవాలి, ఎందుకంటే ఎలుకల కోసం పాములు వచ్చే అవకాశం ఎక్కువ,పాము కాటుకు గురైతే భయం వద్దు,పాము కాటుకు గురైన వ్యక్తి భయాందోళనకు గురికాకుండా



ధైర్యం చెప్పాలి భయపడటం వల్ల గుండె వేగం పెరిగి విషం వేగంగా శరీరమంతా వ్యాపిస్తుంది, కదలికలు నిలిపివేయాలి,కాటు వేసిన చేయి లేదా కాలును ఎక్కువగా కదల్చకుండా నిశ్చలంగా ఉంచాలి. నాటు వైద్యం చేయవద్దు,మంత్రాలు, మూలికలు లేదా నాటు వైద్యం నమ్మి కాలాన్ని వృథా చేయకూడదు, కోతలు పెట్టకూడదు కాటు వేసిన చోట కత్తితో కోయడం, నోటితో విషాన్ని పీల్చే ప్రయత్నం,చేయడం లేదా రక్తం సరఫరా ఆగిపోయేలా గట్టిగా కట్టు కట్టడం వంటివి చేయకూడదు,వెంటనే ఆసుపత్రికి తరలించాలి,బాధితుడిని వీలైనంత త్వరగా సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి గానీ, ప్రభుత్వ ఆసుపత్రికి గానీ తరలించి వైద్యుల పర్యవేక్షణలో చికిత్స అందించాలి.జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పాము కాటుకు అవసరమైన ఉచిత వైద్యం మరియు మందులు నిరంతరం అందుబాటులో ఉంటాయని, ప్రజలు ఈ సేవలను వినియోగించుకోవాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి కోరారు.

# 10న జైల్ భరోకు రైతుకార్మిక సంఘాల పిలుపు

**-మోడీ ప్రజా వ్యతిరేక**

**విధానాలకు నిరసన..**

**-భారీగా పాల్గొనాలని విజ్ఞప్తి**

**ఖమ్మం టౌన్, ఆగస్టు 7 (ప్రభాతవార్త):**

కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 10న దేశవ్యాప్తంగా నిర్వహించే ఖిజైల్ భరోఖి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలోని రైతు, కార్మిక, ప్రజా సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం ఖమ్మంలోని సీపీఐ కార్యాలయం గిరిప్రసాద్ భవన్‌లో నిర్వహించిన అఖిలపక్ష రైతు, వ్యవసాయ, కార్మిక సంఘాల సమావేశంలో వారు మాట్లాడారు.వ్యవసాయ రంగం ఇప్పటికే సంక్షోభంలో ఉండగా, కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా




వ్యవసాయ విధానాలను అమలు చేస్తోందని నేతలు ఆరోపించారు. రైతుల పోరాటాల నేపథ్యంలో ఉపసంహరించుకున్న సాగు చట్టాలను మరో రూపంలో అమలు చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. అలాగే మోడీ ప్రభుత్వం, అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో కుదుర్చుకున్న ఒప్పందాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.జాతీయ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేలా కొత్త విధానాలు తీసుకొస్తున్నారని, కార్మికుల హక్కులను దెబ్బతీసేలా 44 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లను అమల్లోకి తెచ్చిందని ఆరోపించారు. ఈ నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని, రైతులు, కార్మికులు, ప్రజలు పెద్ద సంఖ్యలో 10న జరిగే జైల్ భరో కార్యక్రమంలో పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి గట్టి హెచ్చరిక ఇవ్వాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సీపీఐ నాయకులు కొండపర్తి గోవిందరావు, దొండపాటి రమేష్, తాటి వెంకటేశ్వర్లు, తోట రామాంజనేయులు, కాంగ్రెస్ నాయకులు తుమ్మల యుగంధర్, యరగర్ల హన్మంతరావు, నరాల నరేష్, ఖాదర్‌బాబా, సీపీఎం నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, కళ్యాణం వెంకటేశ్వరరావు, మాదినేని రమేష్, బొంతు రాంబాబు, యర్రా శ్రీను, వై. విక్రం, బీఆర్ఎస్ నాయకుడు ఎండీవై పాషా, మాస్‌లైన్ ప్రజా సంఘాల నాయకులు రామయ్య, బందెల వెంకయ్య, ఇమ్మడి హన్మంతరావు, న్యూడెమోక్రసీ నాయకులు ప్రకాష్, ఐ. వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# త్రివేణి పాఠశాలలో బోనాల సంబరాలు

**ఖమ్మం,విద్యావిభాగం ఆగస్టు 7 (ప్రభాత వార్త) :**

తెలంగాణ సంస్కృతిసంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పండుగను త్రివేణి టాలెంట్ స్కూల్స్, ఖమ్మం శాఖలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో జరిగిన వేడుకలు లాల్‌దర్వాజ బోనాల జాతరను తలపించాయి.బ్లూ, గ్రీన్, రెడ్, ఎల్లో హౌస్‌ల ఆధ్వర్యంలో నాలుగు బోనాలను సిద్ధం చేయగా, ప్రైమరీ, ఫౌండేషన్, ఇగ్నైట్, ఐఐటీ ఇంపాక్ట్ విభాగాల విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణలో బోనాలు ఎత్తుకొని పాల్గొన్నారు. పోతరాజుల వేషధారణలు, డప్పుల వాయిద్యాలు, జానపద నృత్యాలు, రంగం (భవిష్యవాణి) ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం విద్యార్థులు బోనాలను ఊరేగింపుగా తీసుకెళ్లి శ్రీ మహాంకాళి అమ్మవారి ఆలయంలో సమర్పించారు.ఈ సందర్భంగా డైరెక్టర్ డా. వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతిని భావితరాలకు అందించడంలో ఇలాంటి




కార్యక్రమాలు కీలకమని, ప్రపంచ స్థాయి విద్యతో పాటు భారతీయ విలువలను విద్యార్థులు అలవరచుకోవాలని అన్నారు.ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, విద్యతో పాటు సంస్కృతి, సంప్రదాయాలను విద్యార్థులకు పరిచయం చేయడం త్రివేణి టాలెంట్ స్కూల్స్ లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ స్వప్న, ముస్తఫా, సీఆర్వో కాట్రగడ్డ మురళీకృష్ణ, క్యాంపస్ ఇంచార్జ్ విక్టర్ చార్లెస్, ట్రాన్స్‌పోర్ట్ ఇంచార్జ్ సందీప్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# కరాటే పోటీలో సత్తా చాటింగా స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ విద్యార్థులు

**ఖమ్మం విద్యా విభాగం ఆగస్టు 7, ప్రభాత వార్త:**




శ్రీనగర్ కాలనీలోని స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్ విద్యార్థులు సౌత్ ఇండియా ఓపెన్ కరాటే చాంపియన్ షిప్2026 పోటీలలో పాల్గొని అండర్14 కుమిటే బాలుర విభాగంలో టి.రోహిత్ (బంగారు పతకం), కె.కౌషిక్ గౌడ్ (కాంస్య పతకం), అండర్12 కుమిటే బాలుర విభాగంలో యస్.కె.ఊబెద్ (బంగారు పతకం), అండర్12 కటా బాలుర విభాగంలో ఎన్.పృథ్వీరాజ్ (కాంస్య పతకం), ఈ.సంజయ్ (రజత పతకం), అండర్ 10 కటా బాలుర విభాగంలో ఎన్.మహద్యుత్ సాయి (కాంస్య పతకం)తో పాటు ఓవరాల్ చాంపియన్ షిప్ టోఫీ2026 ను స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్ విద్యార్థులు కైవసం చేసుకున్నారు. స్కూల్‌లో జరిగిన అభినందన సభలో పాఠశాల డైరెక్టర్స్ కె.శ్రీధర్‌రావు , కృష్ణవేణి ట్రోఫీ, పతకాలు సాధించిన విద్యార్థులను అభినందించి ఆశీర్వదించారు. 14, 12, 10 సంవత్సరాల వయస్సులోనే కరాటేలో సౌత్ ఇండియ, ఆసియా ఇంటర్నేషనల్ ఛాంపియన్‌షిప్ ట్రోఫీల విజేతలు కావడం గొప్ప విశేషం అన్నారు. తమ పాఠశాలలో ఆట పాటలతో కూడిన విద్యను అందిస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు ఉన్నత ప్రణాళికలను అమలుపరుస్తున్నందున అన్ని రంగాలలో విద్యార్థులు సర్వతోముఖాభివృద్ధి చెంది అద్భుతమైన ఫలితాలు సాధిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొని విజేతలను అభినందించారు.

# బొమ్మ సత్య ప్రసాద్‌కు నివాళులు అర్పించిన మాజీ మంత్రి పువ్వాడ

**ఖమ్మం అర్బన్, ఆగస్టు 7 (ప్రభాత వార్త):**

బొమ్మ విద్యాసంస్థల అధినేత బొమ్మ రాజేశ్వరరావు కుమారుడు బొమ్మ సత్య ప్రసాద్ అనారోగ్యంతో పరమాపదించారు.వారి పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్. వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.సత్య ప్రసాద్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.






# ఈనెల 10న సింగరేణిలో ధర్నా

**12వ వేజ్ బోర్డుపై కేంద్రం మొండి వైఖరికి నిరసన..**

**విలేకరుల సమావేశంలో ఐదు జాతీయ కార్మిక సంఘాల జేఏసీ పిలుపు**

**కొత్తగూడెం, ఆగస్టు 7 ప్రభాతవార్త:**



12వ వేజ్ బోర్డు కమిటీని తక్షణమే ఏర్పాటు చేసి వేతన సవరణ ప్రక్రియను ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 10న దేశవ్యాప్తంగా బొగ్గు పరిశ్రమల ప్రధాన కార్యాలయాల ఎదుట భారీ ధర్నాలు నిర్వహించనున్నట్లు జేబీసీసీఐ ఆధ్వర్యంలోని ఐదు జాతీయ కార్మిక సంఘాల జేఏసీ ప్రకటించింది. ఇందులో భాగంగా సింగరేణి వ్యాప్తంగా అన్ని జీఎం కార్యాలయాల ఎదుట ఉదయం 9 గంటలకు కార్మికుల ధర్నా కార్యక్రమం చేపట్టనున్నట్లు నాయకులు వెల్లడించారు. కొత్తగూడెంలోని ఏఐటీయూసీ కార్యాలయం శేషగిరి భవన్‌లో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఏఐటీయూసీ అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య, ఐఎన్‌టీయూసీ నాయకులు త్యాగరాజు, సీఐటీయూ నాయకులు మంద నర్సింహారావు, హెచ్ఎంఎస్ నాయకులు కృష్ణప్రసాద్, టీబీజీకేఎస్ నాయకులు తుమ్మ శ్రీనివాస్ మాట్లాడుతూ... బీఎంఎస్ మినహా ఐదు జాతీయ కార్మిక సంఘాలు ఒకే వేదికపై ఐక్యంగా ఈ ఉద్యమాన్ని చేపడుతున్నాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను సాకుగా చూపుతూ 12వ వేజ్ బోర్డు ఏర్పాటును ఉద్దేశపూర్వకంగా జాప్యం చేస్తోందని వారు ఆరోపించారు. అంతేకాకుండా "ఒక సంస్థ – ఒక యూనియన్" విధానాన్ని అమలు చేసే ప్రయత్నాలు కార్మిక సంఘాల హక్కులను బలహీనపరిచే చర్యగా అభివర్ణించారు. 10వ వేజ్ బోర్డులో 20 శాతం, 11వ వేజ్ బోర్డులో 19 శాతం వేతన పెంపు సాధించామని గుర్తుచేసిన నాయకులు, ఈసారి కనీసం 30 శాతం వేతన పెంపే లక్ష్యంగా అన్ని కార్మిక సంఘాలు సమన్వయంతో పోరాటం చేస్తున్నాయని స్పష్టం చేశారు. 11వ వేజ్ బోర్డు అమలుకు ఆరు నెలల ముందుగానే కమిటీని ఏర్పాటు చేసిన ప్రభుత్వం, జూలై 1 నుంచి అమలులోకి రావాల్సిన 12వ వేజ్ బోర్డుకు ఇప్పటికీ కమిటీని ఏర్పాటు చేయకపోవడం కార్మికుల పట్ల కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడ్డారు. వెంటనే వేజ్ బోర్డు కమిటీని ఏర్పాటు చేసి చర్చలు ప్రారంభించాలని, లేకపోతే దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి నాయకులు వంగ వెంకట్, వీరస్వామి, రమణమూర్తి, గట్టయ్య, సముద్రాల సుధాకర్, హుమాయూన్, సందబోయిన శ్రీనివాస్, భీమయ్య, నర్సింగరావు, ఐ ఎన్ టీ యు సి నాయకులు ఆల్బర్ట్, సి ఐ టి యు, మంద నర్సింహారావు, హెచ్ ఎం ఎస్ నాయకులు ఆంజనేయులు, ఆసిఫ్, టి బి జి కే ఎస్ నాయకులు తుమ్మ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## త్రివేణి పాఠశాలలో బోనాల ఉత్సవం

**లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త:**



తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రత్యేకగా నిలిచే బోనాల పండుగను పురస్కరించుకొని ఈ నెల 9వ తేదీన జరిగే బోనాలను ముందస్తుగా త్రివేణి పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి బోనాలను అలంకరించి ప్రత్యేక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ గొల్లపూడి జగదీష్ మాట్లాడుతూ... బోనాల పండుగ విశిష్టత తెలంగాణ సంస్కృతిలో దాని ప్రాధాన్యతను విద్యార్థులకు తెలియజేశారు బోనాల పండుగ ద్వారా మన సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు పరిచయం చేయడమే ప్రధాన ఉద్దేశం అని అన్నారు అనంతరం సంస్కృతి కార్యక్రమాలు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తెలంగాణ జానపద కళలు సంప్రదాయ నృత్యాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్లు గొల్లపూడి జగదీష్, గొల్లపూడి వీరేంద్ర చౌదరి, సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, ప్రిన్సిపాల్ సూర్యనారాయణమూర్తి, శ్రీనివాస్ సింగ్, నేతాజీ, వైస్ ప్రిన్సిపల్ సౌజన్య పాల్గొన్నారు.

## జీవోలు అమలు చేసి గొర్రెల పెంపకదారుల సమస్యలు పరిష్కరించాలి

**జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి కాట్రాల తిరుపతిరావు**

**సుజాతనగర్, ఆగస్టు 7 ప్రభాతవార్త:**

గొర్రె కాపర్ల కుటుంబాలకు చెందిన చదువుకున్న నిరుద్యోగ యువతకు ఒక్కొక్కరికి రూ.30 లక్షల రుణం మంజూరు చేసి ఆధునిక గొర్రెల ఫారాలు ఏర్పాటు చేసుకునేలా ప్రభుత్వం ప్రత్యేక పథకాన్ని అమలు చేయాలని జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి కాట్రాల తిరుపతిరావు డిమాండ్ చేశారు. సుజాతనగర్ మండల జీఎంపీఎస్ మహాసభ చింతలపూడి సత్యం భవన్‌లో జిల్లా ఉపాధ్యక్షుడు బచ్చలికూర శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతిరావు మాట్లాడుతూ, సాగుకు పనికిరాని ప్రభుత్వ భూములను గొర్రెలు, మేకల మేత కోసం సంఘాలకు కేటాయిస్తూ జీవో నెం.559ను పకడ్బందీగా అమలు చేయాలని కోరారు. అలాగే తుమ్మ చెట్లపై గొర్రెల పెంపకదారులకు హక్కులు కల్పించే జీవోలు నెం.1016, 432లను సమర్థవంతంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. గొర్రెలు మేపే సమయంలో ప్రమాదాల్లో మరణించే కాపరులకు జీవో నెం.64 ప్రకారం ఎక్స్‌గ్రేషియా అందించాలని, పిడుగుపాటుతో మృతిచెందిన వారికి జీవో నెం.2 ప్రకారం ఆర్థిక సహాయం మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ మహాసభలో జీఎంపీఎస్ సుజాతనగర్ మండల నూతన కమిటీని ఎన్నుకోగా, అధ్యక్షుడిగా చేతుల పరమయ్య, కార్యదర్శిగా మద్రి మల్లికార్జునరావును ఎంపిక చేశారు. అలాగే ఆగస్టు 20న సుజాతనగర్‌లో నిర్వహించనున్న జీఎంపీఎస్ జిల్లా మహాసభను విజయవంతం చేయాలని తిరుపతిరావు పిలుపునిచ్చారు. సంఘం నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## సెక్యూరిటీ సిబ్బందికి ట్రాఫిక్ కంట్రోల్ శిక్షణా తరగతుల ముగింపు

**కొత్తగూడెం, ఆగస్టు 7 ప్రభాతవార్త:**



సింగరేణి వ్యాప్తముగా గల ఎస్‌పిసి సెక్యూరిటీ గార్డులకు విడతల వారీగా నిర్వహించే ట్రాఫిక్ కంట్రోల్ శిక్షణా తరగతుల లో భాగముగా నాలుగు రోజుల పాటు కొత్తగూడెం ఎస్‌పిసి ట్రైనింగ్ సెంటర్ నందు నిర్వహించిన 57వ ట్రాఫిక్ కంట్రోల్ శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భముగా ఏరియా సెక్యూరిటీ అధికారి/ ట్రైనింగ్ అధికారి యం.డి. జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ... సెక్యూరిటీ సిబ్బంది అందరికీ క్రమశిక్షణ అనేది ముఖ్యం అని, మనం క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తున్నపుడే మనకు గుర్తింపు వస్తుందని, ట్రాఫిక్ కంట్రోల్ శిక్షణ సెక్యూరిటీ సిబ్బంది అందరికీ అవసరం అని, ఈ శిక్షణ వలన డ్యూటీ జీవితం లోనే కాకుండా, వ్యక్తిగతంగా కూడా ఉపయోగకరమైనదని, ఈ నాలుగు రోజుల శిక్షణా కాలంలో ట్రాఫిక్ రెగ్యులేటరీ చట్టం, మాండేటరీ, కాషనరీ, ఇన్ఫర్మేటరీ సిగ్నల్స్, ట్రాఫిక్ పాయింట్ మన్ డ్యూటీస్, క్రౌడ్ కంట్రోల్ వంటి అంశాలపై అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీచే పూర్తి అవగాహన కలిగించడం జరిగినదని తెలిపారు. ఈ శిక్షణ వలన ఎటువంటి రోడ్డు ప్రమాదాలు జరగకుండా, మెయిన్ గేటు వద్ద, చెక్ పోస్ట్ ల వద్ద రద్దీ లేకుండా సాఫీగా అందరు తమ విధులను సక్రమంగా నిర్వహించేందుకు దోహదం చేస్తుంది అని, శ్రీ జ్యోతి అనాథ వృద్ధుల శరణాలయ నిర్వాహకులకు నిత్యావసరాలు వితరణ గావించారు. డి. నారాయణరెడ్డి, ట్రైనింగ్ ఇన్ స్పెక్టర్, కె.రాజుల్స్, జూనియర్ ఇన్స్ పెక్టర్, ట్రైనింగ్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

## సింగరేణి ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రటరీకి సన్మానం

**కొత్తగూడెం, ఆగస్టు 7 ప్రభాతవార్త:**



కార్పొరేట్ పర్సనల్ డిపార్ట్మెంట్ లోని పిఎంవింగ్ లో ఏజిఎం (పర్సనల్)గా పనిచేస్తూ పదోన్నతి పై సింగరేణి ఎడ్యుకేషన్ సొసైటీ, సెక్రటరీగా జి.రాజేంద్ర ప్రసాద్ నియామకమై ఈనెల 1న బాధ్యతలు చేపట్టారు. ఈ నేపథ్యంలో శుక్రవారం నాడు సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యాలయము నందు జిఎం(పర్సనల్) ఐఆర్ పిఎం జి.వి.కిరణ్ కుమార్, జిఎం(పర్సనల్) ఈఈ ఆర్‌సి ఏజే ఎం మురళీధర రావు, జిఎం(పర్సనల్) వెల్ఫేర్, సిఎస్ఆర్ సెక్యూరిటీ కే.అజయ్ కుమార్ లు సింగరేణి ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రటరీ జి.రాజేంద్ర ప్రసాద్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## రేషన్ డీలర్ గలిగె లక్ష్మయ్య (చంటి) మృతి

**నివాళులర్పించిన రాజకీయ ప్రముఖులు**

**జూలూరుపాడు, ప్రభాతవార్త, ఆగస్టు 7:**

మండల పరిధిలోని రామచంద్రాపురం గ్రామానికి చెందిన రేషన్ డీలర్ గలిగె లక్ష్మయ్య (చంటి) అనారోగ్యంతో ఖమ్మం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందారు. ఆయన మృతితో భార్య, పిల్లలు, కుటుంబ సభ్యులు దుఃఖ సాగరంలో మునిగారు. దాదాపు 30 ఏళ్ల కాలంగా రేషన్ డీలర్ గా చంటి పనిచేయడంతో పాటు రాజకీయాల్లో క్రియాశీలకంగా వ్యవహరించారు. అన్ని వర్గాల ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉంటూ మంచి పేరు సంపాదించారు. ఆయన మృతి విషయం తెలుసుకొని పలు గ్రామాలకు చెందిన ప్రజలతోపాటు రాజకీయ ప్రముఖులు సైతం చంటి భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ల వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మంగీలాల్ నాయక్, వేల్పుల నరసింహారావు, ఎస్సీ సెల్ జిల్లా జనరల్ సెక్రెటరీ మోదుగు రామకృష్ణ, అనంతారం సర్పంచ్ కొర్సా రమేష్, ఉసికెల వెంకటేశ్వర్లు, తాటి అరుణ్, మాజీ సర్పంచ్ బానోతు రాంజీ, పత్తిపాటి మోహన్, ఇలంగి సుందర్ రావు, ముదిగొండ వెంకటప్పయ్య, మంద కిషోర్ పలువురు నాయకులు నివాళులర్పించారు. వీరితోపాటు బీఆర్ఎస్ పార్టీ వైరా నియోజకవర్గ నాయకులు లకావత్ గిరిబాబు, యదళ్ళపల్లి వీరభద్రం, సొసైటీ మాజీ చైర్మన్ పోలుదాసు కృష్ణమూర్తి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు చాపలమడుగు రామ్మూర్తి, తాళ్లూరి రామారావు, పోతురాజు రామారావు, బుడిపూడి ప్రతాప్, గుమ్మడి మహేష్, వీరస్వామి పలువురు నాయకులు నివాళులర్పించారు. సొసైటీ చైర్మన్ కొమ్మినేని పాండురంగారావు, మాజీ చైర్మన్ కొమ్మినేని కృష్ణమూర్తి, బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలుకూరి రమేష్. కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మాదినేని సతీష్, నున్న రమేష్, తెల్లం నరసింహారావు, బిజెపి మండల అధ్యక్షుడు భూక్య రమేష్, సిరిపురపు ప్రసాద్, పుల్లారావు, గోపాలరావు పలు పార్టీలకు చెందిన నాయకుల, కార్యకర్తలు తమ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.



# 'రాముడు ఇక్కడ... భూములు అక్కడ'!

-ఐదు పంచాయతీలను తెలంగాణకు ఇవ్వాలి
-పోలవరం భద్రాద్రి మనుగడకే ముప్పు
-సీతారామ-సీతమ్మధార ప్రాజెక్టులతో జిల్లాకు సాగునీరు అందించాలి
-ప్రగల్లపల్లి ఎత్తిపోతలకు వెంటనే నిధులు విడుదల చేయాలి
-ఛిద్రమైన వాజేడు-భద్రాచలం రోడ్డుకు మరమ్మతులు చేయాలి
-గోదావరి వరదలకు శాశ్వత పరిష్కారంగా కరకట్టలు నిర్మించాలి
-ఏరియా ఆసుపత్రిలో వైద్యుల ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి
-గిరిజన హక్కుల పరిరక్షణకు ఉద్యమం ఉధృతం చేస్తాం: సాబీర్ పాషా
-సాగునీరు, వరద రక్షణ, గిరిజన హక్కులపై సీపీఐ ప్రజా చైతన్య యాత్రలో డిమాండ్ల వర్షం



భద్రాచలం,ఆగస్టు 7 (ప్రభాతవార్త): రాష్ట్ర విభజన సమయంలో అశాస్త్రీయంగా ఆంధ్రప్రదేశ్‌లో విలీనం చేసిన ఐదు గ్రామపంచాయతీలను వెంటనే తెలంగాణలో కలపాలని సీపీఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా డిమాండ్ చేశారు. ప్రజాచైతన్య యాత్ర రెండో రోజు శుక్రవారం బూర్గంపాడు మండలం సారపాక నుంచి ప్రారంభమైన భద్రాచలం,దుమ్ముగూడెం మీదుగా చర్ల మండలంలోని తిప్పాపురం వరకు కొనసాగింది. మార్గమధ్యంలో ప్రజలు,పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. యాత్ర సందర్భంగా జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా మాట్లాడుతూ భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం తెలంగాణలో ఉండగా, ఆలయానికి చెందిన భూములు, ఆస్తులు ఆంధ్రప్రదేశ్‌లో ఉండటం చారిత్రక, పరిపాలనా, ఆధ్యాత్మికంగా సమంజసం కాదన్నారు. "రాముడు ఇక్కడ... భూములు అక్కడ" అనే పరిస్థితికి కేంద్రం, రెండు రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ముగింపు పలకాలని కోరారు. పోలవరం ప్రాజెక్టు బ్యాక్‌వాటర్ ప్రభావంతో భద్రాద్రి జిల్లాలోని గిరిజన గ్రామాలు, వ్యవసాయ భూములు, అడవులు తీవ్ర ముప్పులో ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల ప్రాణాలు, ఆస్తులను కాపాడేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. జిల్లాలో సాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని సీతారామ, సీతమ్మధార ప్రాజెక్టుల ద్వారా ముందుగా భద్రాద్రి జిల్లాకు నీరు అందించి, అనంతరం ఇతర ప్రాంతాలకు తరలించాలని సూచించారు. అలాగే ఎన్నాళ్లుగానో పెండింగ్‌లో ఉన్న ప్రగల్లపల్లి ఎత్తిపోతల పథకానికి వెంటనే నిధులు విడుదల చేసి పనులు ప్రారంభించాలని కోరారు. గోదావరి వరదలు ప్రతి ఏడాది భద్రాచలం పట్టణంతో పాటు పరిసర గ్రామాలను ముంచెత్తుతున్నప్పటికీ పాలకులు శాశ్వత పరిష్కారంపై నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. నది తీరంలో శాస్త్రీయ ప్రమాణాలతో బలమైన కరకట్టలు నిర్మించి వరద నియంత్రణకు శాశ్వత ప్రణాళిక అమలు చేయాలని డిమాండ్ చేశారు. భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో వైద్యుల కొరత తీవ్రంగా ఉన్నప్పటికీ ఖాళీల భర్తీ జరగకపోవడం దురదృష్టకరమన్నారు. అన్ని విభాగాల్లో వైద్యులను నియమించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. అలాగే తరతరాలుగా సాగు చేస్తున్న గిరిజన రైతులకు పోడు భూముల హక్కు పట్టాలు వెంటనే ఇవ్వాలని, అటవీ హక్కుల చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. వాజేడు నుంచి భద్రాచలం వరకు ఇసుక లారీల రాకపోకలతో ప్రధాన రహదారి పూర్తిగా దెబ్బతిన్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో ఏజెన్సీ రహదారులు శిథిలావస్థకు చేరుకున్నాయని, వెంటనే మరమ్మతులు చేపట్టి ప్రజల ప్రాణాలను రక్షించాలని కోరారు. ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనుల భూములు, సహజ వనరులు, రాజ్యాంగబద్ధ హక్కుల పరిరక్షణ కోసం సీపీఐ ఆధ్వర్యంలో ప్రజలతో కలిసి ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని సాబీర్ పాషా స్పష్టం చేశారు. యాత్రలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, కల్లూరు వెంకటేశ్వరరావు, మూడు గణేష్, జిల్లా నాయకులు పుల్లారెడ్డి, నరాటి ప్రసాద్, మున్నా లక్ష్మీకుమారి, చంద్రగిరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# క్రాంతి విద్యాలయంలో బోనాల వైభవం

-గోరింటాకు సంబరాలతో కళకళలాడిన క్రాంతి విద్యాలయం
-తెలంగాణ సంప్రదాయాలకు అద్దం పట్టిన విద్యార్థులు



భద్రాచలం అర్బన్, ఆగస్టు 7 (ప్రభాతవార్త): భద్రాచలం స్థానిక క్రాంతి విద్యాలయంలో బోనాల పండుగ, ఆషాఢ మాస గోరింటాకు సంబరాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ పానుగంటి సమత శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలు తెలంగాణ సంప్రదాయ వైభవాన్ని ప్రతిబింబించాయి. ఈ సందర్భంగా విద్యార్థినులు సంప్రదాయ వస్త్రధారణలో అందంగా అలంకరించిన బోనాలను తలపై మోసుకొచ్చి అమ్మవారికి సమర్పించారు. ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని గోరింటాకు పెట్టించుకొని ఉత్సాహంగా పాల్గొన్నారు. పాఠశాల ఆవరణ మంతా పండుగ వాతావరణం తో కళకళలాడింది. పోతు రాజు, మహంకాళి, పులివేషం తదితర సాంప్రదాయ వేష ధారణల్లో విద్యార్థులు చేసిన ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వారి వినూత్న ప్రదర్శనలకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చప్పట్లతో అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పానుగంటి సమత శ్రీనివాస్ మాట్లాడుతూ, బోనాల పండుగ తెలంగాణ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసానికి, సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక అని పేర్కొన్నారు. విద్యార్థులు విద్యతో పాటు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను తెలుసుకుని వాటిని భావితరాలకు అందించే బాధ్యత తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెట్టు కిరణ్మయి, పానుగంటి ప్రియాంక, పాఠశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చనిపోయాకా గుర్తుండేలా బతకడమే గొప్ప జీవితం!

**కన్నేటి వెంకన్న సేవలు చిరస్మరణీయం : మంత్రి పొంగులేటి**
**మంగళగూడెంలో విగ్రహావిష్కరణ.. ఘనంగా ద్వితీయ వర్ధంతి**

ప్రభాతవార్త, ఖమ్మం రూరల్ :



ఈ భూమిపై పుట్టిన ప్రతి ఒక్కరూ ఏదో ఒకరోజు మరణించక తప్పదని, అయితే చనిపోయిన తర్వాత కూడా సమాజం తలుచుకునేలా, ప్రజల గుండెల్లో నిలిచిపోయేలా జీవించడమే అత్యున్నతమైన జీవితమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఖమ్మం రూరల్ మండలం మంగళగూడెం గ్రామంలో శుక్రవారం సీనియర్ కాంగ్రెస్ నాయకులు స్వర్గీయ కన్నేటి వెంకన్న రెండో వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన వెంకన్న విగ్రహాన్ని మంత్రి ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. అంతకుముందు గ్రామంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహాన్ని కూడా మంత్రి ఆవిష్కరించారు.

**పదిమందికి మేలు చేయడమే అసలైన సంపాదన :**

మంత్రి పొంగులేటి "మానవ జన్మలో సంపాదించే ఆస్తిపాస్తుల కంటే, నలుగురికి చేసిన సాయం, సంపాదించుకున్న అభిమానమే శాశ్వతంగా నిలిచిపోతుందన్నారు. కన్నేటి వెంకన్న తన జీవితాంతం ప్రజల కోసమే తపించారని కొనియాడారు. ఏ కష్టం వచ్చినా ఖినేనున్నానంటూ(ి) నిలబడ్డారని, అందుకే ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన రూపం విగ్రహమై ఈ ఊరిలో నిలిచిందన్నారు. ఆయన చూపిన సేవా మార్గం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా, నియోజకవర్గ స్థాయి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కన్నేటి వెంకన్న కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# క్విజ్ పోటీలు విద్యార్థుల మేధాశక్తిని పెంపొందిస్తాయి

**ఐటీడీఏ పీవో రాహుల్**

దమ్మపేట రూరల్ ఆగస్ట్ 7 ప్రభాతవార్త




క్విజ్ పోటీలు విద్యార్థులలో దాగి ఉన్న మేధాశక్తిని, జ్ఞాపకశక్తిని పెంపొందిస్తాయని ఐటీడీఏ పీవో రాహుల్ అన్నారు. శుక్రవారం దమ్మపేట మండలం అంకంపాలెంలోని గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ బాలికల పాఠశాలలో క్విజ్ పోటీల నిర్వహణ ఆయన పరిశీలించారు. సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి రాహుల్ మాట్లాడుతూ జనరల్ నాలెడ్జ్ ను పెంపొందించుకోవాలని, దీని ద్వారా ఉపాధ్యాయులు బోధించే పాఠాలు సులభంగా అర్థమవుతాయన్నారు. గిరిజన సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లాలో గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలలో ఆరో తరగతి నుండి పదో తరగతి విద్యార్థిని, విద్యార్థులకు క్విజ్ పోటీలు జరుగుతున్నాయన్నారు. ఈ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారిని పాఠశాల నుండి నలుగురు చొప్పున ఎంపిక చేసి ఈనెల 11వ తేదీ నాడు ఏటిడిఎ పరిధిలో నిర్వహించే క్విజ్ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులను ఎంపిక చేసి ఈనెల 13న ఐటిడిఎ పరిధిలో జరిగే పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఐటిడిఏ పరిధిలో జరిగే క్విజ్ పోటీలలో గెలుపొందిన వారి పాఠశాలలకు మొదటి, రెండు స్థానాలకు నగదు పుష్కరం ఇస్తామని రాహుల్ అన్నారు. క్విజ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థినిలకు బహుమతులను బహుకరించారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, దమ్మపేట తాహసిల్దార్ మద్దినేని మురళి, ఏటీడీవో చంద్రమోహన్, ప్రధానోపాధ్యాయురాలు శారద, డిప్యూటీ వార్డెన్ నాగమణి, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

**-ఆగస్టు 15 నుంచే కొత్త ఆసరా పింఛన్లు**
**-కులం,మతం,రాజకీయాలకు అతీతంగా సంక్షేమం**
**-రూ.7 కోట్లకు పైగా అభివృద్ధి పనులకు మంత్రి పొంగులేటి శంకుస్థాపన**



తిరుమలాయపాలెం, ప్రభాతవార్త ఆగస్టు 7

అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ,సమాచార,పౌర సంబంధాల శాఖమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. తిరుమలాయపాలెం మండలంలో శుక్రవారం పర్యటించిన ఆయన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై కీలక ప్రకటనలు చేశారు. ఆగస్టు 15 నుంచి అర్హులైన ప్రతి లబ్ధిదారునికి కొత్త ఆసరా పింఛన్లు మంజూరు చేస్తామని మంత్రి ప్రకటించారు.సంక్షేమ పథకాల అమలులో అర్హతే ప్రామాణికమని, ఎలాంటి వివక్ష ఉండదన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కులం,మతం, రాజకీయాలకు అతీతంగా అమలవుతోందని, అర్హులైన ప్రతి కుటుంబానికి ఇల్లు అందే వరకు ప్రభుత్వం వెనుకడుగు వేయదని స్పష్టం చేశారు. మొదటి విడతలో 4.5 లక్షలు,రెండో విడతలో 2.5 లక్షలు, హైదరాబాద్‌కు మరో లక్ష ఇళ్లు కలిపి మొత్తం 8 లక్షల ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. త్వరలో రెండో విడత ప్రొసీడింగ్స్ పంపిణీ చేస్తామని, ఇంటి నిర్మాణ పురోగతికి అనుగుణంగా బిల్లులు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తామని తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల కోసం ఎవరూ ఒక్క రూపాయి కూడా చెల్లించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, కొత్త రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని చెప్పారు. రైతులకు రైతు భరోసా కింద ఎకరాకు రూ.6 వేల పెట్టుబడి సాయం, సన్నరకం వరికి క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందిస్తున్నామని వివరించారు. గురుకులాల్లో డైట్ ఛార్జీలను 40 శాతం, కాస్మోటిక్ ఛార్జీలను 200 శాతం పెంచినట్లు తెలిపారు.ఈ సందర్భంగా తిప్పారెడ్డిగూడెం-రాకాసి తండా బీటీ రోడ్డు, రాజారాం-తుమ్మగూడెం బీటీ రోడ్డు, హైదర్ సాయిపేట, పాతర్లపాడు గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణాలతో పాటు మొత్తం రూ.7 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపనలు చేశారు. గ్రామాల అభివృద్ధికి కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసి రోడ్లు, వంతెనలు, ఇతర మౌలిక వసతులు కల్పిస్తున్నామని పేర్కొన్నారు.హైదర్ సాయిపేట గ్రామ పంచాయతీ భవనానికి అవసరమైన స్థలాన్ని స్వచ్ఛందంగా ఇచ్చిన శ్రీనును మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీరాజ్ ఎస్‌ఈ వెంకట్ రెడ్డి, హౌసింగ్ పీడీ శ్రీనివాస్, డీపీవో వినోద్ కుమార్, ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ విల్సన్, ఎంపీడీఓ సిలార్ సాహెబ్, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## నిరుపయోగంగా డంపింగ్ యార్డులు

**వినియోగించుకోని గ్రామపంచాయతీలు**

**లక్షలాది రూపాయలు వృధా**

కారేపల్లి ఆగస్టు 7 ప్రభాతవార్త

కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు స్వచ్ఛభారత్, స్వచ్ఛ తెలంగాణ అంటూ ప్రకటనలు గుప్పిస్తున్నారేతప్ప ఆచరణలో అందుకు విరుద్ధంగా ఉంది లక్షలాది రూపాయల వ్యయంతో నిర్మించిన డంపింగ్ యార్డ్ లో అనేక ప్రాంతాల్లో రేకులు పడిపోవడంతో పాటు కొన్ని ప్రాంతాల్లో ఉపయోగంలోకి రాకుండానే శిథిలావస్థకు చేరుకున్నాయి.. సింగరేణి మండలంలోఏఒక్క గ్రామంలోనూ డంపింగ్ యార్డులు వినియోగం అంతంత మాత్రం గానే ఉండటంతో గ్రామాల్లోని చెత్తా చెదారాలను డంపింగార్డు స్థలం వద్ద, రోడ్ల వెంట పడవేస్తున్నారు. గతంలో ఉపాధి హామీ పథకంలోఒక్కో దంప్ యార్డులకు రూ.2లక్షల చొప్పున ఈజీఎస్ నిధులు వెచ్చించారు. వీటిని వినియోగంలోకి తీసుకురావడంలో ఉదడంతో పూర్తిగా విఫలమవుతుండడంతో నేడు గ్రామ పంచాయితీలలో డంపింగ్ యార్డులు అలంకారప్రాయలుగా మిగిలాయి. పలుచోట్ల నాసిరకంగా కట్టడంతో ఏండ్లు గడవకముందే పగుళ్ల తేలుతున్నాయి. దీంతో అక్కడ పడేస్తున్న చెత్తాచెదారాలతో అయా ప్రాంతాలు కంపుకొడు తున్నాయి. వాస్తవానికి పారిశుధ్య కార్మికుల ద్వారా తడి పొడి చెత్తలను తరలించి సంపద తయారీ కేంద్రాల్లో వేరువేరుగా వాటిని ప్రాసెస్ చేసి వానపాములను వినియోగించి ఎరువును తయారు చేయాల్సి ఉంది. తయారైన ఎరువులను గ్రామాలలోని రైతులకు విక్రయించి వచ్చిన నగదును పంచాయతీ నిర్వహణకు వినియోగించాల్సి ఉంది. సింగరేణి మండలం పాత కమలాపురం గ్రామపంచాయతీలో నిర్మాణం పూర్తి చేసుకున్న డంపింగ్ యార్డు పైకప్పుకు వేసిన రేకులు గాలి దుమారానికి లేచిపోయ నేడు నిరుపయోగంగా మారింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి డంపింగ్ యార్డ్ లను సద్వినియోగం చేసేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలు కీలకం

**జిల్లా కలెక్టర్ అంకిత్**

కొత్తగూడెం, ఆగస్టు 7 ప్రభాతవార్త

సుస్థిర అభివృద్ధి లక్ష్యాల అమలులో జిల్లా, మండల పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలు కీలక పాత్ర పోషిస్తాయని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి జిల్లా, మండల పంచాయతీ అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనపై ఐడీఓసీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన జిల్లా స్థాయి కార్యాచరణ సమావేశంలో ఆయన మాటాడారు. భారత ప్రభుత్వం నిర్దేశించిన 17 సుస్థిర అభివృద్ధి లక్ష్యాల్లో ప్రతి మండలం రెండు లక్ష్యాలను ప్రాధాన్యత అంశాలుగా ఎంపిక చేసి, వాటికి అనుగుణంగా కనీసం 25 శాతం ప్రాజెక్టు ఆధారిత కార్యకలాపాలను మండల అభివృద్ధి ప్రణాళికల్లో తప్పనిసరిగా పొందుపరచాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల అవసరాలకు అనుగుణంగా పేదరిక నిర్మూలన, ఆరోగ్యం, విద్య, తాగునీరు, పారిశుద్ధ్యం, మహిళా సాధికారత, జీవనోపాధి, పచ్చదనం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. గ్రామీణ పర్యాటకం, ఆహార ప్రాసెసింగ్, విలువ ఆధారిత వ్యవసాయం, పశుసంవర్థక అభివృద్ధి, సేంద్రీయ వ్యవసాయం, మహిళా స్వయం సహాయక సంఘాల ఆదాయ వృద్ధి వంటి ప్రాజెక్టులను ప్రణాళికల్లో చేర్చాలని తెలిపారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ఫండ్ కన్వర్జెన్స్ ద్వారా గ్రామాల సమగ్రాభివృద్ధికి కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. నిర్దేశిత గడువులోగా నాణ్యమైన జిల్లా, మండల పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలను సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జెడ్పి సీఈవో నాగలక్ష్మి, జిల్లా ప్రణాళిక అధికారి సునీత, జిల్లా పంచాయతీ అధికారి అనూష, మిషన్ భగీరథ ఈఈ తిరుమలేష్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అధ్వాన్నంగా మారిన పారిశుధ్యం



**కొత్త కమలాపురంలో పట్టించుకోని పంచాయతీ**
**మురికి నీటిపైనే దోమలు స్వైర విహారం**
**డ్రైనేజీలు లేక రహదారి మార్గం పైనే వరద నీరు**



కారేపల్లి ఆగస్టు 7 ప్రభాతవార్త

రహదారి మార్గం పైనే వరద నీరు నిలవ ఉండటంతో పాటు కొన్ని రహదారులు బురదమయం కావడంతో పాటు మురికి నీరు పై దోమలు స్వైర విహారం చేస్తున్న పట్టించుకోని గ్రామపంచాయతీ తో స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్న తీరుకు నిదర్శనం. సింగరేణి మండలం కొత్త కమలాపురం గ్రామంలో పారిశుధ్యం పడకేసింది. రహదారి మార్గం పైనే మట్టి కుప్పలు పరిసరాలలో పెంట కుప్పలు ఉన్న వాటిని తొలగించకపోవడంతో ప్రజలు ఇబ్బందుల పాలవుతున్నారు. పంచాయతీ కార్యాలయానికి కొద్ది దూరంలోనే రహదారి మార్గాల ప్రక్కన పచ్చగా పాకురు పట్టిన ఇంతవరకు బ్లీచింగ్ పౌడర్ చల్లకపోవడం విస్మయం కలిగిస్తుంది. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాల్సిన గ్రామపంచాయతీ పట్టించుకోకపోవడం విచారకరం. చిన్న వర్షం ముసురు అలుముకున్న రహదారులు బురదమయం కావడం పరిపాటయింది. ప్రధానంగా ఈ గ్రామంలో డ్రైనేజ్ వ్యవస్థ లేకపోవడం తో ప్రధాన రహదారి మార్గాలపైనే వరద నీరు నిలిచిపోతుంది. గత రెండు మూడు రోజులుగా వర్షం పడుతున్న క్రమంలో రహదారులు అధ్వానంగా మారాయి. ఇప్పటికైనా గ్రామపంచాయతీ పాలకవర్గం స్పందించి పారిశుధ్య పనులు చేపట్టడంతో పాటు బ్లీచింగ్ పౌడర్ దోమల దోమల నివారణ మందులు స్ప్రే చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. దీనికి సంబంధించి పంచాయతీ కార్యదర్శి నరసింహారావును వివరణ అడగ్గా బ్లీచింగ్ పౌడర్ చల్లుదామని అనుకునేసరికి వర్షం వచ్చిందని సమాధానం చెప్పడం కొసమెరుపు.

## జిల్లా జనగణన హ్యాండ్‌బుక్ అత్యంత ప్రామాణికంగా రూపొందించాలి

**జనగణన సంచాలకులు భారతి హోళీ కేరి**

కొత్తగూడెం, ఆగస్టు 7 ప్రభాతవార్త



జిల్లా జనగణన హ్యాండ్‌బుక్ (డీసీహెచ్‌బీ)ను అత్యంత ప్రామాణికంగా, ఖచ్చితత్వంతో రూపొందించాలని జనగణన సంచాలకులు భారతి హోళీ కేరి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. హైదరాబాద్ నుంచి శుక్రవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ అంకిత్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్‌తో కలిసి పాల్గొన్నారు. తెలంగాణలో తొలిసారిగా ప్రతి జిల్లాకు ప్రత్యేక జనగణన హ్యాండ్‌బుక్ రూపొందిస్తున్నట్లు ఆమె తెలిపారు. జనాభా, సామాజిక, ఆర్థిక, పరిపాలనా, మౌలిక వసతులకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని ఇందులో పొందుపరచనున్నట్లు చెప్పారు. ఈ హ్యాండ్‌బుక్ ప్రభుత్వ విధానాల రూపకల్పన, అభివృద్ధి ప్రణాళికలు, పరిశోధనలకు ప్రామాణిక ఆధారంగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఆగస్టు 10 నుంచి 21 వరకు అన్ని శాఖల నుంచి సమాచార సేకరణ, ఆగస్టు 22 నుంచి సెప్టెంబర్ 8 వరకు నమోదు, పరిశీలన, సెప్టెంబర్ 9 నుంచి అక్టోబర్ 8 వరకు ధృవీకరణ ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. ప్రతి సమాచారం అధికారిక రికార్డుల ఆధారంగా, ఖచ్చితత్వం, సంపూర్ణత, ఏకరూపతతో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు అన్ని శాఖల నుంచి సమాచారాన్ని సేకరించి, పూర్తిస్థాయిలో ధృవీకరించిన అనంతరం నిర్దేశిత గడువులో జిల్లా జనగణన హ్యాండ్‌బుక్‌ను రాష్ట్ర జనగణన కార్యాలయానికి పంపిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పి సీఈవో నాగలక్ష్మి, ప్రణాళికాధికారి సునీత, జిల్లా పంచాయతీ అధికారి అనూష సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పత్రికా సమావేశాలు కాదు.. రైతుల పైసలు చెల్లించండి.

**తక్షణమే 22 లక్షలు రికవరీ చేయాలి.**
**మెజారిటీ సభ్యుల ఆమోదం లేకుండా డాక్యుమెంట్లు ఇవ్వద్దు**
**అధ్యక్షుని తక్షణమే పదవి నుంచితొలగించాలి.**
**నెల్లిపాక సొసైటీ మెజారిటీ డైరెక్టర్ల తీర్మానం**



అశ్వాపురం,ప్రభాతవార్త, ఆగస్టు 07: నెల్లిపాక సొసైటీ లో జరిగిన అవకతవకలకు సంబంధించి బాధ్యులు తక్షణమే రైతుల సొమ్మును సహకార సంఘానికి జమ చేయాలని నెల్లిపాక సొసైటీ మెజార్టీ డైరెక్టర్లు ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ మేరకు నెల్లిపాక సహకార సంఘం కార్యాలయంలో సంఘ ఉపాధ్యక్షుడు కమటం సురేష్ ఆధ్వర్యంలో సంఘంలోని మెజారిటీ డైరెక్టర్లు పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘ అధ్యక్షుడైన తుక్కాని మధుసూదన్ రెడ్డి సుమారు 20 లక్షల రూపాయల రైతుల సొమ్మును దుర్వినియోగం చేసినట్లు, అదే క్రమంలో సస్పెన్షన్ సీఈవో రామారావు 1,70,000 రూపాయలను దుర్వినియోగం చేసినట్లు జిల్లా సహకార అధికారి సర్చార్జి నోటీసులు జారీ చేశారని, తక్షణమే సర్చార్జి నోటీసుల ప్రకారం అధ్యక్షుడు మాజీ సీఈవో సంయుక్తంగా 22 లక్షల రూపాయల రైతుల సొమ్మును సంఘంలో జమ చేయాలని వారు డిమాండ్ చేశారు. సంఘ అధ్యక్షుడుగా ఉంటూ రైతుల సొమ్మును తన స్వప్రయోజనాలకు వాడుకున్న అధ్యక్షుడు తుక్కాని మధుసూదన్ రెడ్డికి అధ్యక్షుడిగా కొనసాగే అర్హత లేదని, సొమ్మును సంఘానికి జమ చేసి తక్షణమే రాజీనామా చేయాలని, అధికారులు అతనిని పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. నేరం నిరూపణ అయిన తర్వాత ఇంకా పత్రికా సమావేశాలు ఎందుకని ముందు సంఘానికి పైసలు కట్టాలని, పైసలు కట్టకుండా స్థానిక శాసనసభ్యుల చుట్టూ మంత్రుల చుట్టూ తిరుగుతూ పైరవీలు చేసుకుంటున్నాడని దుయ్యబట్టారు. రైతుల సొమ్మును సంఘమునకు జమ చేసిన తర్వాత రాజీనామా చేసి తనపై విచారణ చేయించుకోవాలన్నారు. కళ్ళ ముందు నేర నిరూపణ అయితే నేను నిర్దోషిని అని, మాయమాటలు ఎందుకని, గడచిన నాలుగు సంవత్సరాలు ఇలాగే మభ్య పెట్టారని వారు అన్నారు. సంఘంలో మెజారిటీ సభ్యుల తీర్మానం లేకుండా సంఘ అధికారులు ఎటువంటి డాక్యుమెంట్ను కూడా వారికి ఇవ్వవద్దని, ఈ విధంగా మీరు ఇచ్చినట్లయితే అతను చేసే దుర్వినియోగానికి మీరు కూడా బాధ్యులు కావాల్సి ఉంటుందని హెచ్చరించారు. రైతుల సొమ్ము కాజేసిన ఘనున్ని సంఘ అధ్యక్షుడుగా కాకుండా సాధారణ సభ్యుడు గానే పరిగణించాలని సూచించారు. అంతేకాకుండా కోర్టులు కేసులు అంటూ సంఘానికి చేసింది ఏమీ లేకపోగా 20 లక్షల రూపాయలను వృధాగా ఖర్చు చేశారని, ఈ విషయం కూడా మా దృష్టికి వచ్చిందని, సంఘ బైలా ప్రకారం సంఘంలోని రైతుల సొమ్మును ఎటువంటి కేసులకు కోర్టులకు ఖర్చు చేయవద్దని ఉందని కానీ తన ఇష్టానుసారం ఒంటెద్దు పోకడలతో చేశారని దానికి కూడా లెక్క చెప్పాలని వారు అన్నారు. మంత్రులు శాసనసభ్యులు నా పక్కన ఉన్నారని, నేను ఏమి చేసినా చెల్లుతుంది అని అనుకుంటే పొరపాటని, ఈ విషయంపై మంత్రులు కూడా ఆలోచించాలని, దుర్వినియోగం అయింది రైతుల సొమ్మని ఎవరి జేబులోది కాదని, తక్షణమే ఆ సొమ్మును కక్కించి సంఘంలో జమ చేపియ్యాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘంలోని 9 మంది డైరెక్టర్లలో మెజారిటీ డైరెక్టర్లు ఐదుగురు కమటం సురేష్, కాసరబాద సందీప్, సోమ వెంకటరెడ్డి, మంద నాగమ్మ, తైదల నరసింహ తదితరులు పాల్గొన్నారు

## ఆరోగ్యశ్రీకి పునాది ఎమ్మార్పీఎస్ పోరాటమే



అశ్వాపురం,ప్రభాతవార్త, ఆగస్టు 07 అశ్వాపురం మండలంలోని ఎస్సీ కాలనీలో శుక్రవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చేసిన సామాజిక సేవలను నాయకులు గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు ఇసంపల్లి కృష్ణ మాదిగ మాట్లాడుతూ, పేద కుటుంబాలకు చెందిన చిన్నారుల గుండెజబ్బుల చికిత్స కోసం మందకృష్ణ మాదిగ చేసిన ఉద్యమమే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆరోగ్యశ్రీ పథకానికి పునాదిగా నిలిచిందని అన్నారు. ఆయన పోరాట ఫలితంగానే నేడు వేలాది మంది పేద చిన్నారులకు ఉచిత గుండె ఆపరేషన్లు జరిగాయని పేర్కొన్నారు. అనంతరం అదే స్ఫూర్తితో ఆరోగ్యశ్రీ, తర్వాత దేశవ్యాప్తంగా ఆయుష్మాన్ భారత్ వంటి ఉచిత వైద్య పథకాలు అమల్లోకి వచ్చాయని తెలిపారు. మందకృష్ణ మాదిగ కేవలం ఉద్యమ నాయకుడే కాకుండా పేదల ఆరోగ్య హక్కుల కోసం పోరాడిన గొప్ప సామాజిక సంస్కర్త అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మిరియాల బాలకృష్ణ మాదిగ, గద్దల నవీన్ మాదిగ, కొమ్ము వెంకన్న మాదిగ, కాళ్ల సతీష్ మాదిగ, ఈతలపాటి సాయికిరణ్ మాదిగ, ఇసంపల్లి నాగేశ్వరరావు మాదిగతదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ప్రాణాలతో చెలగాటం వద్దు.

**అడ్డుగా ఉన్న ఇంటిని తొలగించాలి**



అశ్వాపురం,ప్రభాతవార్త, ఆగస్టు 07: ప్రజల ప్రాణాల కంటే ఓ వ్యక్తి ఇల్లు ముఖ్యమా అంటూ బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు గద్దల రామకృష్ణ అధికారుల తీరుపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అశ్వాపురం మండల కేంద్రం నుంచి వయా గొందిగూడెం, తుమ్మలచెరువు మీదుగా మొండికుంట వైపు వెళ్లే రహదారి విస్తరణ పనుల్లో భాగంగా ఆయుర్వేద హాస్పిటల్ సమీపంలోని మూలమలుపు వద్ద ప్రమాదాలకు కారణమవుతున్న ఇంటిని వెంటనే తొలగించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం దళిత, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల యువజన అధ్యక్షుడు రామకృష్ణ మాట్లాడుతూ ఆర్ అండ్ బీ అధికారులు, గ్రామపంచాయితి వారు, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజల బాగు కోసం, ఎవరికీ అన్యాయం చేయకుండా అడ్డుగా ఉన్న ఇంటి వారికి కూడా న్యాయబద్ధం గా నష్ట పరిహారం ఇచ్చి తప్పనిసరిగా రోడ్ వెడల్పు చేసి ప్రజలకు ఉపయోగం లోనికి తీసుకొని రావాలని, మూలమలుపు వద్ద రహదారి ఇరుకుగా ఉండటంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక వాహనదారులు, ప్రజలు నిత్యం భయాందోళనలతో ప్రయాణించాల్సి న దుస్థితి నెలకొందన్నారు. ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కాదని, ప్రమాదం జరగకముందే అధికారులు మేల్కొని తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ నిధులతో చేపడుతున్న రోడ్డు విస్తరణ పనులను ఒక్క ఇంటి కారణంగా నిలిపివేయడం సరికాదన్నారు. ప్రజల రాకపోకలకు, వాహనదారుల భద్రతకు ఆటంకంగా మారిన నిర్మాణాన్ని తొలగించి వారికి తగిన నష్ట పరిహారం అందించి రహదారి పనులను తక్షణమే పూర్తి చేయాలని, అధికారులు ఇప్పటికైనా నిర్లక్ష్యాన్ని వీడి స్పందించకపోతే ప్రజల తరఫున మరింత పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టాల్సి వస్తుందని గద్దల రామకృష్ణ హెచ్చరించారు. ప్రమాదం జరిగి ప్రాణాలు పోయిన తర్వాత పరామర్శలు చేయడం కాదని, ముందే రక్షణ చర్యలు తీసుకుని ప్రాణాలను కాపాడాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో దళిత, ప్రజా సంఘాల నాయకులు మేకల భాస్కర్, మడిపల్లి రమేష్, మడిపల్లి రమణయ్య, అరసవిల్లి పవన్, నరేష్ వరప్రసాద్, నాగేష్, కందుల సాయి రాము తదితరులు పాల్గొన్నారు.

## దోషుల నుండి రైతుల సొమ్మును వెంటనే రికవరీ చేయాలి.

అశ్వాపురం, ప్రభాతవార్త, ఆగస్టు 07: నెల్లిపాక సొసైటీలో జరిగిన అవకతవకలలో దోషుల నుండి రైతుల సొమ్మును వెంటనే రికవరీ చేయాలని తెలంగాణ రైతు సంఘం నాయకులు స్వర్గం బాల నరసయ్య అన్నారు. శుక్రవారం మల్లెల మడుగు గ్రామంలోని రైతు సంఘం సీనియర్ నాయకులు స్వర్గం బాల నర్సయ్య ఇంటిదగ్గర నెల్లిపాక సొసైటీలో జరిగిన అవినీతిపై మాట్లాడుతూ నెల్లిపాక సహకార సంఘంలో జరిగిన అవకతవకలపై విచారణ చేసి దోషులుగా తేలిన వారిని వారి ద్వారా రికవరీ చేయవలసిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. త్వరలోఅఖిలపక్షం ఏర్పాటు చేసి సంఘంలో జరిగిన అవకతవకలపై త్వరలో అఖిలపక్ష నాయకులతో సమావేశం నిర్వహించి దోషులుగా తేలిన వారిపై తగు చర్య తీసుకొనుటకు కలెక్టర్ ను కలుస్తామని బాల నరసయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షులు బద్దం శంబిరెడ్డి, రైతుసంఘం నాయకులు గొడుగు వెంకన్న, స్వర్గం వీర రాఘవులు, మల్లెల మడుగు సిపిఎం పార్టీ గ్రామ కార్యదర్శి దండిరాములు తదితరులు పాల్గొన్నారు






## పాఠశాలకు మిషన్ భగీరథ నీటి కనెక్షన్.

పినపాక, ప్రభాత వార్త, ఆగష్టు 07.



విద్యార్థులకు తాగునీటి ఇబ్బందులు లేకుండా ఉండేలా జగ్గారం గ్రామపంచాయతీ పరిధిలోని అంగన్వాడి పాఠశాలకు మిషన్ భగీరథ తో త్రాగునీటి కనెక్షన్ అందించామని జగ్గారం గ్రామ సర్పంచ్ సుహాసిని తెలిపారు. పాఠశాలలో తాగునీటి సమస్య ఉన్నట్లు సమాచారం అందగానే వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో సమన్వయంతో సమస్యను పరిష్కరించామన్నారు. గ్రామపంచాయతీ పరిధిలో ప్రజలకు ఎదురయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి తక్షణమే పరిష్కరించేందుకు కృషి చేస్తామని సుహాసిని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు గ్రామపంచాయతీ నిరంతరం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

## పోలీస్ స్టేషన్‌లో అసోసియేషన్ ఎన్నికల సందడి.

అశ్వాపురం,ప్రభాతవార్త, ఆగస్టు 07:



పోలీస్ అసోసియేషన్ ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం అశ్వాపురం పోలీస్ స్టేషన్‌లో ఎన్నికల సందడి నెలకొంది. ప్రజాస్వామ్య ప్రక్రియలో నిర్వహించారు. స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది ప్రజాస్వామ్య పద్ధతిలో తమ ఓటు హక్కును వినియోగించుకుని సర్కిల్ స్థాయి ప్రతినిధి కి ఓటింగ్ వేశారు. ఎన్నికల ప్రక్రియ క్రమశిక్షణతో, పారదర్శకంగా సాగగా సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. సర్కిల్ స్థాయిలో ఎన్నికైన ప్రతినిధులు అనంతరం జిల్లా స్థాయి పోలీస్ అసోసియేషన్ ప్రతినిధుల ఎన్నికలో తమ ఓటు హక్కును వినియోగించి జిల్లా నాయకత్వాన్ని ఎన్నుకోనున్నారు.

## విద్యా వనరుల కేంద్రంపై పడిన చెట్టు తొలగింపు.

అశ్వాపురం,ప్రభాతవార్త, ఆగస్టు 07:



మండల కేంద్రంలోని స్థానిక విద్యా వనరుల కేంద్రం (ఎం ఆర్ సి) కార్యాలయం భవనంపై ఎన్నో ఏళ్లుగా పడి ఉన్న తుమ్మ చెట్టును పంచాయతీ సిబ్బందితో కలిసి శుక్రవారం పూర్తిగా తొలగించారు. గత కొంతకాలంగా ఆ తుమ్మ చెట్టు కొమ్మలు భవనం పై పేరుకుపోయి, రాలిన ఆకులతో నిండిపోవడం వల్ల వర్షపు నీరు నిలిచిపోయి స్లాబ్ పాడవుతూ వచ్చింది. దీనివల్ల నీరు కిందకి కారి ఆఫీసులోని కంప్యూటర్లు, ఇతర విద్యా సంబంధిత రికార్డులు పాడవుతున్నాయని మండల విద్యాధికారి గారు ఆందోళన వ్యక్తం చేస్తూ భవన రక్షణ మరియు విద్యుత్ ఉపకరణాల భద్రత దృష్ట్యా ఆ చెట్టును వెంటనే తొలగించాలని స్థానిక సర్పంచ్ కోర్స కృష్ణ ను కోరడంతో తక్షణమే స్పందించిన సర్పంచ్ గ్రామ పంచాయతీ సిబ్బంది చెట్లు కట్ చేసే యంత్రంతో సమాయత్తం చేసి, శుక్రవారం ఆ చెట్టును పూర్తిగా నరికి వేయించడమే కాకుండా, భవనం డాబాపై ఉన్న చెత్తాచెదారం మొత్తాన్ని శుభ్రం చేపించారు. సమస్యను తెలపగానే ఏమాత్రం ఆలస్యం చేయకుండా, వెంటనే స్పందించి పరిష్కరించిన సర్పంచ్ కోర్స కృష్ణ కు పంచాయతీ సిబ్బందికి ఎంఈఓ వీరస్వామి కృతజ్ఞతలు తెలిపారు.



# సీతారామ ప్రాజెక్టు సీతమ్మధార ద్వారా స్థానిక భూములకు సాగునీరు ఇవ్వాలి

## సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే షాబీర్ పాషా

**చర్ల, ఆగస్టు 7,( ప్రభాతవార్త )**

సీతారామ ప్రాజెక్టు సీతమ్మ సాగర్ ద్వారా స్థానిక రైతుల భూములకు సాగునీరు అందించేలా చర్యలు చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కే సాబీర్ పాషా అన్నారు. జరూరి బద్దలావ్ నినాదంతో చేపట్టిన ప్రజా చైతన్య యాత్ర శుక్రవారం చర్ల మండలానికి చేరుకుంది, ఈ సందర్భంగా సిపిఐ శ్రేణులు అడుగు అడుగున ఘనస్వాగతం పలికారు. బస్టాండ్ సెంటర్ లోని పెట్రోల్ బంక్ వరకు ప్రదర్శన సాగింది.సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అడ్డగర్ల తాతాజీ అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ప్రాజెక్టుల నిర్మాణంలో భూములు కోల్పోయిన నిర్వాసితులకు తగిన నష్టపరిహారం చెల్లించి, పునరావాసం కల్పించాలని డిమాండ్ చేశారు.ఒడ్డిపేట వద్ద చెక్‌డ్యాం నిర్మించి ఆయకట్టుకు సాగునీరు అందించాలని, దశాబ్దాల క్రితమే వలస వచ్చిన ఆదివాసీల పిల్లలకు కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలని కోరారు. పోడు భూములకు పట్టాలు మంజూరు చేసి గిరిజన రైతాంగానికి మేలు చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీలన్నింటినీ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసి విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని, ప్రజా సమస్యలను నిరక్ష ్యం చేస్తే ప్రజల తరఫున ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్య క్రమం లో నాయకులు ముత్యాల విశ్వనాథం కల్లూరు వెంకటేశ్వరరావు నరాటి ప్రసాద్ చంద్రగిరి శ్రీనివాసరావు కంచర్ల జమలయ్య మున్నా లక్ష్మి కుమారి మువ్వ వెంకటేశ్వరరావు,కొత్తగూడెం మేయర్ మూడ్ గణేష్ ,జిల్లా కార్యవర్గ సభ్యులు పుల్లా రెడ్డి చంద్రగిరి శ్రీనివాస్ రావు కంచర్ల జమలయ్య,యు.రాహుల్,ఎస్ కె పాహింవపేరాల శ్రీనివాస్ కిలిమి ఎల్లారెడ్డి,బొల్లోజు వేణు సి పి ఐ మండల కార్యదర్శి నూప పోతయ్య నూప తిరుపతి పాల్వంచ రామారావు,లఆంద్రు వామనరావు కోటి ముత్యాల రావు కోడిరెక్కల రాజారావు తాటిపూడి రమేష్ అమరవాది శంకర్ తదితరులు పాల్గొన్నారు

# పేపర్ కొటేషన్లతో రూ.600 కోట్ల డీపీఆర్ అప్పగింతపై వివరణ ఇవ్వాలి

## విలేకరుల సమావేశంలో కార్పొరేటర్లు

**కొత్తగూడెం కార్పొరేషన్, ఆగస్టు 7 ప్రభాతవార్త:**

కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధి పేరుతో రూ.600 కోట్ల అప్పులు తీసుకురావాలని ప్రభుత్వం యోచిస్తోందని, ఇందుకోసం కార్పొరేషన్‌ను సెంట్రల్ బ్యాంకులో తాకట్టు పెట్టే పరిస్థితి తీసుకువస్తున్నారని బిఆరెస్ నేత భీమా శ్రీధర్, స్వతంత్ర, బీఆర్ఎస్ కార్పొరేటర్లు దుర్గాప్రసాద్, బీమా శ్రీవల్లి ఆరోపించారు. శుక్రవారం కూలీలైన్‌లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బీమా శ్రీధర్ నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... "సీపీఐ కాంగ్రెస్‌కు మిత్రపక్షమా.. లేక ప్రతిపక్షమా?" అని ప్రశ్నిస్తూ, ప్రజా ప్రయోజనాలకు విరుద్ధమైన నిర్ణయాలను వెంటనే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. రూ.600 కోట్ల ప్రాజెక్టుకు 1.6 శాతం మేర డీపీఆర్ తయారీ ఫీజును స్టార్ట్ అలెన్ అథారిటీ కంపెనీకి ఏ విధానంలో కట్టబెట్టారో, టెండర్ ప్రక్రియను ఎందుకు అనుసరించలేదో అధికారులు వెల్లడించాలని ఆయన కోరారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా ఈప్రొక్యూర్మెంట్ ద్వారా టెండర్లు నిర్వహించాల్సిన చోట పేపర్ కొటేషన్లతో పనులు అప్పగించడం అనుమానాలకు తావిస్తోందని పేర్కొన్నారు. రూ.9.6 కోట్ల డీపీఆర్ ను వెంటను రద్దు చేయాలని, అభివృద్ధి పేరుతో అప్పుల భారం ప్రజలపై వేయవద్దని అన్నారు. కొత్తగూడెం కార్పొరేషన్ను సెంట్రల్ బ్యాంకులో తాకట్టుపెట్టి 300 కోట్లు అప్పు తీసుకురావడం ఎవరి సొమ్మని ఆయన నిలదీశారు. ఎందుకు ఇలా ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ప్రజలపై ఆర్థిక భారం పడేందుకు ఎవరు ఈ నిర్ణయం తీసుకోమని చెప్పారని నిలదీశారు. అప్పులు తీసుకొస్తే మన పైన అదనపు భారం పడుతుందని, ప్రస్తుత ప్రభుత్వం అభివృద్ధి చేయమంటే గతంలోని అప్పులకు వడ్డీల చెల్లిస్తున్నామని ఇక అభివృద్ధి ఎలా చేస్తామని చెప్పున్న విషయం ప్రజలందరికీ తెలుసు అని ఒక కార్పొరేషన్ అభివృద్ధికి కొత్తగా

# పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం



**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 07:**

మణుగూరు మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో 11వ జాతీయ చేనేత దినోత్సవాన్ని శుక్రవారం పద్మశాలి భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం కార్యదర్శి, మండల అధ్యక్షులు డాక్టర్ దుస్సా సమ్మయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 1905 ఆగస్టు 7న ప్రారంభమైన స్వదేశీ ఉద్యమ స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం 2015 నుండి ప్రతి ఏటా ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవాన్ని నిర్వహిస్తోందని తెలిపారు. ఆధునిక కాలంలో సంప్రదాయ కులవృత్తులను పరిరక్షించడం అందరి బాధ్యత అని, ప్రభుత్వాలు చేనేత కార్మికుల సంక్షేమానికి మరింతగా తోడ్పడాలని కోరారు. ప్రతి ఒక్కరూ వారంలో కనీసం ఒకరోజైనా చేనేత వస్త్రాలు ధరించి చేనేత రంగానికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి కోట శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ రుద్ర నాగరాజు, గౌరవ అధ్యక్షులు కొరివి బసవయ్య, తుమ్మ లక్ష్మీనారాయణ, నాయకులు కుర్రి నరసింహారావు, వెన్నం వెంకట్రావు, సిరిపురం కోటేశ్వరరావు, గంగిశెట్టి శ్రీనివాసరావు, దాసరి విశ్వేశం, తాటి సత్యనారాయణ, దాసరి అనిల్ కుమార్, వెనగాల వెంకటేశ్వర్లు, భోగ గోపి తదితర పద్మశాలి కుల బాంధవులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 9న ఆదివాసీ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి



**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 07:**

ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 9న మణుగూరులోని హనుమాన్ టెంపుల్ ప్రాంగణంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్, ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే వేడుకల ను జయప్రదం చేయాలని పరిషత్ డివిజన్ అధ్యక్షుడు సోలం హరి శంకర్ పిలుపునిచ్చారు. మణుగూరులో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలు, హక్కులు, ఆత్మగౌరవాన్ని చాటేలా ప్రతీ గూడెంలో పచ్చజెండా ఎగురవేయాలన్నారు. మండలంలోని ప్రజలు, యువత, మహిళలు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు ఈ వేడుకల్లో పెద్ద సంఖ్యలో పాల్గొని ఆదివాసీల ఐక్యతను చాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు తుర్రం రవి కుమార్, చందా రామక్రిష్ణ, మడకం ప్రసాద్, కొంద్రు నాగేందర్, గొగ్గల కోటేశ్, సోలం కుమార్ స్వామి, పడిగ వీరభద్ర తదితరులు పాల్గొన్నారు

# శాకంబరి అవతారంలో కనకదుర్గ అమ్మవారు

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 07:**



అశోక్ నగర్‌లోని శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో శుక్రవారం శాకంబరి అలంకరణ వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అమ్మవారిని వివిధ రకాల కూరగాయలు, పండ్లు, ఆకుకూరలు, పుష్పాలతో కన్నులపండువగా అలంకరించారు. వేదమంత్రోచ్చారణల మధ్య అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి దివ్య దర్శనం చేసుకున్నారు. సకల జీవరాశులకు ఆహారాన్ని అందించే శాకంబరి దేవిని దర్శించుకోవడం ఎంతో పుణ్యప్రదమని ఆలయ అర్చకులు కళ్యాణ్ స్వామి తెలిపారు.




# విద్యార్థుల కు నాణ్యమైన విద్యే ధ్యేయం మణుగూరు ఏరియాలో పర్యటించిన జీ ఎం (ఎడ్యుకేషన్ ) రాజేంద్ర ప్రసాద్

**మణుగూరు, ప్రభాత వార్త, ఆగస్టు 07:**



సింగరేణి విద్యాసంస్థల (ఎస్ సీ ఈ ఎస్ ) జనరల్ మేనేజర్ (ఎడ్యుకేషన్)గా ఇటీవల పదవీ బాధ్యతలు స్వీకరించిన శ్రీ రాజేంద్ర ప్రసాద్ శుక్రవారం తొలిసారిగా మణుగూరు ఏరియాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ జీఎం కార్యాలయంలో ఆయనకు ఆత్మీయ స్వాగతం పలికి, శాలువాతో ఘనంగా సన్మానించారు.

అనంతరం ఏరియాలోని విద్యాసంస్థల అభివృద్ధి, విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు, నాణ్యమైన విద్యాబోధన అందించేందుకు చేపట్టాల్సిన చర్యలపై అధికారులతో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జీఎం డి. వెంకటరామారావు, ఏజీఎంలు ఎస్. రమేష్, సీహెచ్. రాంబాబు, అధికారులు వి. మదన్ నాయక్, జి. శివ ప్రసాద్, ఎల్. దయాకర్, టి. శ్రీకాంత్, నాగేశ్వరరావు, రామన్ పాఠక్, జే. శ్రీనివాస్ రావు, పి. రమేష్, సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరు ఏరియాలో ఉత్సాహంగా గోరింటాకు పోటీలు



**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 07:**

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ మణుగూరు ఏరియాలోని బంగ్లాస్ ఏరియా ఇల్లందు లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం లేడీస్ క్లబ్ సభ్యులకు గోరింటాకు పోటీలు అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సేవా ప్రెసిడెంట్ దుర్గం



సుమతీ హాజరై మాట్లాడారు. ఆషాఢ మాసం సందర్భంగా మన సంస్కృతీ సాంప్రదాయాలను ప్రతిబింబించేలా నిర్వహించిన ఈ పోటీలకు సభ్యుల నుంచి విశేష స్పందన లభించిందని ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం పోటీలలో ప్రతిభ కనబరిచిన విజేతలకు, పాల్గొన్న సభ్యులకు ఆమె బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో లేడీస్ క్లబ్ సెక్రెటరీ సౌమ్య శివ, హరిత, లక్ష్మి, సరిత, లలిత తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజా అవసరాలే ప్రాధాన్యంగా అభివృద్ధి పనులు: ఎమ్మెల్యే జారె

**దమ్మపేట, ఆగస్టు 7 ప్రభాతవార్త:**



ప్రజా అవసరాలే ప్రాధాన్యంగా అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నట్లు అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని పార్కలగండి పంచాయతీ పరిధిలోని కొత్తూరు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. సొంత ఇల్లు లేని అనేక కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి చేకూరేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. అనంతరం దమ్మపేట తహశీల్దార్ కార్యాలయంలో బోర్‌వెల్‌ను ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. వివిధ పనుల కోసం ప్రతిరోజూ కార్యాలయానికి వచ్చే ప్రజలకు మంచినీటి అవసరాలు తీరనున్నాయని అన్నారు. అదేవిధంగా కార్యాలయానికి వచ్చే ప్రజలు సందర్శకుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని మహిళాశక్తి క్యాంటీను, మరుగుదొడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే సామాన్య ప్రజలకు కనీస సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వన మహోత్సవంలో భాగంగా పలు చోట్ల మొక్కలు నాటారు మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షి ంచడం ప్రతి ఒక్కరి బాధ్యతని అన్నారు. వనమహోత్సవం లాంటి కార్యక్రమాల ద్వారా గ్రామాలు పట్టణాల్లో పచ్చదనం పెంచడం పర్యావ ణాన్ని కాపాడటంతో పాటు భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చని పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన పనులను గుర్తించి వాటిని దశలవారీగా పూర్తి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రజాప్రతినిధులు అధికారులు ప్రజల సహకారంతో ముందుకు సాగుతామని అన్నారు. ఈ కార్యక్రమాల్లో ట్రైనింగ్ కలెక్టరు. దమ్మపేట తహశీల్దార్ మురళి, స్థానిక సర్పంచ్‌లు, కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల నాయకులు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.




## పింఛన్ దరఖాస్తుల స్వీకరణ

**దమ్మపేట రూరల్ ఆగస్టు 7 ప్రభాతవార్త :**



వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగులు, గీత కార్మికులు, నేత కార్మికులు, ఫైల్ ఏరియా వ్యాధిగ్రస్తులు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో రవీందర్ రెడ్డి తెలిపారు. ఫించను దరఖాస్తులను పంచాయతీ కార్యదర్శులకు అందజేయాలన్నారు. వితంతు పింఛను దరఖాస్తు చేసుకునేవారు 18 సంవత్సరాలు వయసు ఉండి భర్త మరణ ధ్రువీకరణ పత్రము,ఒంటరి మహిళ కు విడాకుల పత్రం, లేదా ఎమ్మార్వో ధ్రువీకరణ, వికలాంగుల పింఛన్ దారులకు వయసుతో సంబంధం లేదని 40 శాతం వికలాంగత్వం, 50!! చెవిటి, గీత కార్మికులకు 50 సంవత్సరాలు వయస్సు, గీత కార్మిక సొసైటీ సర్టిఫికెట్ కలిగి ఉండాలని, నేత కార్మికులకు హ్యాండ్లూమ్ డిపార్ట్మెంట్ సర్టిఫికెట్ కలిగి ఉండాలని ఈ పింఛన్ కొరకు దరఖాస్తు చేసుకునే ప్రతి ఒక్కరికి రూ: లక్ష యాభై వేలు ఆదాయం,3, ఎకరాలు తరి, మెరక 7.5 ఎకరాలు మించి ఉండకూడదు అన్నారు. దరఖాస్తు నమూనా కొరకు పంచాయతీ కార్యదర్శులను సంప్రదించాలని, దరఖాస్తును మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి ద్వారా ఆన్లైన్ చేయబడుతుందన్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలన చేసిన తర్వాత అర్హులకు పింఛన్లు మంజూరు చేయబడతాయని ఎంపీడీవో రవీంద్రరెడ్డి తెలియజేశారు.

## తాటి చొరవతో పెదవాగు ప్రాజెక్టు గేట్లు దించిన అధికారులు

**అశ్వారావుపేట అర్బన్, ఆగస్టు 7 ప్రభాతవార్త:**



మండలంలోని పెద్దవాగు ప్రాజెక్టును ఇటీవల స్థానిక ఆయకట్టు రైతులతో కలిసి బీఆరఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు సందర్శించారు. ఈక్రమంలో ప్రాజెక్టు గేట్లను దించి నీటిని నిల్వ చేస్తే వరి నారుమళ్లతో పాటు ఇతర పంటలకు కొంతమేర ఉపయోగపడుతుందని రైతులు తాటి దృష్టికి తీసుకు రావడంతో వెంటనే ఇరిగేషన్ శాఖ అధికారులతో తాటి ఫోన్‌లో మాట్లాడి సమస్యను వివరించారు. తాటి విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన అధికారులు శుక్రవారం పెద్దవాగు ప్రాజెక్టు గేట్లను దించి నీటిని నిల్వ చేశారు. దీంతో ప్రాజెక్టు పరిధిలోని ఆయకట్టు రైతులకు కొంతమేర నీరు అందుబాటులోకి రానుంది. రైతుల సమస్యను వెంటనే గుర్తించి చర్యలు తీసుకున్న ఇరిగేషన్ శాఖ అధికారులకు తాటి వెంకటేశ్వర్లు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. రైతుల సంక్షేమం, వారి హక్కుల పరిరక్షణ కోసం భవిష్యత్తులో కూడా తన పోరాటం కొనసాగుతుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా తాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ప్రస్తుతం గేట్లు దించడం వల్ల కొంతమేర మాత్రమే రైతులకు ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. పెద్దవాగు ప్రాజెక్టు పూర్తిస్థాయిలో పునరుద్ధరణ, మరమ్మతుల కోసం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి అవసరమైన నిధులు విడుదల చేసి శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## మెచ్చా మాటతో గేట్లు దింపిన అధికారులు

**అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 7 ప్రభాతవార్త:**



అశ్వారావు పేట మండలంలోని గుమ్మడివల్లి పెద్దవాగు ప్రాజెక్టు కొట్టుకుపోయి చాలాకాలం గడుస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో ప్రాజెక్టు నీరు రైతులకు ఉపయోగపడకుండానే వృథాగా పోతున్న పరిస్థితి నెలకొంది. ఈ సమస్యను ఇటీవల స్థానిక రైతులు అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బిఆరఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లారు. రైతుల ఇబ్బందులను తెలుసుకున్న మెచ్చా వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడారు. ప్రాజెక్టు గేట్లను దింపి నీటిని రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను కోరారు. మెచ్చా సూచనపై స్పందించిన అధికారులు గేట్లను దింపడంతో ప్రాజెక్టు నీటిని సాగుకు వినియోగించుకునే అవకాశం రైతులకు లభించింది. దీంతో తమ సమస్యను పరిష్కరించేందుకు చొరవ చూపిన మెచ్చాకి రైతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రైతుల సమస్యలపై స్పందించి అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపించడంపై హర్షం వ్యక్తం చేశారు.

## అభివృద్ధి సంక్షేమమే లక్ష్యం: ఎమ్మెల్యే జారె

### ప్రభుత్వ కళాశాలకు రూ.5 లక్షల నిధుల కేటాయింపు

**అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 7 ప్రభాతవార్త:**



అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష ్యమని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధి, విద్యార్థులకు మెరుగైన విద్యా, మౌలిక వసతులు కల్పించే దిశగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ రూ.5 లక్షల నిధులను కేటాయించారు. ఈ నిధులతో కళాశాలలో స్టేజ్ నిర్మాణం, స్టడీ అవర్స్‌కు అవసరమైన ఏర్పాట్లు, ఫ్లోరింగ్ పనులు, ఆరఓ ప్లాంట్ మరమ్మతులు తదితర అభివృద్ధి పనులకు శుక్రవారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు అవసరమైన అన్ని మౌలిక వసతులను దశలవారీగా కల్పించేందుకు తాను కృషి చేస్తానని తెలిపారు. విద్యార్థులు తమ లక్ష ్యసాధన పట్ల పట్టుదల, క్రమశిక్షణ, అంకితభావంతో ముందుకు సాగి, చదువుల్లో ప్రతిభ కనబరిచి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. విద్యార్థులు విద్యపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షి ంచారు. అదేవిధంగా విద్యార్థుల శారీరక దారుఢ్యం, సమగ్ర అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని కళాశాల ప్రాంగణంలో వాకింగ్ ట్రాక్‌తో పాటు జిమ్‌ను కూడా ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. విద్యార్థులకు విద్యతో పాటు శారీరక ఆరోగ్యం, క్రీడా సామర్థ్యాల అభివృద్ధికి అవసరమైన వసతులు కల్పించేందుకు ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తు ఉజ్వలంగా ఉండేందుకు ప్రభుత్వం, ప్రజాప్రతినిధుల సహకారంతో ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్, వార్డ్ కౌన్సిలర్ మహేష్, ప్రిన్సిపాల్ అల్లు అనిత, అధికారులు, కళాశాల అధ్యాపకులు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.




## ముగ్గు వెంకటాపురంలో కార్యాచరణ గ్రామ సభ

**కల్లూరు, ఆగష్టు 07, ప్రభాతవార్త**

ఎల్ నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితి ప్రత్యామ్నాయ ఏర్పాట్లుపై ముగ్గు వెంకటాపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో కార్యాచరణ గ్రామ సభ నిర్వహించి గ్రామంలో లో రైతులకు, ప్రజలకు వ్యవసాయ రంగం లో, పశు పోషణ లో తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియజేయుటకు సంబందిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ గ్రామ సభ నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కేసరి నిర్మల, ఎంపీడీవో చంద్రశేఖర్, ఎంపీఓ, సురేశ్ బాబు,వెటర్నరీ, ఏఈ ఐబీ , ఏఈఓ, ఏ ఈ ట్రాన్స్కొ, పంచాయితీ కార్యదర్శి,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కార్మిక చట్టాలను పూర్తిగా మార్చిన కేంద్ర ప్రభుత్వం

**అశ్వారావుపేట అర్బన్, ఆగస్టు 7 ప్రభాతవార్త:**




కార్మిక చట్టాలను పూర్తిగా మార్చి వేసి లేబర్ కోడ్లు తీసుకువచ్చి కార్మికులకు ఎటువంటి హక్కులు లేకుండా కట్టు బానిసలుగా మార్చిన మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 10న జైల్‌భరో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ తెలిపారు. శుక్రవారం మున్సిపల్ కార్మికుల సమావేశం మున్సిపల్ కార్యాలయం వద్ద జరిగింది. ఈ సందర్భంగా పిట్టల అర్జున్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం ఈ 12 సంవత్సరాల కాలంలో కార్మికులు రైతులు కష్టజీవులకు వరగబెట్టింది ఏమీ లేదని కార్పొరేట్ల సేవలోనే మోడీ పరిపాలన కొనసాగుతుందని అన్నారు. స్వతంత్ర ఉద్యమంలో బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా క్విట్ ఇండియా నినాదంతో తెల్లదొరలను వెళ్లగొట్టిన చరిత్ర మనదని ఆస్ఫూర్తితోనే బహుళజాతి కంపెనీలను బడా పెట్టుబడిదారులను వారికి నాయకత్వం వహించే మోడీ ప్రభుత్వం పరిపాలించే అర్హత లేదని ఈ జైలు భరో కార్యక్రమంలో పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ కేసు పాక నరసింహారావు, నందు, దుర్గమ్మ, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

# ఓబిసి రిజర్వేషన్ల ప్రదాత బిందేశ్వర ప్రసాద్ మండల్ యాదవ్

**కామేపల్లి, ఆగస్టు 7 (ప్రభాతవార్త):**

భారతదేశ చరిత్రలో ఓబీసీలకు ఆగస్టు 7వ, తారీకు ఒక సువర్ణ అధ్యాయానికి నాంది పలికిందని, దానికి స్ఫూర్తి ప్రదాత బిందేశ్వర్ ప్రసాద్ మండల్ యాదవ్ అని, ఆ మహనీయుని వల్లనే ఓబీసీల తలరాతలు మారడం జరిగిందని డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ అభివర్ణించారు. మండల్ రిజర్వేషన్ డే సందర్భంగా కామేపల్లి మండలం పండితాపురం లో బిందేశ్వర్ ప్రసాద్ మండల్ యాదవ్ చిత్రపటానికి మల్లి బాబు యాదవ్ శుక్రవారం పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 7వ, తారీకు ను సామాజిక న్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్నామని, దానికి ప్రధాన వ్యక్తి బిందేశ్వర్ ప్రసాద్ యాదవ్ కోట్లాది వెనుకబడిన వర్గాల జీవితాలలో వెలుగు నింపిన మహా నాయకుడు అని, తన జీవితమంతా రాజకీయ



అధికారం కోసం కాకుండా ఓ బి సి,ఎస్ సి ఎస్ టి వర్గాల కు సమాన అవకాశాలు కల్పించాలని పోరాటం చేసిన మహాయోధుడని, ఆ పోరాటానికి ఫలితంగా 1990 ఆగస్టు 7వ,తారీఖున నాటి ప్రధాని విపి సింగ్ హయాంలో ఓబీసీలకు 27 శాతం రిజర్వేషన్లు కల్పించడం జరిగిందని, ఒక రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా, ఎంపీగా,కేంద్ర మంత్రిగా పనిచేసినప్పటికీ నిత్యం బడుగు బలహీన వర్గాల పక్షాన పోరాడి రిజర్వేషన్లు సాధించారు.అంతకుముందు ఏ నాయకుడు చేయని విధంగా దేశమంతటా పర్యటించి బడుగు బలహీన వర్గాల స్థితిగతులను గమనించి దేశంలో 52 శాతం పైగా ఉన్న బీసీలకు రిజర్వేషన్లు కల్పించాల్సిన అవసరం ఉందని కేంద్రానికి నివేదిక ఇవ్వడం జరిగిందని, ఒక వ్యక్తి తన కోసం కాకుండా సమాజం కోసం బ్రతికారని, అలాంటి బీపీ మండల్ యాదవ్ ను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాల్సి న అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి షేక్ ఫతే మహమ్మద్, కొమ్మినేపల్లి పంచాయతీ ఉపసర్పంచ్ మేకల మల్లికార్జునరావు, ఓబీసీ జిల్లా నాయకులు చల్ల మల్లయ్య, మండల కాంగ్రెస్ నాయకులు షేక్ రబ్బానీ పాషా, శీలం పుల్లయ్య, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, గుగులోతు రవి, జక్కంపూడి వెంకటేశ్వర్లు, బండి ఉపేందర్, ధరావత్ హరిచంద్ర, మేకల లక్ష్మీనారాయణ, భూక్యా వీరన్న, బానోతు లక్ష్మ, దేరంగుల తిరపయ్య, రామారావు, తురక బిక్షం, చల్ల చిన్న మల్లయ్య, పగిడిపల్లి రాములు, మొగిలి శ్రీను పాల్గొన్నారు.

# గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయులకు పదోన్నతుల షెడ్యూలు ప్రకటించాలి

**ఏన్కూరు,ఆగస్టు 07, (ప్రభాతవార్త :**

గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయులకు పదోన్నతుల షెడ్యూలు ప్రకటించాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి డీఎస్ నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ..నల్ల బ్యాడ్జీలను ధరించి విధులకు హాజరై..నిరసన..ప్రదర్శనలు నిర్వహించారు.మండల పరిధిలోని మూల పోచారం గ్రామంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల నందు జరిగిన నిరసన ప్రదర్శనలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి డీఎస్. నాగేశ్వరరావు మాట్లాడుతూ..ప్రభుత్వం వెంటనే పిఆర్ సీని ప్రకటించాలని.. పెండింగ్ డీఏలను..బిల్లులను విడుదల చేయాలని..



సక్రమంగా హెల్త్ కార్డులను అమలు చేయాలని..గురుకుల..కేజీబీవీ..యూఆర్ఎస్..మోడల్ స్కూల్స్..ఎయిడెడ్..గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయుల పదోన్నతుల షెడ్యూల్ వెంటనే ప్రకటించాలని..పండిట్స్..పిఈటి పోస్టులను అప్ గ్రేడ్ చేస్తూ పదోన్నతులు కల్పించాలని ఆయన అన్నారు.సీఆర్ టీల సర్వీస్ ను క్రమబద్ధీకరించాలని..గిరిజన సంక్షేమ పాఠశాలల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని..పదోన్నతుల బదిలీల షెడ్యూల్ ను విడుదల చేయాలని సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రాథమిక పాఠశాలలకు నష్టదాయకంగా ఉన్న జీవో 25ను సవరించాలని ఆయన కోరారు. ఉపాధ్యాయ సమస్యలన్నీ విద్యారంగ సమస్యలేనని సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ మండల అధ్యక్షులు బి.రామ్ చంద్,ప్రధాన కార్యదర్శి మూడ్ పుల్లయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు,ఉపాధ్యాయులు బి.శోభన్,బి.రవి,కే.శ్యామల,యం చందర్ రావు,పి.శ్రీనివాస్,వి.రమేష్,బి.సింగ్య,జే.నాగేశ్వరరావు,బి.నక్రాం,డి.వెంకటరమణ,హర్యా నాయక్,ఉష్శ్రీ, నలిని,కపూర్య,వీరు, కళ్యాణి,తదితరులు పాల్గొన్నారు.

# పాలడుగు రెవెన్యూ గ్రామానికి రీసర్వే వరం

**భూముల రికార్డులకు శాశ్వత భరోసా**

**..నాలుగు విడుతల్లో రీసర్వే**

**ప్రజలంతా పూర్తి సహకారం అందించాలి:**

**వైరా టౌన్ ఆగస్టు 7 (ప్రభాతవార్త)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రీసర్వే కార్యక్రమానికి వైరా మండలం పాలడుగు రెవెన్యూ గ్రామం ఎంపిక కావడం గ్రామ ప్రజలకు అరుదైన అవకాశమని వైరా ఎమ్మార్వో సురేష్ బాబు పేర్కొన్నారు. రీసర్వే ద్వారా భూముల హద్దులు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఖరారవడంతో పాటు, భూ రికార్డుల్లో కచ్చితత్వం పెరిగి భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభించే అవకాశం ఉందన్నారు. రీసర్వే ప్రక్రియను నాలుగు విడుతలుగా నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి దశలో భూ యజమానులు



అధికారులకు పూర్తి సహకారం అందించాలని కోరారు. సర్వే బృందాలు గ్రామానికి వచ్చిన సమయంలో సంబంధిత భూముల వద్ద యజమానులు తప్పనిసరిగా హాజరై, పాత పట్టాలు, రిజిస్ట్రేషన్ పత్రాలు, పహణీలు, ఇతర భూ రికార్డులను అందుబాటులో ఉంచాలని సూచించారు. రీసర్వేతో భూముల వివరాలు ఖచ్చితంగా నమోదు కావడంతో భవిష్యత్తులో యాజమాన్యానికి సంబంధించిన వివాదాలు, హద్దుల సమస్యలు గణనీయంగా తగ్గే అవకాశముందని ఎమ్మార్వో వివరించారు. సర్వే సందర్భంగా ఏవైనా సందేహాలు లేదా అభ్యంతరాలు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. పాలడుగు గ్రామం రీసర్వేకు ఎంపిక కావడం గ్రామానికి ప్రత్యేక గుర్తింపని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సురేష్ బాబు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని ప్రజలందరి సహకారంతో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాలడుగు గ్రామ సర్పంచ్ గద్దల నరసింహారావు, గ్రామ కార్యదర్శి వేము కిరణ్ కుమార్,జీపిఓ ఉపేందర్, సర్వేయర్ లక్కి కుమారి, ఆర్ఐ శ్రీనివాసాచారి, నాయకులు పొట్టపల్లి శ్రీనివాసరావు,శీలం చైతన్య రెడ్డితో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులను పరిశీలించిన డాక్టర్ కాపా

**వైరా టౌన్ ఆగస్టు 7 (ప్రభాతవార్త)**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, స్థానిక ఎమ్మెల్యే శ్రీ మాలోత్ రాందాస్ నాయక్ సహకారంతో వైరా మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ 6వ వార్డులో మున్సిపల్ నిధులతో చేపడుతున్న సుమారు రూ.1 కోటి వ్యయంతో నిర్మిస్తున్న సైడ్ డ్రైనేజ్ పనులకు కొలతలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా డాక్టర్స్



సెల్ చైర్మన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, పారుపల్లి కృష్ణారావు, లగడపాటి ప్రభాకర్ రావు, తోటకూర శ్రీకాంత్, గౌరవరపు జగదీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు స్థానికులు పాల్గొన్నారు.




## శ్రీనివాస్‌ను అభినందించిన నూతి



**కామేపల్లి, ఆగస్టు 7 (ప్రభాతవార్త :**

కామేపల్లి మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు గా ఎన్నికైన కొత్త లింగాల సర్పంచ్ ఇట్ట శ్రీనివాస్ ను జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ శుక్రవారం అభినందించారు.జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో నూతి సత్యనారాయణ గౌడ్ ను మర్యాద పూర్వకంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి గింజల నరసింహారెడ్డి,మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు ఇట్టా శ్రీనివాసరావు, మండల కాంగ్రెస్ నాయకులు కలిశారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఇటీవల మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు గా ఎన్నికైన ఇట్టా శ్రీనివాస్ ను శాలువా తో సన్మానించి అభినందనలు తెలిపారు.మండలం లో సంఘ అభివృద్ధికి,కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి కిలారి అనిల్, వైరా నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు బానోత్ బాలాజీ,జిల్లా నాయకులు మద్దినేని రమేష్ బాబు, మాజీ ఎంపిటిసి సభ్యులు రామ్ రెడ్డి జగన్నాథరెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, ఇల్లందు మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాలోత్ బావ్ సింగ్, మండల యూత్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దొడ్డ వేణు,నాయకులు నల్లమోతు వెంకట నరసయ్య,తోటకూరి శ్రీను,లాలు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త లింగాల గ్రామ కాంగ్రెస్ కమిటీ ఎన్నిక ఏకగ్రీవం

**కామేపల్లి, ఆగస్టు 7 (ప్రభాతవార్త**




: కామేపల్లి మండలం కొత్త లింగాల గ్రామ కాంగ్రెస్ కమిటీ ఎన్నిక శుక్రవారం ఏకగ్రీవంగా జరిగింది.అధ్యక్షులు గా వచ్చు నాగేశ్వరరావు అలియాస్ బ్రహ్మం, ఉపాధ్యక్షులుగా తోటకూరి శ్రీనివాసరావు ఎన్నికయ్యారు.సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సర్పంచ్ ఇట్ట శ్రీనివాసరావు సమక్షం లో ఏకగ్రీవంగా గ్రామ శాఖ ను ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా చెరుకు మల్ల బ్రహ్మయ్య,ఉండాడి రాములు, వరస నాగేశ్వర రావు, చెరుకుమల్ల బుచ్చయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎన్నిక నిర్వహించారు.ప్రధాన కార్యదర్శి గా రాయల కోటయ్య, కార్యదర్శిగా వర్స నాగేశ్వరరావు, ఎస్సీ సెల్ అధ్యక్షుడుగా హెచ్చు ప్రసాద్,బీసీ సెల్ అధ్యక్షులుగా వడ్లకొండ సోమయ్య,ఎస్టీ సెల్ అధ్యక్షులుగా బొడ్డ వేణు,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా కంకటి సురేష్ ఎన్నికయ్యారు.మరో 10 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది.

## పి ఆర్ సి సాధించేవరకు పోరాటం

**కామేపల్లి, ఆగస్టు 7 (ప్రభాతవార్త:**



ఉపాధ్యాయుల పిఆర్సీని ప్రకటించే వరకు దశల వారీగా పోరాటాలు కొనసాగిస్తామని ఉపాధ్యాయ సంఘాల జేఏసీ నేత జి.వెంకటేశ్వర్లు హెచ్చరించారు. కొమ్మినేపల్లి హైస్కూల్లో ఉపాధ్యాయులు భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. పిఆర్సీ సాధన, పెండింగ్ డీఏ ల కొరకు జీవో 25 సవరణ, సిపిఎస్ రద్దు లాంటి డిమాండ్ల సాధన కోసం దశలవారీ పోరాటాలు కొనసాగిస్తామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు బి. రవికుమార్ ,వీరభద్రం, వి ఎస్ రెడ్డి, టీ.కైలాస రావు, ఎస్.కె రంజాన్, హెచ్ఎం పి జ్యోతి, భవాని, కవిత, అరుణ, జ్యోతి, రమ ప్రభ, విజయ కుమారి,ఉష తదితరులు పాల్గొన్నారు.




## మాజీ మున్సిపల్ చైర్మన్ మహేష్ జన్మదిన సందర్భంగా రోగులకు అల్పాహార పంపిణీ

సత్తుపల్లి ఆగస్టు 7 ప్రభాతవార్త

సత్తుపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు, మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ జన్మదినాన్నిపురస్కరించుకుని బీఆర్ఎస్ నాయకులు చాంద్ పాషా, అద్దంకి అనిల్, వల్లభనేని పవన్, పర్వతనేని వేణు ఆధ్వర్యంలో సత్తుపల్లిలోని ప్రభుత్వ ఆసుపత్రివద్ద మెయిన్ రోడ్డులో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రోగులు, వారి సహాయకులు, ప్రజలకు శుక్రవారం ఉచిత అల్పాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య క్యాంపు కార్యాలయంలో మహేష్ జన్మదినాన్ని పురస్కరించుకొని మాజీ గ్రంథాలయ సంస్థ



చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరావు, వీరపనేని బాబి, వలువురు బిఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగాసేవా కార్యక్రమాలతో జరుపుకోవడం ఆనందంగా ఉందని నాయకులు పేర్కొన్నారు. సమాజ సేవ పట్ల మహేష్ కు ఉన్న నిబద్ధతను ఆదర్శంగా తీసుకుని ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిద్దె శ్రీను, షేక్ బాబు, అప్పు, లయన్స్ క్లబ్ సభ్యులుబిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కూసంపూడి మహేష్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో భవిష్యత్తులో మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షి ంచారు.

## గంగారంలో ఘనంగా తల్లిపాలు వారోత్సవం

సత్తుపల్లి ఆగస్టు 7 ప్రభాత వార్త



రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు సత్తుపల్లి ప్రాజెక్టు పరిధిలోని గంగారం సెక్టార్ గంగారం 1 అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం తల్లిపాలు వారోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రాజెక్ట్ అధికారిని భవిరిశెట్టి సత్యవతి హాజరై బిడ్డ పుట్టగానే గంటలోపే ముర్రిపాలు పిల్లలకు త్రాగించినట్లయితే ఆరోగ్యం అంతగా ఉండటమే కాకుండా ఈ పాల వల్ల వ్యాధి నిరోధక శక్తి ఉంటాయని తల్లిపాలు యొక్క విశిష్టతను వివరించారు. అదేవిధంగా ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా చేస్తున్న బలవర్ధకమైన పౌష్టికాహార పదార్థాలను బాలింత లు,గర్భిణీలు, పిల్లలు తీసుకొని ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా తల్లులకు పిఒ వివరించారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ ఐ పద్మావతి, అంగన్వాడీ టీచర్లు సకినా, లలిత, జ్యోతి, పుష్పవతి, గంగాభవాని, సీత, విజయలక్ష్మి కృష్ణకుమారి, సౌభాగ్యవతి, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, ఆయాలు, గర్భిణీలు, తల్లులు, పిల్లలు హాజరైన వారిలో ఉన్నారు.

## తల్లిపాలే బిడ్డకు తొలి అమృతం

### వేంసూర్ సర్పంచ్ మహమ్మద్.ఫక్రుద్దీన్

వేంసూర్,ఆగస్టు 7,ప్రభాతవార్త.



మండల కేంద్రమైన వేంసూరులో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఆగస్టు 1 నుండి 7 వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ప్రతి తల్లి తన బిడ్డకు పుట్టిన మొదటి గంటలోనే తల్లిపాలను అందించడం ఎంతో ముఖ్యమైనది. పుట్టిన మొదటి ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలి. ఆరు నెలల తర్వాత పోషకాహారంతో పాటు రెండేళ్ల లేదా అంతకంటే ఎక్కువ కాలం తల్లిపాలను కొనసాగించడం వల్ల బిడ్డ ఆరోగ్యంగా, బలంగా ఎదుగుతుంది. తల్లిపాలలో శిశువుకు అవసరమైన అన్ని పోషకాలు, వ్యాధి నిరోధక శక్తి సహజసిద్ధంగా లభిస్తాయి. తల్లిపాలు బిడ్డను అనేక అంటువ్యాధుల నుంచి రక్షి ంచడమే కాకుండా, తల్లి ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తాయి. ఈ సందర్భంగా సర్పంచ్ మొహమ్మద్. ఫక్రుద్దీన్. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు నరసింహస్వామి 12 వ వార్డ్ నెంబర్ రమణ, నక్క శ్యాంబాబు, వలి కొట్టె కోటయ్య పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్‌లో ఘనంగా మాక్ ఎలక్షన్

పెనుబల్లి, ఆగస్టు 07, ప్రభాతవార్త



మండల పరిధిలోని మోడల్ స్కూల్లో శుక్రవారం సాంఘిక అధ్యాపకుల ఆధ్వర్యంలో మాక్ ఎలక్షన్ ఘనంగా నిర్వహించారు. స్కూల్ హెడ్ బాయ్, హెడ్ గర్ల్ కొరకు నమూనా ఎన్నికల నిర్వహణ చేశారు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగ స్ఫూర్తిని విద్యార్థులకు తెలియజేయడం, ప్రాక్టికల్ అనుభవం పెంపొందించడం జరిగింది. అనంతరం ఎన్నికల ఫలితాలు కూడా ప్రకటించారు. ఈ కార్యక్రమాన్ని సివిక్స్ అధ్యాపకులు రాంప్రసాద్, కామర్స్ అధ్యాపకులు నాగమణి, ఎకనామిక్స్ అధ్యాపకులు శ్రీదేవి, సోషల్ ఉపాధ్యాయులు రాంబాబులు తదితరులు పర్యవేక్షి ంచారు. ప్రిన్సిపాల్ టి.బి. రూపస్ మార్గదర్శనం చేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ప్రపంచ తల్లిపాల వారోత్సవాల ర్యాలీ

పెనుబల్లి, ఆగస్టు 07, ప్రభాతవార్త

ప్రపంచ తల్లిపాల వారోత్సవాలలో భాగంగా కల్లూరు ప్రాజెక్టు లంకపల్లి సెక్టర్ లంకపల్లి గ్రామపంచాయతీ నందు అంగన్వాడీ కేంద్రంలో అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఎసిడిపిఒ మెహరున్నిసా బేగం తల్లిపాల ఆవశ్యకత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ అనురాధ, అంగన్వాడీ టీచర్స్ సలోమి, భవాని, మంగమ్మ, రజని, ఆయా కవిత, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో డ్రైనేజీ నిర్మాణ పనులు పరిశీలన

కల్లూరు, ఆగస్టు 07, ప్రభాతవార్త



మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సహాయ సహకారాలతో కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న డ్రైనేజీ నిర్మాణ పనులను మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రజలకు మురుగునీటి సమస్య శాశ్వతంగా పరిష్కారం కావాలనే లక్ష్యంతో పనుల పురోగతిని పరిశీలించి, నాణ్యతలో ఎలాంటి రాజీ లేకుండా ప్రభుత్వ నిర్దేశిత ప్రమాణాల ప్రకారమే పనులు పూర్తి చేయాలని అధికారులకు, కాంట్రాక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.

# ఘనంగా 'మిషన్ శుభ్రత' ప్రారంభం

కల్లూరు, ఆగస్టు 07, ప్రభాతవార్త

కల్లూరు మున్సిపాలిటీలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'మిషన్ శుభ్రత' కార్యక్రమాన్ని శుక్రవారం 16 వార్డుల్లో నిర్వహించారు. మున్సిపల్ వార్డ్ కౌన్సిలర్ ఉబ్బన రాంబాబు ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. శానిటరీ కార్మికులందరూ ఒకే వార్డులో సమిష్టిగా పాల్గొని మాస్ గ్యాంగ్ వర్క్ ద్వారా రహదారులు, కాలువలు, కూడళ్లు, ప్రభుత్వ కార్యాలయాల పరిసరాలు, చెత్త పేరుకుపోయిన ప్రాంతాల్లో విస్తృత స్థాయిలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. చెత్త తొలగింపు, కాలువల శుభ్రపరచడం, రోడ్ల స్వీపింగ్, మురుగునీటి ప్రవాహానికి అడ్డంకులను తొలగించడం వంటి పనులు నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ ఉబ్బన రాంబాబు మాట్లాడుతూ"స్వచ్ఛతే లక్ష్యం... శుభ్రతే మార్గం" అనే నినాదంతో కల్లూరు మున్సిపాలిటీ మిషన్ శుభ్రత కార్యక్రమాన్ని ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పట్టణ పరిశుభ్రతలో శానిటరీ కార్మికుల సేవలు ఎంతో గొప్పవని, వారి అంకితభావంతోనే పరిశుభ్రమైన పట్టణ నిర్మాణం సాధ్యమవుతుందని కొనియాడారు. శానిటరీ కార్మికులకు అవసరమైన పనిముట్లను



అందించడం ద్వారా మరింత సమర్థవంతంగా విధులు నిర్వహించే అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు. ప్రతి వార్డులో ఇదే తరహాలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించి 'క్లీన్ కల్లూరు – గ్రీన్ కల్లూరు' లక్ష్యాన్ని సాధిస్తామని చెప్పారు. ప్రతి ఇంటి నుంచి స్వచ్ఛత ప్రారంభమవ్వాలని, ప్రజలు తడిపొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి అందించాలని, ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. మున్సిపల్ కమిషనర్ జి. సాయి కృష్ణారెడ్డి మాట్లాడుతూ మిషన్ శుభ్రత కార్యక్రమం కల్లూరు మున్సిపాలిటీని పరిశుభ్రమైన, ఆరోగ్యవంతమైన పట్టణంగా తీర్చిదిద్దే లక్ష్యంతో చేపట్టిన ప్రత్యేక కార్యక్రమమని తెలిపారు. ప్రతి వార్డులో ముందుగా రూపొందించిన కార్యాచరణ ప్రణాళిక ప్రకారం కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, షెడ్యూల్ ప్రకారం అన్ని వార్డుల్లో మిషన్ శుభ్రతను విజయవంతంగా అమలు చేస్తామని పేర్కొన్నారు. మిషన్ శుభ్రత ఒక్కరోజు కార్యక్రమం కాదని, ఇది ప్రతి ఉద్యోగి, ప్రతి ప్రజాప్రతినిధి, ప్రతి పౌరుడు బాధ్యతగా భావించి నిరంతరం కొనసాగించాల్సిన ప్రజా ఉద్యమమని అన్నారు. శానిటరీ కార్మికులు తమ విధులను అంకితభావంతో నిర్వహిస్తూ పట్టణ పరిశుభ్రతకు మరింత కృషి చేయాలని సూచించారు. ప్రజలు కూడా తమ ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ చెత్తను నిర్దేశిత ప్రదేశాల్లో మాత్రమే వేయాలని, తడిపొడి చెత్తను వేరు చేయాలని, వర్షపు నీటి సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, పరిశుభ్రమైన కల్లూరు నిర్మాణంలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. మిషన్ శుభ్రతలో భాగంగా ప్రతి శుక్రవారం ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు, కాలువల శుభ్రపరిచే పనులు, రోడ్ల స్వీపింగ్, చెత్త తొలగింపు, మొక్కల సంరక్షణ, ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ కార్మికులు పాల్గొన్నారు.

## మురికి గుంతలతో అధ్వానంగా మారిన కల్లూరు బస్టాండ్ ఆవరణం

కల్లూరు, ఆగస్టు 07, ప్రభాతవార్త



కల్లూరు బస్టాండ్ ఆవరణ మురికి గుంతలతో అధ్వానంగా మారింది. వర్షం కురిస్తే బురదమయంగా మారుతున్న బస్టాండ్‌లో బస్సులు రాకపోకల సమయంలో గుంతల్లోని మురికి నీరు ప్రయాణికులపై చిమ్ముతుండటంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రోజూ వందలాది మంది ప్రయాణికులు ఈ సమస్యతో ఇబ్బందులు పడుతున్నా సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని, వెంటనే మురికి గుంతలను పూడ్చి బస్టాండ్‌ను పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు.

# జైల్ భరో కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**కూసుమంచి, ఆగస్టు 7 (ప్రభాతవార్త)**

: దేశంలో మోడీ ప్రభుత్వం కార్మిక, రైతు వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తుందని, క్విట్ ఇండియా ఉద్యమస్ఫూర్తితో ఈనెల 10న దేశవ్యాప్తంగా జరిగే జైల్ భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎర్ర శ్రీనివాసరావు, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, సిఐటియు జిల్లా నాయకులు బషీరుద్దీన్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలోని పద్మా రెడ్డి భవనంలో జరిగిన ప్రజాసంఘాల (సిఐటియు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు) సమావేశంలో పాల్గొన్న వారు మాట్లాడుతూ..బిజెపి పాలనలో దేశ రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, కార్మిక, రైతు, వ్యవసాయ కార్మికుల హక్కులు తీవ్ర దాడికి



గురవుతున్నాయని విమర్శించారు. కార్పొరేట్ లాభాల కోసమే ప్రభుత్వ రంగ సంస్థలను బలహీనపరిచి, కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ, లేబర్ కోడ్స్ ను తీసుకువచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్టు కరణ, ప్రవేటికరణ విధానాలను ఆపాలని ప్రభుత్వ రంగ సంస్థలను, కార్మిక సంఘం హక్కులను హరించే విధానాలను మానుకోవాలని హెచ్చరించారు. రైతులు నేటికీ రుణాలు, ఎరువులు, విత్తనాలు వంటి సమస్యలపై ఆందోళనలో ఉన్నారని, భారత వ్యవసాయాన్ని దెబ్బతీసే స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కొత్తగా తీసుకొచ్చిన విబిజి రాంజీ పథకం రద్దు చేయాలని, మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఏడాదిలో 200 రోజుల పని దినాలు కల్పించాలని, అదే ఈ విధానాన్ని అమలుకు అడ్డుకట్ట వేసేందుకు ఈ నెల 10న మండల కేంద్రంలో జరిగే జైల్ భరో కార్యక్రమాల్లో ప్రజలు, కార్మికులు, పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాదినేని రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ, జిల్లా నాయకులు మల్లెల సన్మతరావు, యడవల్లి రమణారెడ్డి, రైతు సంఘం పాలేరు డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు బిక్కసాని గంగాధర్, తోటకూరి రాజశేఖర్, గురుమూర్తి, ప్రజా సంఘాల నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు ప్రజలే గుణపాఠం చెబుతారు

**నేలకొండపల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త:**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని సీపీఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు వెల్లడించారు. సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజా చైతన్య యాత్ర శుక్రవారం సదాశివపురం, భైరవునిపల్లి, అజయ్ తండా, నేలకొండపల్లి, మోటాపురం గ్రామాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా భాగం హేమంతరావు మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల విధానాలతో దేశ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే అమలు చేయాలని, లేకుంటే ప్రజలను సమీకరించి రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సామాన్య ప్రజల



ప్రయోజనాలను కేంద్ర ప్రభుత్వం విస్మరించి కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తోందని ఆయన విమర్శించారు. నిత్యావసర వస్తువుల ధరలను విపరీతంగా పెంచి పేద, మధ్యతరగతి ప్రజలపై తీవ్ర భారం మోపుతోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చి యువతను మోసం చేసిందని, ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ దేశ సంపదను బడా కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతోందని ఆయన ఆరోపించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, రాష్ట్ర సమితి సభ్యులు యర్రబాబు, సిద్ధినేని కర్ణకుమార్, మహిళా సంఘం జిల్లా కార్యదర్శి ఏపూరి లతాదేవి, నేలకొండపల్లి మండల సీపీఐ కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు, జిల్లా సమితి సభ్యులు కనకబండి సీతారాములు, బాగం నరసింహారావు, నేలకొండపల్లి మండల మండల సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్, గ్రామ శాఖ కార్యదర్శులు బాలిన కృష్ణంరాజు, చిర్ర ప్రసాద్, కాశబోయిన అయోధ్య, రావెళ్ళ కృష్ణ, తేజావత్ రూప్లా, ఏఐవైఎఫ్ నాయకులు ఆలేటి ఉమామహేష్, పెద్దపాక నాగరాజు, గోపి తదితరులు పాల్గొన్నారు.

# సివిల్ సప్లయిస్ గోడౌన్ వద్ద ఆందోళన...!

**నేలకొండపల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త :**

నేలకొండపల్లి లోని సివిల్ సప్లయిస్ మండల లెవల్ స్టాక్ పాయింట్ వద్ద శుక్రవారం ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. పంచాయతీ వద్ద కు ఆర్.ఐ. క్షేత్ర పరిశీలన చేసి ప్రవేట్ వ్యక్తి రాకుండా చూస్తామని హామీ ఇవ్వటంతో హమాలీలు ఆందోళన విరమించారు. నేలకొండపల్లి మండల కేంద్రం లోని సివిల్ సప్లయిస్ మండల లెవల్ స్టాక్ పాయింట్ వద్ద ఎటువంటి సంబంధం లేని శ్రీను అనే వ్యక్తి విధులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో హమాలీలకు పనులు అప్పగిస్తూ పెత్తనం చెలాయిస్తుండటంతో హమాలీలు ఆందోళనకు దిగారు. గోడౌన్ నుంచి వెళ్లిపోవాలని నినాదాలు చేశారు. ఈ ఘర్షణ విషయం ను గోడౌన్ డేటా ఎంట్రీ ఆపరేటర్ గా పని చేస్తున్న ఔట్సోర్సింగ్



ఉద్యోగి వీడియో తీస్తుండటంతో వివాదం మరింత ఉద్రిక్తత పరిస్థితులకు దారి తీసింది. జిల్లా అధికారుల పర్యవేక్షణ లేక గోడౌన్ ఇంచార్జి లేకపోవటం వలన గోడౌన్ వద్ద నిత్యం వివాదాలు జరుగుతున్నాయి. ఈ ఇద్దరు వలన హమాలీలు ఇబ్బందులు పడుతున్నామని నిలదీశారు. దీంతో బియ్యం రేషన్ దుకాణాలకు ఎగుమతులు నిలిపివేశారు. ఈ నేపథ్యంలో హమాలీల మధ్య పంచాయతీ జరిగింది. అరుపులు, కేకలతో గోడౌన్ వద్ద ఘర్షణ జరిగింది. విషయం తెలుసుకున్న నేలకొండపల్లి మండల తహశీల్దార్ పి.రాంప్రసాద్ ఆదేశాలమేరకు మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఆలస్యం మధుసూధనరావు గౌడౌన్ వద్ద క్షేత్ర స్థాయిలో విచారణ చేపట్టారు. హమాలీలతో చర్చించారు. ఈ సందర్భంగా హమాలీలు ప్రవేట్ వ్యక్తి తమ పై పెత్తనం చెలాయిస్తున్నారని ఫిర్యాదు చేశారు. డేటా ఎంట్రీ ఆపరేటర్ వలన తాము ఇబ్బందులు పడుతున్నామని ఆరోపించారు. ప్రవేట్ వ్యక్తి ని రాకుండా చూస్తామని ఈ విషయం పై సివిల్ సప్లయిస్ జిల్లా అధికారులకు నివేదిక అందిస్తామని హామీ ఇవ్వటంతో హమాలీలు ఆందోళన విరమించారు. రేషన్ బియ్యం ఎగుమతులు యధావిధిగా కొనసాగించారు.

# చేపల పెంపకానికి శిక్షణ ఎంతో అవసరం

**.కూసుమంచి, ఆగస్టు 7 (ప్రభాతవార్త) :**

మత్స్య కారులకు, మత్స్య రైతులకు జరుగుతున్న బయోఫ్లాక్ విధానంలో చేపల సాగు నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమం రెండవ రోజు శుక్రవారం విజయవంతంగా ముగిసింది. ఖమ్మం, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట, వరంగల్, రంగారెడ్డి, కరీంనగర్, నల్గొండ జిల్లాల నుంచి 25 మంది మత్స్య రైతులు, మత్స్యకారులు హాజరైనట్లు మత్స్యస్థానం అధిపతి డాక్టర్ ఎం శ్యాంప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బయో ఫ్లాక్ విధానంలో చేపల సాగులో బ్లోయర్స్, బ్లోయర్స్ నుంచి వచ్చే ఏరియేషన్ ప్రాముఖ్యతను గురించి మత్స్య రైతులకు క్లుప్తంగా వివరించారు. సర్దార్ సర్వాయి పాపన్న చేపల హేచరీ, ఫార్మ్ నుంచి హాజరైన బాధ్యులు జి. శ్రీనివాస్ మాట్లాడుతూ..బయోఫ్లాక్ విధానంలో వాడే వివిధ రకాల ప్రోబయోటిక్స్, వాటి ఉపయోగాల గురించి మత్స్యకారులకు వివరించారు. అదేవిధంగా చేప పిల్లల నాణ్యత గురించి మత్స్య రైతులకు వివరించారు. మరో శాస్త్రవేత్త బి. రవీందర్ మాట్లాడుతూ..బయోఫ్లాక్



విధానంలో వాడే వివిధ రకాల ట్యాంకులలో నీటి ఘనపరిమాణం కొలుచుట గురించి, బయోఫ్లాక్ ప్రిపరేషన్ గురించి, వివిధ రకాల చేపల స్టాకింగ్ డెన్సిటీ గురించి మత్స్య రైతులకు క్లుప్తంగా వివరించారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లాలోని చేగోమ్మలో క్షేత్రస్థాయిలో ఉన్న బయో ఫ్లాక్ యూనిట్ ను, శ్రీ లక్ష్మీ ప్రియ సమీకృత వ్యవసాయ క్షేత్రం సిరిపురం, రాణి సమీకృత కోళ్లు, చేపల పెంపకం జుజ్జులరావుపేట మొదలగు క్షేత్రాలను రైతులు క్షేత్రస్థాయిలో సందర్శించి వారి సందేహాలను నివృత్తి చేసుకున్నారు.




## ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి



**నేలకొండపల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త:**

ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నేలకొండపల్లి లోని సింగారెడ్డి పాలెం ప్రభుత్వ పాఠశాల, ప్రభుత్వ బాలికల పాఠశా లనందు ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కట్ట పద్మ మాట్లాడుతూ ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించకపోతే పోరాటాన్ని ఉధృతం చేస్తామని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ నేలకొండపల్లి మండల ప్రధాన కార్యదర్శి టి.గురవయ్య, ఉపాధ్యాయులు నాగుల్ మీరా, ప్రభాకరరావు, శ్రీనివాసరావు, నగేష్, కరుణశ్రీ, ఫణికుమారి, సూర్యకుమారి, సుజాత, మంగమ్మ, నరేష్, స్వాతి, అనూష తదితరులు పాల్గొన్నారు.

## నల్లబ్యాడ్జీలతో ఉపాధ్యాయుల నిరసన



**నేలకొండపల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త:**

ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం రాజేశ్వరపురం ప్రభుత్వ పాఠశాల నందు ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా యుఎస్పిఎస్ నాయకులు టి.వెంగళరావు మాట్లాడుతూ ఉపాధ్యాయుల ఆందోళనల పట్ల ప్రభుత్వం వెంటనే స్పందించకుంటే చలో అసెంబ్లీ కార్యక్రమంను చేపడతామని ఆయన చెప్పారు. ఈనెల 12,13 తేదీలలో మండల కేంద్రాలలో వినతి పత్రాలు అందజేత, 21 నుంచి 26 వరకు నాయకులు పర్యటనలు, 29 న హైద్రాబాద్ లో మహాధర్నా చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు జ్యోతి, చొక్కారావు, బి.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# 'చేతిలో గొడుగు.. జనంతో అడుగు..!





## 'రూ.100 కోట్ల నిధులతో.. మోడల్ మున్సిపాలిటీగా ఏదులాపురం రూపకల్పన

### ప్రజా అవసరాలే ప్రాధాన్యం.. అధికారులకు ఆదేశాలు

**ప్రభాతవార్త, ఖమ్మం రూరల్**

ఆకాశం వర్షిస్తోంది.. వాన తుంపరలు కాలనీ బాటలను తడుపుతున్నాయి.. అయినా ఆ ప్రజా సంకల్పం ఆగలేదు! వర్షం పడుతున్నా ఏమాత్రం వెనకడుగు వేయకుండా, ఒక చేతిలో గొడుగు పట్టుకుని ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగారు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి. శుక్రవారం ఉదయం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 22, 23వ వార్డులైన సాయిగణేష్ నగర్, ఇందిరమ్మ కాలనీల్లో జిల్లా కలెక్టర్ టి.ఎస్. దివాకర్‌తో కలిసి మంత్రి సాగించిన క్షేత్రస్థాయి పర్యటన పాలనకు ఒక కొత్త నిర్వచనాన్ని ఇచ్చింది.

**రూ.100 కోట్ల నిధులతో.. మోడల్ మున్సిపాలిటీగా ఏదులాపురం రూపకల్పన:**

ఏదులాపురం మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా రూ.100 కోట్ల నిధులు ఈ మంజూరు చేశారని ఈ సందర్భంగా మంత్రి ప్రకటించారు. గ్రామ పంచాయతీల కలయికగా ఏర్పడిన ఈ ప్రాంతాన్ని రాష్ట్రంలోనే నంబర్ వన్ మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. వర్షపు నీరు నిలిచే లోతట్టు ప్రాంతాల్లో శాశ్వత డ్రైనేజీ నిర్మాణాలు, తుమ్మ చెట్ల తొలగింపు, తాగునీటి సరఫరాను మెరుగుపరచడం వంటి పనులను ప్రాధాన్యత క్రమంలో చేపడతామని హామీ ఇచ్చారు.

**ప్రజా అవసరాలే ప్రాధాన్యం.. అధికారులకు ఆదేశాలు**

ఇందిరమ్మ ఇళ్లు, స్థలాల కోసం ప్రజలు సమర్పించిన వినతులను ప్రభుత్వం అత్యంత సానుకూలంగా పరిశీలిస్తుందని మంత్రి పునరుద్ఘాటించారు. మున్సిపాలిటీలో కొనసాగుతున్న పార్కుల అభివృద్ధి పనులను ఈ నెలాఖరుకల్లా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని, అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో ఉంటూ పనుల్లో నాణ్యత పాటించాలని ఆదేశించారు.

**నడివీధి టీ కొట్టు వద్ద నలుగురిలో ఒకడై..**

**వేడి టీ కప్పుతో ఆప్యాయ పలకరింపులు**

హంగులు లేవు.. ఆర్భాటాలు అసలే లేవు! పర్యటన మధ్యలో సాయిగణేష్ నగర్ వీధిలోని ఒక చిన్న టీ కొట్టు వద్ద మంత్రి ఆగిపోయారు. సామాన్య పౌరుడిలా అక్కడ ఉన్న బెంచ్ మీద ఆసీనులై, స్థానికులతో కలిసి వేడివేడి టీ తాగారు. ఆ తేనీటి కప్పు నురగల్లోంచే ప్రతి ఇంటా ఉన్న సమస్యలను ఆప్యాయంగా పలకరించారు. తాగునీటి తిప్పలు, కరెంట్ తీగల భయాలు, వర్షపు నీటి ఇబ్బందులను ప్రజలు మంత్రి ముందు ఉంచగా... నేనున్నాను అంటూ భరోసానిచ్చారు. తమ ఊరి నేత తమ పక్కనే కూర్చుని టీ తాగుతూ కష్టసుఖాలు వినడంతో కాలనీవాసుల సంతోషం వ్యక్తం చేశారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, ఏదులాపురం మునిసిపల్ చైర్‌పర్సన్ అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, మునిసిపల్ కమీషనర్ శ్రీనివాస్, ఆర్అండ్‌బీ ఎస్ఈ యుగంధర్, పంచాయతీ రాజ్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రీనివాస చారి, హౌసింగ్ పీడీ శ్రీనివాస్, ఆర్డీఓ శ్రీనివాస్ మరియు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన కల్పించాలి

## పంట కుంటల నిర్మాణాన్ని ప్రోత్సహించాలి

### స్మార్ట్ రేషన్ కార్డులు, కొత్త పెన్షన్ల పంపిణీకి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

### సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ అంకిత్

**కొత్తగూడెం కలెక్టరేట్, ఆగస్టు 7 ప్రభాతవార్త**





వర్షాలు ఆశించిన స్థాయిలో కురవని నేపథ్యంలో అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకునేలా రైతులను చైతన్యపరచాలని, పంట కుంటల నిర్మాణాన్ని విస్తృతంగా ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సంబంధిత అధికారులను ఆదేశించారు. వానాకాలంలో పంటల సాగు, వర్షాభావ పరిస్థితులు, సాగునీటి లభ్యత, స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ, కొత్త సామాజిక భద్రతా పెన్షన్ల మంజూరు, వన మహోత్సవం తదితర అంశాలపై శుక్రవారం హైదరాబాద్ నుండి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐడీఓసీ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ అంకిత్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, సంబంధిత జిల్లా అధికారులతో కలిసి పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రులు మాటాడుతూ... రాష్ట్రంలోని పలు ప్రాజెక్టులకు ప్రస్తుతం వరద జలాలు వస్తున్నప్పటికీ రిజర్వాయర్లలో అందుబాటులో ఉన్న నీటి నిల్వలను, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని రైతులకు పంటల ప్రణాళికపై స్పష్టమైన మార్గనిర్దేశం చేయాల్సిన అవసరం ఉందన్నారు. కాలువల కింద వరి సాగు చేసే ప్రాంతాల్లో వరద నీరు తగ్గిన తర్వాత పంట చేతికి వచ్చే వరకు సాగునీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తే అవకాశమున్నందున రైతులకు ముందస్తుగా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ నెల 8వ తేదీన ఇరిగేషన్ అడ్వైజరీ బోర్డు సమావేశాలు నిర్వహించి స్థానిక పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవాలని, భూగర్భ జలాల లభ్యత, విద్యుత్ సరఫరా, సాగునీటి పరిస్థితులపై సమగ్ర అంచనాలు రూపొందించి ప్రజాప్రతినిధులు, అధికారులతో సమన్వయ సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గే అవకాశాలున్నందున వచ్చే వేసవి వరకు తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని రైతులు తక్కువ నీటితో సాగు చేసే ఆరుతడి, ప్రత్యామ్నాయ పంటల సాగు చేపట్టేలా వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. అదేవిధంగా ఆగస్టు 15 నుంచి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీని పకడ్బందీగా నిర్వహించాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ కొత్త సామాజిక భద్రతా పెన్షన్లు అందేలా ప్రక్రియలను వేగవంతం చేయాలని, వన మహోత్సవం కింద నాటిన ప్రతి మొక్కను సంరక్షించే బాధ్యత సంబంధిత శాఖలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన అన్ని కార్యక్రమాలను శాఖల మధ్య సమన్వయంతో సమర్థవంతంగా అమలు చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి అనూష, సిపిఓ సునీత, ఉద్యానవన శాఖ అధికారి కిషోర్ పాటు సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# ఇక మండలాలలోనే ప్రజావాణి

### ప్రతీ సోమవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు

### మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహణకు ఏర్పాట్లు

### నోడల్ అధికారిగా ఎంపీడీవో23 శాఖల అధికారులు హాజరుకావాల్సిందే

### ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

**నేలకొండపల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త:**

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణిలో ప్రభుత్వం మార్పులు తీసుకువచ్చింది. దూర ప్రాంతాల ప్రజలు తమ సమస్యలను చెప్పుకునేందుకు జిల్లా కేంద్రానికి వెళ్లాల్సిన పరిస్థితుల్లో వ్యయ ప్రయాసాలకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో మండల స్థాయి ప్రజావాణి నిర్వహణకు ఈ నెల 4న ప్రభుత్వం జీవో విడుదల చేసింది. స్థానికంగా ఉన్న మండల పరిషత్ కార్యాలయంలో ప్రజలు అధికారులకు తమ సమస్యలు చెప్పుకుంటే సరిపోతుంది. ప్రతీ సోమవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజావాణి నిర్వహించాలని ఉత్తర్వుల్లోపేర్కొన్నారు. మండల స్థాయిలో ప్రజావాణి నిర్వహణ నోడల్ అధికారిగా ఎంపీడీవో వ్యవహరిస్తారు. మండల స్థాయి ప్రజావాణికి 23 ప్రభుత్వ శాఖల అధికారులు హాజరుకావాలని ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొంది. మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో), తహసీల్దార్, పంచాయతీ, వ్యవసాయ, హార్టికల్చర్, మత్స్య శాఖ, పశుసంవర్ధక, విద్యాశాఖ, వైద్య, మహిళా శిశు సంక్షేమ శాఖ, సాంఘిక సంక్షేమ, గిరిజన, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖల అధికారులతో పాటు డిప్యూటీ తహసీల్దార్, మండల గృహ నిర్మాణ అధికారి/అసిస్టెంట్ ఇంజనీర్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ, ఆర్అండ్ బి డీఈ/ఏఈ, ఇరిగేషన్ ఏఈ, గ్రౌండ్ వాటర్ ఆఫీసర్, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్/ బీట్ ఆఫీసర్, విద్యుత్ ఏఈ, మున్సిపల్ కమిషనర్ సమావేశాలకు తప్పనిసరిగా హాజరుకావాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. మండలాలలో జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జూమ్ ద్వారా పర్యవేక్షించనున్నారు.

# ప్రపంచ ఆదివాసి దినోత్సవానికి ఏర్పాట్లు ముమ్మరం

### -ఆహ్వాన పత్రికలు ఆవిష్కరణ

### -ఐటీడీఏ అధికారులకు ఆహ్వానం

**భద్రాచలం, ఆగస్టు 7 (ప్రభాతవార్త):**



ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 9న భద్రాచలంలో నిర్వహించనున్న వేడుకలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను శుక్రవారం ఐటీడీఏ కార్యాల యంలో ఆవిష్కరించారు. ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్‌కు ఆదివాసి ఐక్య కార్యాచరణ సమితి ప్రతినిధులు ఆహ్వాన పత్రికను అందజేసి కార్యక్రమానికి హాజరుకావాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా భద్రాద్రి ఆదివాసి ఐక్య కార్యాచరణ సమితి అధ్యక్షుడు, రిటైర్డ్ సీఎస్ఎంఓ రమణయ్య మాట్లాడుతూ ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు. ఆదివారం ఉదయం 9 గంటల నుంచి 9.30 గంటల వరకు అంబేద్కర్ సెంటర్‌లోని ఆదివాసి అమరవీరుల విగ్రహాలకు భద్రాచలం ఎమ్మెల్యే, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి చేతుల మీదుగా పూలమాలలు సమర్పించి, ఆదివాసి జెండా ఆవిష్కరణతో పాటు ఆదివాసి గీతాలాపన నిర్వహించనున్నట్లు వివరించారు. అనంతరం ఉదయం 9.30 నుంచి 10 గంటల వరకు అంబేద్కర్ సెంటర్ నుంచి బ్రిడ్జి సెంటర్ మీదుగా పాత మార్కెట్ వరకు ర్యాలీ నిర్వహిస్తారని తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి 10.30 గంటల వరకు పాత మార్కెట్‌లోని కొమరం భీమ్, రాణి దుర్గావతి విగ్రహాలకు పూలమాలలు సమర్పించనున్నట్లు చెప్పారు. అక్కడి నుంచి ఉదయం 10.30 నుంచి 11 గంటల వరకు భారీ ర్యాలీగా గిరిజన భవనానికి చేరుకుని, 11 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఆదివాసి సంస్కృతి కార్యక్రమాలు నిర్వహిస్తారని వెల్లడించారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి ఒంటి గంట వరకు ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకొని ముఖ్య అతిథులు, ఆదివాసి నాయకుల ప్రసంగాలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అన్ని గిరిజన సంఘాల నాయకులు, ఆదివాసి ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి ఐక్య కార్యాచరణ సమితి ప్రతినిధులు శరత్, అరుణ పాల్గొన్నారు.

## ఏరియా వర్క్ షాప్ ని సందర్శించిన కొత్త జీఎం

రుద్రంపూర్, ఆగష్టు 7 ప్రభాతవార్త:



కొత్తగూడెం ఏరియాలోని ఏరియా వర్క్ షాప్ ను సందర్శించిన కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ సి.హెచ్ వెంకటరమణ మొదటిసారిగా వర్క్ షాప్ వచ్చిన సందర్భంగా పులబోకే శాలువ కప్పి ఆహ్వానించిన వర్క్ షాప్, హెచ్ఓడి జె.కిష్టోఫర్, వీరితోపాటు గోవిందరావు, ఎస్వో.టు. జి.యం, రామకృష్ణ ఏజీఎం(ఈయం) ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, వర్క్ షాప్ ఇంజనీర్లు ఏ ఉపేందర్ బాబు, రవికుమార్, ఐఎన్టియుసి ఫిట్ కార్యదర్శి ఎండి సత్తార్ పాషా, ఏఐటియుసి ఫిట్ కార్యదర్శి ఏం.మధు కృష్ణ, పాల్గొన్నారు. అనంతరం జిఎం వర్క్ షాప్ లో ఉన్న అన్ని సెక్షన్ల ఉద్యోగులను కలుసుకొని మిషన్ల పనితీరు, పంపు సెక్షన్ లో ఉన్న పంపుల గురించి ఎలక్ట్రికల్ సంబంధించిన మోటార్స్ ట్రాన్స్ఫార్మేర్స్, ఫ్యాబ్రికేషన్ లోని గేర్ బాక్సు, క్రషర్లు, వాటి రిపేరింగ్ గురించి అడిగి తెలుసుకున్నారు. సేఫ్టీ పరికరాలు వాడాలని, సేఫ్టీ పరికరాలు ధరించే పని స్థలంలో పనిచేయాలని సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది, అలాగే వర్క్ షాప్ లో రోడ్లన్నీ జలమయం అవడంతో సివిల్ అధికారులకి సమస్య పరిష్కారం అయ్యే విధంగా చూడాలని తెలియజేయడం జరిగింది, ఈ ఈ సందర్భంగా ఐఎన్టియూసీ నాయకులు, ఏఐటియుసి నాయకులు, ఫ్యాబ్రికేషన్ మరియు మిషన్ సెక్షన్ ఉద్యోగులు జీయం కు శాలువా కప్పి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు, మహిళా ఉద్యోగులు, ఆల్ ట్రేడ్ అప్రెంటిస్లు డీఎల్ఆర్ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీచైతన్య పాఠశాలలో ఘనంగా బోనాల సంబరాలు

పాల్వంచ,ఆగష్టు 7,ప్రభాత వార్త:

పాల్వంచ పట్టణంలోని ఒడ్డుగూడెం శ్రీచైతన్య పాఠశాలలో బోనాల సంబరాలు అంబరాన్నంటాయి.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాణి మిర్యాల అమ్మవారికి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం విద్యార్థినీ,విద్యార్థులకు బోనం విశిష్టత,తెలంగాణ సంస్కృతిలో దాని ప్రాధాన్యతను వివరించారు. తెలంగాణలో బోనాల పండుగకు శతాబ్దాల చరిత్ర ఉందని, కాకతీయుల కాలం నుంచి అమ్మవారికి బోనాలు సమర్పించే సంప్రదాయం కొనసాగుతోందని తెలిపారు.హైదరాబాద్,సికింద్రాబాద్ ప్రాంతాల్లో వ్యాపించిన ప్లేగు వ్యాధి నివారణ కోసం అమ్మవారిని ప్రార్థిస్తూ బోనాల ఉత్సవాలు ప్రారంభమైనట్లు ప్రతీతి ఉందన్నారు.ఈ సందర్భంగా కొత్తగూడెం జోన్ ఏ.జి.యం(త్రివారన్న మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతిలో బోనం భక్తికి,కృతజ్ఞతకు,గ్రామదేవతలపై ప్రజలకు ఉన్న అపారమైన విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు.పెళ్లి అనంతరం పుట్టింటికి వచ్చిన కూతురికి తల్లిదండ్రులు ప్రేమగా భోజనం పెట్టినట్లే, ఆషాఢ మాసంలో పుట్టింటికి వచ్చే గ్రామదేవతలైన మైసమ్మ,పోచమ్మ, ఎల్లమ్మలకు భక్తిశ్రద్ధలతో సమర్పించే నైవేద్యమే బోనం అని వివరించారు. కార్యక్రమంలో కొత్తగూడెం జోన్ ప్రైమరీ జోనల్ శ్రీమతి తేజశ్విని పాల్గొని విద్యార్థులను అభినందించారు.విద్యార్థులు పోతురాజులు,అమ్మవార్ల వేషధారణలో అలరించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. "రావురావు తల్లి" అంటూ బోనాల పాటకు విద్యార్థులు ఉత్సాహంగా నృత్యాలు చేసి ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో ప్రైమరీ ఇన్చార్జ్ మహ్మద్ సిరాజ్ బేగం,బందారు శిరీషతో పాటు అధ్యాపక బృందం పాల్గొని విద్యార్థులను అభినందించారు.



## ప్రైవేట్ వైద్యులకు డీఎంహెచ్ఓ కీలక ఆదేశాలు

కొత్తగూడెం టౌన్, ఆగష్టు 7 ప్రభాతవార్త:



జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఇటీవల ప్రైవేట్ ఆసుపత్రులు, క్లినికల్ వైద్యులకు జారీ చేసిన సర్క్యులర్‌ను సమగ్ర అభివృద్ధి వేదిక స్వాగతించింది. ఈ సర్క్యులర్ వైద్య సేవల్లో పారదర్శకత, నైతిక విలువలు, రోగుల హక్కుల పరిరక్షణకు దోహదపడుతుందని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ పేర్కొన్నారు. ఈ నెల 3న జారీ చేసిన సర్క్యులర్‌లో వైద్యులు ప్రిస్క్రిప్షన్లను స్పష్టంగా చదవగలిగే విధంగా క్యాపిటల్ లెటర్స్‌లో రాయాలని, వీలైనంత వరకు జనరిక్ మందుల పేర్లనే సూచించాలని ఆదేశించారు. అలాగే రోగులను నిర్దిష్ట మెడికల్ షాపులు, డయాగ్నస్టిక్ సెంటర్లు లేదా స్కాన్ కేంద్రాలకు బలవంతంగా పంపకూడదని స్పష్టం చేశారు. ఇటీవల సమగ్ర అభివృద్ధి వేదిక తరఫున జిల్లా వైద్య, ఆరోగ్య అధికారికి సమర్పించిన వినతిపత్రంలో నేషనల్ మెడికల్ కమిషన్ ఎథిక్స్ అండ్ మెడికల్ రిజిస్ట్రేషన్ బోర్డు (ఈఎంఆర్బి) రెగ్యులేషన్ -2023 నిబంధనలను జిల్లాలో కచ్చితంగా అమలు చేయాలని కోరిన నేపథ్యంలో ఈ సర్క్యులర్ రావడం అభినందనీయమని శ్రీధర్ తెలిపారు. ప్రతి రోగికి తనకు నచ్చిన మెడికల్ షాప్ లేదా డయాగ్నస్టిక్ సెంటర్‌ను ఎంచుకునే హక్కు ఉందని సర్క్యులర్‌లో స్పష్టంగా పేర్కొనడం ప్రజలకు మేలు చేసే నిర్ణయమన్నారు. ప్రజలు కూడా తమ హక్కులపై అవగాహన పెంచుకొని, ఎక్కడైనా నిబంధనల ఉల్లంఘన జరిగినట్లయితే జిల్లా వైద్య, ఆరోగ్య అధికారులకు ఫిర్యాదు చేయాలని సమగ్ర అభివృద్ధి వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ విజ్ఞప్తి చేశారు.

## శాకాంబరి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చిన కనకదుర్గమ్మ

చుంచుపల్లి, ఆగష్టు 7 ప్రభాతవార్త:

ఆషాఢ మాసం సందర్భంగా గౌతంపూర్‌లోని శ్రీ కనకదుర్గ చంద్రమోలీశ్వర దేవాలయంలో వేంచేస్తున్న శ్రీ కనకదుర్గమ్మ వారు శాకాంబరి అవతారంలో భక్తులకు దివ్య దర్శనం ఇచ్చారు. కూరగాయలు, ఆకుకూరలు, పండ్లతో అమ్మవారిని సుందరంగా అలంకరించగా ఆలయం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. అదేవిధంగా పెనగడపలోని శ్రీ మహాలక్ష్మి దేవాలయంలో కూడా అమ్మవారికి శాకాంబరి అలంకరణ నిర్వహించారు. పురాణాల ప్రకారం ఒకప్పుడు తీవ్రమైన కరువు ఏర్పడిన సమయంలో ప్రజల ఆకలి బాధలను తీర్చేందుకు ఆదిశక్తి శాకాంబరి అవతారంలో అవతరించి భూమిపై పంటలు, కూరగాయలు సమృద్ధిగా పండేలా అనుగ్రహించిందని విశ్వసిస్తారు. ఆ సంప్రదాయాన్ని కొనసాగిస్తూ భక్తులు తమకు తోచిన కూరగాయలు, ఆకుకూరలు సమర్పించి అమ్మవారిని శాకంబరి అలంకరణతో శోభాయమానంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా గౌతంపూర్ శ్రీ కనకదుర్గ చంద్రమోలీశ్వర దేవాలయ అర్చకులు అనిల్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయాన్ని వైభవంగా అలంకరించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్రంలో సకాలంలో వర్షాలు కురిసి, పంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. శాకాంబరి అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.



## కోటి రూపాయల నిధులను అభివృద్ధి పనులకు కేటాయించుకోండి

**- డిప్యూటీ కమిషనర్ జాన్ వెస్లీ**

రుద్రంపూర్, ఆగష్టు 7 ప్రభాతవార్త:



గ్రామపంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక (జీపీడీపీ) అమలులో భాగంగా డిప్యూటీ కమిషనర్ జాన్ వెస్లీ శుక్రవారం గౌతమ్‌పూర్ గ్రామపంచాయతీని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యదర్శి షర్మిల, సర్పంచ్ కళ్యాణికి పలు సూచనలు చేశారు. గ్రామపంచాయతీలో జీపీడీపీ (గ్రామపంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక), జీపీ షాప్, ఎస్డబ్ల్యూఎం (సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్) నిబంధనలను ఎలా అమలు చేస్తున్నారనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. బీబీజీ రిజిస్టర్లు, సంబంధిత రికార్డులను పరిశీలించి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 2023లో అవార్డు విన్నర్ గ్రామపంచాయతీగా గౌతమ్‌పూర్‌కు లభించిన కోటి రూపాయల నిధులను గ్రామ అభివృద్ధి పనులకు వినియోగించేలా సమగ్ర ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ప్రతి రూపాయి ప్రజలకు ఉపయోగపడేలా ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులను గుర్తించి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించారు. అదేవిధంగా జీపీడీపీకి సంబంధించి ప్రత్యేక సర్వే నిర్వహించి గ్రామ అవసరాలపై సమగ్ర సమాచారం సేకరించాలని సూచించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి ప్రణాళిక రూపొందిస్తే గ్రామాభివృద్ధి మరింత వేగవంతమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీపీఓ అనూష, డీఎల్‌పీఓ ప్రభాకర్, ఎంపీడీవో సుభాషిని, ఎంపీఓ సంధ్య, ఉపసర్పంచ్‌తో పాటు గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## 39వ రోజుకు చేరిన విద్యుత్ ఉద్యోగుల నిరసన

పాల్వంచ టౌన్, ఆగష్టు 7 ప్రభాతవార్త:



యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ లోని ఒకటి, రెండు దశల్లో ఉన్న కోల్ ప్లాంట్ ప్లాంట్లను ప్రైవేటుకరించే విధానాన్ని నిరసిస్తూ గత 39 రోజులుగా కేటీపీఎస్ అంబేద్కర్ సెంటర్లో ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం భారీ వర్షం లో సైతం నిరసన వ్యక్తం చేశారు. ఈనెల 12 న జరిగే చలో విద్యుత్ సౌధా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ప్రభుత్వం యాజమాన్యం వెంటనే స్పందించి ప్రైవేటీకరణ విధానాన్ని విరమించుకో వాలని కోరారు. జేఏసీ నాయకులు యాస్మిన్, రాజేందర్ ఉమామ హేశ్వరరావు దోలి శ్రీనివాసరావు రఘువీర్ రాధాకృష్ణ పాల్గొన్నారు.

## విద్యార్థికి టీసీ ఇప్పించడంలో ఎంఈఓ నిర్లక్ష్యం

పాల్వంచ,ఆగష్టు 07,ప్రభాత వార్త:

రెజీనా పాఠశాలలో చదివిన విద్యార్థికి ట్రాన్స్‌ఫర్ సర్టిఫికేట్ (టీసీ) ఇప్పించడంలో మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) కార్యాలయం నిరక్ష్యంగా వ్యవహరిస్తోందని జక్కుల లింగేశ్వర్ ఆరోపించారు.విద్యార్థికి టీసీ ఇప్పించాలని సంబంధిత ఎంఈఓకు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు సమర్థవంతమైన చర్యలు తీసుకోలేదని తెలిపారు.పాఠశాల యాజమాన్యంపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుని విద్యార్థికి వెంటనే టీసీ అందేలా చూడాల్సిన బాధ్యత విద్యాశాఖ అధికారులపై ఉందన్నారు.అధికారుల నిరక్ష్యం కారణంగా విద్యార్థి తదుపరి విద్యకు ఆటంకం ఏర్పడే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.విద్యార్థుల విద్యా హక్కులను పరిరక్షించాల్సిన అధికారులు తమ బాధ్యతలను విస్మరించడం బాధాకరమన్నారు.ఈ వ్యవహారంపై జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) వెంటనే విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని,విద్యార్థికి తక్షణమే టీసీ అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో లోకాయుక్త,రాష్ట్ర విద్యాశాఖతో పాటు ఇతర సంబంధిత అధికారులను ఆశ్రయించి న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని జక్కుల లింగేశ్వర్ హెచ్చరించారు.

## పీఆర్సీని వెంటనే ప్రకటించాలి

**పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏలను విడుదల చేయాలి**

పాల్వంచ, ఆగస్టు 07,ప్రభాత వార్త:



రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ,ఉపాధ్యాయులకు మూడు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న పీఆర్సీని వెంటనే ప్రకటించాలని, పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ కిన్నెరసాని మోడల్ స్పోర్ట్స్ స్కూల్‌లో ఉపాధ్యాయులు, సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ సీపీఎస్‌ను వెంటనే రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, పెండింగ్ బిల్లులన్నింటినీ ఏకమొత్తంగా విడుదల చేయాలని కోరారు. హెల్త్ కార్డులపై సమగ్ర ఉత్తర్వులు జారీ చేసి అన్ని రిఫరల్ ఆసుపత్రుల్లో అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని, 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెలలోనే ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని, గిరిజన సంక్షేమ శాఖలోని పండిట్, పీఈటీ పోస్టులను అప్‌గ్రేడ్ చేసి వెంటనే పదోన్నతులు కల్పించాలని కోరారు. జీవో 317 బాధిత ఉపాధ్యాయులకు జీవో 190 ప్రకారం తక్షణమే డిప్యూటేషన్లు ఇవ్వాలని, రేషనలైజేషన్ జీవో 25ను సవరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ప్రాథమిక పాఠశాలలో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండేలా, 50 మంది విద్యార్థులు ఉంటే ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండేలా నిబంధనలను సవరించాలని ప్రభుత్వాన్ని కోరారు. డిమాండ్ల సాధన కోసం ఈ నెల 12, 13 తేదీల్లో మండల తహసీల్దార్ కార్యాలయాల ఎదుట నిరసనలు, 19న జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా, 29న హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో కిన్నెరసాని మోడల్ స్పోర్ట్స్ స్కూల్ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ అస్తిత్వాన్ని కాపాడుదాం

**ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ఘనంగా నిర్వహించాలి**

**ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షులు కె.అభి**

చర్ల, ఆగస్టు 7, ( ప్రభాతవార్త )



ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని ఏఎస్పీ మండల అధ్యక్షుడు అభి అన్నారు. ఆదివాసీ గిరిజన యువతి, యువకులకు, చిన్నారులు గ్రామపెద్దలకు పంచాయతీ సర్పంచ్ ప్రజాప్రతినిధులకు ఉపాధ్యాయులు ఆదివాసీ సంఘాలు ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పల్లెలలో గ్రామాలలో ఆకుపచ్చని జెండా ఎగరవేయాలన్నారు. జల్ జంగిల్ జమీన్ నినాదం తో మన హక్కులు సాధనకై 1/70, పీసా, 03 జివో, 5వ షెడ్యూల్ భూభాగం, మన కట్టు, బొట్టు వాటిపై అవగాహన మన సంస్కృతి సంప్రదాయం, కొమ్ము నృత్యం, దింషా, ఇలావెల్పు, గట్టు గోత్రాలు, వంటి మెదలగు ఆచారంతో మన అస్తిత్వంనీ ప్రపన్నచ అంత చాటి చెప్పాలని అన్నారు.

## పాల్వంచలో శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం

**పాల్వంచ, ఆగస్టు 7, ప్రభాత వార్త:** పాల్వంచ పట్టణంలోని పలు ప్రాంతాల్లో శనివారం (ఆగస్టు 8) విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. 11 కేవీ విద్యుత్ లైన్లలో మరమ్మతు పనుల నేపథ్యంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ అంతరాయం కొత్తగూడెం రోడ్డు, గాంధీనగర్, శ్రీనగర్, ఒడ్డుగూడెం, గొల్లగూడెం, శ్రీనివాస కాలనీ, పేటచెరువు, కుంటి నాగులగూడెం తదితర ప్రాంతాల్లో ఉండనుంది. అదేవిధంగా ఇందిరానగర్ కాలనీ సబ్‌స్టేషన్ పరిధిలోని లక్షి   ్మదేవిపల్లి, ఇందిరానగర్ కాలనీ, రాహుల్ గాంధీనగర్, హమాలీ కాలనీ, కాంట్రాక్టర్ కాలనీ, బాపూజీనగర్, వనమా కాలనీ, జయమ్మ కాలనీ, వికలాంగుల కాలనీ, తెలంగాణ నగర్ ప్రాంతాల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోనుంది. విద్యుత్ అంతరాయాన్ని ఆయా ప్రాంతాల వినియోగదారులు గమనించి, మరమ్మతు పనులకు విద్యుత్ శాఖకు సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

## సీతారామ ప్రాజెక్టు సీతమ్మధార ద్వారా స్థానిక భూములకు సాగునీరు ఇవ్వాలి

**ప్రాజెక్టుల నిర్మాణంలో భూ నిర్వాసితులకు తగిన నష్టపరిహారం చెల్లించాలి**

**ఒడ్డిపేట చెక్ డ్యామ్ నిర్మించి ఆయకట్టుకు నీరందించాలి**

**దశాబ్దాల క్రితమే వలస వచ్చిన ఆదివాసీల పిల్లలకు కుల ధ్రువీకరణ పత్రాలు అందించాలి**

**కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిలుపు కోవాలి**

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే షాబీర్ పాషా**



చర్ల, ఆగస్టు 7, ( ప్రభాతవార్త )

సీతారామ ప్రాజెక్టు సీతమ్మ సాగర్ ద్వారా స్థానిక రైతుల భూములకు సాగునీరు అందించేలా చర్యలు చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కే సాబీర్ పాషా అన్నారు. జరూరి బద్దలావ్ నినాదంతో చేపట్టిన ప్రజా చైతన్య యాత్ర శుక్రవారం చర్ల మండలానికి చేరుకుంది, ఈ సందర్భంగా సిపిఐ శ్రేణులు అడుగు అడుగున ఘనస్వాగతం పలికారు. బస్టాండ్ సెంటర్ లోని పెట్రోల్ బంక్ వరకు ప్రదర్శన సాగింది. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అడ్డగర్ల తాతాజీ అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ప్రాజెక్టుల నిర్మాణంలో భూములు కోల్పోయిన నిర్వాసితులకు తగిన నష్టపరిహారం చెల్లించి, పునరావాసం కల్పించాలని డిమాండ్ చేశారు. ఒడ్డిపేట వద్ద చెక్‌డ్యాం నిర్మించి ఆయకట్టుకు సాగునీరు అందించాలని, దశాబ్దాల క్రితమే వలస వచ్చిన ఆదివాసీల పిల్లలకు కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలని కోరారు. పోడు భూములకు పట్టాలు మంజూరు చేసి గిరిజన రైతాంగానికి మేలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీలన్నింటినీ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసి విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని, ప్రజా సమస్యలను నిరక్ష   ్యం చేస్తే ప్రజల తరఫున ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్య క్రమం లో నాయకులు ముత్యాల విశ్వనాథం కల్లూరు వెంకటేశ్వరరావు నరాటి ప్రసాద్ చంద్రగిరి శ్రీనివాసరావు కంచర్ల జమలయ్య మున్నా లక్షి   ్మ కుమారి మువ్వ వెంకటేశ్వరరావు, కొత్తగూడెం మేయర్ మూడ్ గణేష్ , జిల్లా కార్యవర్గ సభ్యులు పుల్లా రెడ్డి చంద్రగిరి శ్రీనివాస్ రావు కంచర్ల జమలయ్య, యు. రాహుల్, ఎస్ కె పాహింవపేరాల శ్రీనివాస్ కిలిమి ఎల్లారెడ్డి, బొల్లోజు వేణు సి పి ఐ మండల కార్యదర్శి నూప పోతయ్య నూప తిరుపతి పాల్వంచ రామారావు, లఆంధ్రు వామనరావు కోటి ముత్యాల రావు కోడిరెక్కల రాజారావు తాటిపూడి రమేష్ అమరవాది శంకర్ తదితరులు పాల్గొన్నారు

## అవయవ దానం మహాదానం.. విద్యార్థుల్లో చైతన్యం.

పాల్వంచ, ఆగస్టు 07, ప్రభాత వార్త:




ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్), పాల్వంచలో తెలంగాణ స్టేట్ ఆర్గన్ అండ్ బాడీ డోనర్స్ అసోసియేషన్, హైదరాబాద్ సహకారంతో భాగ్య క్లబ్ ఆధ్వర్యంలో "అవయవ దానం – మహాదానం" అనే అంశంపై అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి. పద్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథి జి. గురు ప్రకాష్ మాట్లాడుతూ అవయవ, శరీర దానం యొక్క ప్రాముఖ్యత, చట్టపరమైన అంశాలు, సమాజానికి కలిగే ప్రయోజనాలను వివరించారు. అవయవ దానం ద్వారా మరణానంతరం కూడా పలువురికి కొత్త జీవితాన్ని అందించే అవకాశం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో కన్వీనర్ టి. హరిలాల్, భాగ్య క్లబ్ కోఆర్డినేటర్ డా. ఎన్. శ్రీదేవి, వైస్ ప్రిన్సిపాల్ డా. జె. మాధవి మాట్లాడుతూ అవయవ దానంపై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించాల్సిన అవసరం ఉందన్నారు. మానవతా దృక్పథంతో ప్రతి ఒక్కరూ అవయవ దానంపై అవగాహన పెంపొందించుకుని ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అవయవ దానంపై అవగాహన పెంపొందించుకోవడంతో పాటు సమాజంలో సానుకూల సందేశాన్ని వ్యాప్తి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

## సీసి రోడ్లను ప్రారంబించిన ఎమ్మెల్యే....

**మొగుళ్లపల్లిఆగస్టు 7, ప్రభాత వార్త:** మండలంలోని రంగాపురం, అంకుషాపూర్ గ్రామాల్లో 37 లక్షలతో నూతనంగా నిర్మించిన సిసి రోడ్లు, సైడు కాలువలను శుక్రవారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ప్రారంబించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి గ్రామానికి అవసరమైన మోలిక సదుపాయాలను కల్పించడం ప్రభుత్వ లక్ష   ్యమన్నారు. రైతులకు అవసరమైన వ్యవసాయ మందులు, ఎరువులు సకాలంలో అందేలా వ్యవసాయ శాఖ అధికారులకు ఎప్పటికప్పుడు సూచనలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సునిత, ఎంపిడివో సురేందర్, అయా గ్రామాల సర్పంచ్ లు కాంగ్రెస్ నాయకులు పాల్గోన్నారు.

## పేపర్ కొటేషన్లతో రూ.600 కోట్ల డీపీఆర్ అప్పగింతపై వివరణ ఇవ్వాలి

**ఒక్కరికే కాంట్రాక్టు కట్టబెట్టి విషయంపై న్యాయపోరాటానికి సిద్ధం...**

**విలేకరుల సమావేశంలో కార్పొరేటర్లు**

కొత్తగూడెం కార్పొరేషన్, ఆగస్టు 7 ప్రభాతవార్త:

కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధి పేరుతో రూ.600 కోట్ల అప్పులు తీసుకురావాలని ప్రభుత్వం యోచిస్తోందని, ఇందుకోసం కార్పొరేషన్‌ను సెంట్రల్ బ్యాంకులో తాకట్టు పెట్టే పరిస్థితి తీసుకువస్తున్నారని బిఆరెస్ నేత భీమా శ్రీధర్, స్వతంత్ర, బీఆర్ఎస్ కార్పొరేటర్లు దుర్గాప్రసాద్, బీమా శ్రీవల్లి ఆరోపించారు. శుక్రవారం కూలీలైన్‌లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బీమా శ్రీధర్ నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... "సీపీఐ కాంగ్రెస్‌కు మిత్రపక్షమా.. లేక ప్రతిపక్షమా?" అని ప్రశ్నిస్తూ, ప్రజా ప్రయోజనాలకు విరుద్ధమైన నిర్ణయాలను వెంటనే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. రూ.600 కోట్ల ప్రాజెక్టుకు 1.6 శాతం మేర డీపీఆర్ తయారీ ఫీజును స్టార్ట్ అలెన్ అథారిటీ కంపెనీకి ఏ విధానంలో కట్టబెట్టారో, టెండర్ ప్రక్రియను ఎందుకు అనుసరించలేదో అధికారులు వెల్లడించాలని ఆయన కోరారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా ఈప్రొక్యూర్మెంట్ ద్వారా టెండర్లు నిర్వహించాల్సిన చోట పేపర్ కొటేషన్లతో పనులు అప్పగించడం అనుమానాలకు తావిస్తోందని పేర్కొన్నారు. రూ.9.6 కోట్ల డీపీఆర్ ను వెంటను రద్దు చేయాలని, అభివృద్ధి పేరుతో అప్పుల భారం ప్రజలపై వేయవద్దని అన్నారు. కొత్తగూడెం కార్పొరేషన్ను సెంట్రల్ బ్యాంకులో తాకట్టుపెట్టి 300 కోట్లు అప్పు తీసుకురావడం ఎవరి సొమ్మని ఆయన నిలదీశారు. ఎందుకు ఇలా ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ప్రజలపై ఆర్థిక భారం పడేందుకు ఎవరు ఈ నిర్ణయం తీసుకోమని చెప్పారని నిలదీశారు. అప్పులు తీసుకొస్తే మన పైన అదనపు భారం పడుతుందని, ప్రస్తుత ప్రభుత్వం అభివృద్ధి చేయమంటే గతంలోని అప్పులకు వడ్డీల చెల్లిస్తున్నామని ఇక అభివృద్ధి ఎలా చేస్తామని చెప్తున్న విషయం ప్రజలందరికీ తెలుసు అని ఒక కార్పొరేషన్ అభివృద్ధికి కొత్తగా అప్పు తీసుకొస్తే మరింత భారం పడే ప్రమాదం ఉందని అన్నారు.



# బ్యాగ్ బరువు..తగ్గేదెప్పుడు..?

**చిన్నారుల భుజాలపై బండెడు మోత.**

**. 2017 జీవో అమలు కావడం లేదు.**

**ఆటపాటల వయస్సులో మోయలేని భారం.**

**నో బ్యాగ్ డే ఏది..? .**

**.అధికారుల నిర్లక్ష్యమేనా కారణం ?**

ఏన్కూరు,ఆగస్టు 07, ప్రభాతవార్త:





ప్రైవేట్ స్కూల్ బ్యాగు ఎంత బరువుగా ఉంటే..ఆస్కూల్లో అంత గట్టిగా పాఠాలు చెప్తున్నట్లు అనుకోకూడదు.స్కూ ల్ బ్యాగ్ విద్యార్థికి నెత్తిన మోసే మూట కాకూడదు..పిల్లల ఆరోగ్యం కోసం శ్రద్ధ చూపే తల్లిదండ్రులు..స్కూల్ బ్యాగ్ బరువు విషయంలో నిత్సా హాయంగా ఉంటారు. పిల్లలు బయటకు చెప్పలేని ఆ భారాన్ని మోస్తూ అనారోగ్యాలు కొ ని తెచ్చుకుంటున్నారు.పిల్లల్ని స్కూలుకు పంపడం అంటే..అవసరమైన పుస్తకాలతో పంపడం..అంతేకానీ హమా లీలుగా పంపడం కాదు.మోసి చూశారా మీ పిల్లల స్కూల్ బ్యాగ్ ఎంత బరువు ఎంతుందో?.. చిన్నారుల వెన్ను వం చుతూ.. ప్రైవేటు పాఠశాలల్లో పిల్లలకు చదువు పేరుతో చాలా పని పెడుతుంటారు.కొందరు ఇది పిల్లలకు అవస రం అనుకుంటే..మరికొందరు ఈ మాత్రం హడావుడి స్కూలుకు అవసరం అనుకుంటారు.చాలా స్కూళ్లల రెగ్యులర్ సిలబస్ తో పాటు..అసైన్మెంట్..ప్రాజెక్టులు..స్లిప్ టెస్ట్ లు..క్లాస్ వర్కులు..హోం వర్కులు..రఫ్ కాఫీ గైడ్..డైరీ..డ్రా యింగ్ క్రాఫ్ట్..జనరల్ నాలెడ్జ..కంప్యూటర్స్ బుక్స్..ఇలా విద్యార్థులకు ప్రతి సబ్జెక్టుకు ఆరు నుంచి ఏడు నోట్ బు క్స్..లను కేటాయిస్తూ విద్యార్థుల వెన్ను వంచుతున్నారు.స్కూల్ బ్యాగ్ బరువు..విద్యార్థి వయస్సు ఎత్తుకు తగ్గ ట్టు ఉండాలని విద్యార్థి బరువులు..10 శాతం మించకుండా ఉండాలని నిపుణులు చెప్పే మాటలు గానే ఉండిపో తున్నాయి.అధిక బరువు ఉన్న స్కూల్ బ్యాగులు పిల్లల శారీరక ఆరోగ్యం పై ప్రతికూల ప్రభావము చూపుతుంద ని..దీంతో వెన్ను నొప్పికి దారితీస్తుందని వైద్యులు చెబుతున్నారు.2017 లో ప్రభుత్వం 22 జీవో ను జారీ. విద్యార్థుల వీపుపై బండెడు బరువును తగ్గించడానికి 2017లో ప్రభుత్వం..22 జీవోను జారీ చేసింది.ఎస్సీ ఈ ఆర్టీ ప్రకారం..ప్రభుత్వం జారీ చేసిన పుస్తకాలే ప్రైవేటు పాఠశాలలో వినియోగించాలి. హోంవర్క్ పేరిట ట్యూషన్లు..స్పెష ల్ క్లాసులు..నిర్వహించొద్దు.ఆట పాటలతో చదువు సాగించాలి.విద్యార్థులకు వాటర్ బాటిల్ బరువు లేకుండా.. పాఠశాలల్లోనే త్రాగునీటిని అందించాలి.ఐదవ తరగతి వరకు హోం వర్క్..ఉండకూడదని ప్రభుత్వం జీవో లో పే ర్కొంది.అయినా విద్యాశాఖ అధికారులు పర్యవేక్షణ లేకపోవడంతో జిల్లా వ్యాప్తంగా ప్రవేట్ పాఠశాలల్లో జీవో అమ లుకు నోచుకోవడం లేదు.జిల్లా వ్యాప్తంగా ప్రైవేటు పాఠశాలలో జీవో అమలుకు నోచుకోవడం లేదు.జిల్లా వ్యాప్తం గా..విద్యార్థులు అధిక భారం మోస్తున్నందున వారి శారీరక..ఎదుగుదలపై ప్రభావం పడుతున్నట్లు వైద్యులు చెబు తున్నారు.ఒకప్పుడు ఆరు సబ్జెక్టులకు..ఆరు నోట్ బుక్స్ లతోపాటు ఒక రఫ్ నోట్ బుక్ మాత్రమే ఉండేది.కానీ ఇ ప్పుడు సబ్జెక్టుకు ఒక రఫ్ బుక్కు తో పాటు గైడ్లు.. డ్రాయింగ్ రికార్డులు.. డైరీలు..ఇతర బుక్కులు కలుపుకొని..కి లోల కొద్దీ పుస్తకాలను బ్యాగులో మోసుకెళ్లాల్సి వస్తుంది.రోజుకు పది కిలోల బరువు కంటే..ఎక్కువ చిన్నారులు తమ భుజాలపై మోస్తూ..ఒకటి..రెండు అంతస్తుల భవనాలలోని తరగతి గదులకు వెళుతున్నారు.దీంతో చాలా మంది పిల్లలు వెన్నునొప్పి..జాయింట్ పెయిన బారిన పడుతున్నారు..పిల్లల బ్యాగు బరువు ఎంత ఉండాలి..ఒక టి..రెండు తరగతులకు 1.5 నుంచి రెండు కిలోలు..మూడు..ఐదు తరగతులకు..రెండు నుంచి మూడు కిలోలు.. ఆరు..ఎనిమిది తరగతులకు..మూడు నుంచి నాలుగు కిలోలు.. తోమ్మిది నుండి పది తరగతిలకు..నాలుగు నుం చి ఐదు కిలోలు ఉండాలి..నో బ్యాగ్ డే.. వారానికి ఒక్కసారి గాని..లేదా నెలలో రెండు రోజులు గాని..పిల్లలకుస్కూ ల్ బ్యాగ్ నుంచి స్వేచ్ఛ కల్పించటం హ్యాపీనెస్..అమలు చేయాలని ఆలోచనలు కొన్ని ప్రభుత్వాలు చేసిన అవి వా స్తవ రూపం దాల్చడం లేదు.స్కూల్ బ్యాగు లేని రోజు..పిల్లలు ఆటలు..పాటలు.. కథలు..బొమ్మలు.. వీటితో గడిపి తే మానసిక వికాసం కలుగుతుంది.బ్యాగు మోత తప్పి..వెన్నుకు విశ్రాంతి లభిస్తుంది.

## జలసిరి పథకం కింద పొలాలలో నిర్మించిన పంట కుంటల స్థలాలను పరిశీలన.

**ఖమ్మం జిల్లా వ్యాప్తంగా 800 పంట కుంటలు గుర్తింపు.**

ఏన్కూరు,ఆగస్టు 07, ప్రభాత వార్త



:మండల పరిధిలోని భగవాన్ నాయక్ తండా..అక్కినపురం తండాలో జలసిరి పథకం కింద రైతుల పొలాలలోనిర్మిం చ తలపెట్టిన పంట కుంటల స్థలాలను పంచాయతీరాజ్ డిప్యూటీ కమిషనర్ విద్యాలత పరిశీలించారు.ఈ సంద ర్భంగా లబ్ధిదారులతో విద్యాలత మాట్లాడుతూ..వర్షపు నీటిని వృధాగా పోనీయకుండా నిలువ చేసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను ఆమె వివరించారు.భూగర్భ జలాలను పెంపొందించేందుకు జిల్లావ్యాప్తంగా సుమారు 800 పంట కుంటలను గుర్తించినట్లు ఆమె తెలిపారు.వర్షపు నీరు నిల్వ చేయడం..భూగర్భ జల మట్టాన్ని పెంచడం..మ రియు రైతుల సాగు అవసరాలను తీర్చడం జరుగుతుందని ఆమె అన్నారు.అదేవిధంగా గార్ల ఒడ్డు పంచాయతీలో అవెన్యూ మరియు ప్లాంటేషన్ లో మొక్కల పెంపకం కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు.నర్స రీలలో మొక్కల పెం పకం తీరును ఆమె పరిశీలించారు.నర్స రీలలో మొక్కల అభివృద్ధి..వాటి సంరక్షణకు తీసుకుంటున్న చర్యలపై సి బ్బందిని ఆమె అడిగి తెలుసుకున్నారు.పచ్చదనం రూపొందించడానికి మరియు మొక్కలను సంరక్షించడానికి అ ధికారులకు ఆమె తగు సూచనలు సలహాలు అందజేశారు.నాటిన ప్రతి మొక్కను కాపాడాలని..మొక్కలకు క్రమం తప్పకుండా నీరు అందించాలని..రోడ్డుకు ఇరువైపుల మొక్కలు బాగా పెరిగేలా చూడాలని ఆమె అన్నారు.ఇందిర మ్మ ఇల్లు..ప్రగతిపై సర్పంచ్..ఉప సర్పంచ్..గ్రామపంచాయతీ కార్యదర్శి తో ఆమె చర్చించారు.అనంతరం రేపల్లెవా డ గ్రామపంచాయతీలో వివో భవనాన్ని ఆమె పరిశీలించి సర్పంచ్..పంచాయతీ కార్యదర్శి తో ఆమె మాట్లాడారు. భవనము పనులను వేగవతం చేసి త్వరగా వినియోగంలోకి తీసుకురావాలని ఆమె సూచించారు.తద్వారా మహి ళా సంఘాల సభ్యులకు సమావేశాలు నిర్వహించుకోవడానికి సౌకర్యంగా ఉంటుందని ఆమె తెలిపారు.ఎంపీడీవో.. ఎంపీఓలతో కలిసి గ్రామపంచాయతీల సమగ్ర అభివృద్ధి ప్రణాళికలు..ప్రగతిని ఆమె సమీక్షించారు.నిర్దేశిత గడువు లోగా నివేదికలు సమర్పించాలని ఆదేశిస్తూ వ్యూహాత్మక సూచనలు ఆమె అందజేశారు.ఈ కార్యక్రమంలో డిఎల్ పి ఓ విజయలక్ష్మి, ఎంపీడీవో పల్లి భాగ్యశ్రీ, ఎంపీ ఓ జీవిఎస్ నారాయణ,కల్లూరు ఏడిఏ చలపతిరావు,అడిషనల్ డిఆ ర్డిఏ పిడి శిరీష,ఏపీవో సూరయ్య, సర్పంచులు, ఉపసర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు,టిఏలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలు బిడ్డకు ఎంతో ఆరోగ్యకరం

దుమ్ముగూడెం ప్రభాతవార్త :



దుమ్ముగూడెం గౌరారం పంచాయతీ తాటివారిగూడెం అంగన్వాడి సెంటర్లో తల్లి పాలు ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు తల్లి పాలు వారోత్స వాలను ఘనంగా నిర్వహిం చారు గర్భిణులు బాలింతలకు తల్లి పాల వల్ల కలిగే ప్రయోజనాలు శిశువు ఆరోగ్యకరమైన ఎదుగుదలలో తల్లి పాల పాత్రపై వైద్య సిబ్బంది అవగాహన కల్పించారు శిశువు జన్మించిన వెంటనే తల్లి పాలు పట్టించడం తొలి ఆరు నెలల పాటు తల్లి పాలను మాత్రమే అందించడం ద్వారా శిశువుకు అవసరమైన పోషకాలు రోగనిరోధక శక్తి లభిస్తాయని తెలిపారు తల్లి పాలు బిడ్డకు ఆరోగ్యక రమైన భవిష్యత్తుకు పునాది అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్యామల రవి వర్మ టీచర్స్ కుంజా సృజిని తునికి నిర్మల మట్ట య మున కణితి పద్మ కారం వీరమ్మ ఉబ్బ రమణ కణితి రమణ గర్భిణులు బాలింతలు పాల్గొన్నారు

## పాఠశాల విద్యార్థుల క్షేత్ర పర్యటన.



అశ్వాపురం,ప్రభాతవార్త, ఆగస్టు 07:

రామచంద్రాపురం పంచాయతీ పరిధిలో విద్యాపరమైన క్షేత్ర పర్యటనలో పంచాయితీ లోని ఎంపీయూపీఎస్ విద్యార్థులు చురుగ్గా పాల్గొన్నారు.ఈ పర్యటనలో భాగంగా విద్యార్థులు స్థానిక హనుమాన్ దేవాలయం, పంచాయతీ కార్యాలయం మరియు పోస్టాఫీసును సందర్శించారు.ఈ కార్యక్రమానికి మద్దతు తెలిపి,విద్యార్థులకు ముఖ్యమైన ప్రభుత్వ,సామాజిక సంస్థల ప్రాముఖ్యతను,అవి రోజువారీగా పనిచేసే విధానాన్ని విద్యార్థులకు ఎంతో వివరంగా అర్థమయ్యేలా వివరించిన పంచాయతీ సర్పంచ్ భూరెడ్డి స్వాతి వెంకట్ రెడ్డి కి,ఉప సర్పంచ్ పోడియం మల్లేశ్వరరావు కు ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ క్షేత్ర పర్యటనలో మాకు ఎంతో ఆనందాన్ని, విజ్ఞాన్ని కలిగించిందని,భౌతికంగా గ్రామ పంచాయితీ ఆఫీసు, పోస్ట్ ఆఫీస్ మరియు దేవాలయం సందర్శించి వాటి గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడం ఎంతో విజ్ఞానాన్ని, ఆహ్లాదాన్ని కలిగించిందని విద్యార్థులు పేర్కొన్నారు.

## 10న జైల్ భరో కార్య క్రమాన్ని విజయవంతం చేయండి



ం కామేపల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త:

ఈనెల 10న నిర్వహిస్తున్న జైల్ బరో కార్యక్రమం ను విజయవంతం చేయాలని సిఐటియు మండల కన్వీనర్ బాదావత్ శ్రీను పిలుపునిచ్చారు.జైల్ బరో కార్యక్రమంలో తామంతా పాల్గొంటామని మండల పరిధిలోని ఆశా కార్యకర్తలు డాక్టర్ రంజిత్ కుమార్ కు సిఐటియూ ఆధ్వర్యంలో శుక్రవారం వినతి పత్రం అందజేశారు.ప్రభుత్వం తమ న్యాయమైన సమ స్యలను పరిష్కరించాలని ఈ సందర్భంగా ఆశా కార్య కర్తలు డిమాండ్ చేశారు. జైల్ బరో కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుతూ ప్రచా రం కూడా నిర్వహిస్తున్నట్లు బి.శ్రీను తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జి ల్లా నాయకురాలు పి.రమ్య, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు కొర్ర నీల, రేఖ, ఏ.విజయ,ఘమ్మి, రాంబా యి,అనిత,విజయ, కమల మ్మ,పద్మ తదితరులు పాల్గొ న్నారు.

## గంజాయి తాగుతున్న ఐదుగురు అరెస్ట్:

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త.

గంజాయి తాగుతున్న ఐదుగురిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఖమ్మం టూ టౌన్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ తెలిపారు.ఖమ్మం పట్టణం కు చెందిన యిటిగల సాయి గణేష్, రెంటల ధనుష్ కుమార్, అరీఫ్ అహ్మద్, పోగుల సిద్ధూ, సూర్యాపేట కు చెందిన బత్తుల ఉదయ కిరణ్ అనే వ్యక్తులు గురువారం సాయంత్రం ఖమ్మం బై పాస్ రోడ్ లో ఒక హోటల్ పక్కన ఖాళీ స్థలంలో ఐదుగురు స్నేహితులు కలిసి గంజాయి తాగుటకు గంజాయి పోట్లాలతో ఉన్న యువకులు పోలీస్ వాహనాన్ని చూసి పారిపోతుండగా వారిని అదుపులోకి తీసుకొని విచారించగా, వారు గత కొంత కాలంగా గంజాయి తాగుతున్నట్లు ఒప్పుకోగా వారి వద్ద నుండి 250 గ్రాముల గంజాయి ధర రు.15,000/ నగదు,నాలుగు సెల్ ఫోన్ లు స్వాధీన పర్చుకొని, వారిని అరెస్ట్ చేసి శుక్రవారం రిమాండ్ నిమిత్తం ఖమ్మం కోర్ట్ కు తరలించినట్లు తెలిపారు.

